


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

వైసీపీ రాబందుల చేతుల్లో చిక్కి నాశనమైన ప్రజాస్వామ్యాన్ని తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చాక పునర్నిర్మిస్తాం. పౌరులు, ప్రజాసంఘాల, ప్రతిపక్షాల పట్ల ప్రభుత్వాలు ఎంతటి బాధ్యతతో వ్యవహరించాలో చేసి చూపుతాం. వివేకా హత్య కేసులోని పాత్రదారులతో పాటు సూత్రదారులను కూడా జైళ్లకు పంపి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పిస్తాం. మహిళల పట్ల జరిగే నేరాలను నిలువరించి, మహిళా హక్కుల్ని రక్షిస్తాం.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

గుంతల రోడ్లతో ఎన్నాళ్లు మనకీ పాట్లు! - పవన్ కల్యాణ్ 3

విజయసాయి ఆధ్వర్యంలోనే సిలికా అక్రమ తవ్వకాలు: సోమిరెడ్డి 3

ఇండియా ప్రపంచకప్ గెలిస్తే.. రూ.100 కోట్లు పంచుతా! ఆస్ట్రోటాక్ సీఈవో సంచలన ప్రకటన 6

# మీ నెత్తుటి దాహానికి అంతులేదా?

## వైసీపీపై లోకేష్ ఆగ్రహం



అమరావతి: వైకాపా నెత్తుటి దాహానికి అడ్డూఅదుపు లేకుండా పోతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం కొత్తఅంబాపురంలో టీడీపీనేత పత్తి రామారావును వైకాపా రౌడీ మూక దారుణంగా హత్య చేసిందన్నారు. వివాద రహితుడైన రామారావును హత్యచేయడాన్ని లోకేష్ తీవ్రంగా ఖండించారు. పల్నాడును సస్యశ్యామలం చేయడమంటే రక్తం పారించడమా జగన్‌రెడ్డీ అని మండిపడ్డారు. వైకాపాకు రోజులు దగ్గరపడే టీడీపీ కార్యకర్తలపై రోజుకో దాడి చేస్తూ, హత్యలకు పాల్పడుతోంది. రామారావు హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రామారావు కుటుంబానికి టీడీపీ అన్నివిధాలా అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు.

గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది.. దెబ్బకు

# తాడేపల్లి ప్యాలెస్‌కు పగుళ్ళు!

## రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో నిరసనలు



2

మద్యం తయారీ నుంచి అమ్మకాల వరకూ

# జగన్ కనుసన్నల్లోనే!

## నాలుగేళ్లలో రూ.లక్ష కోట్లు కొల్లగొట్టాడు: అచ్చెన్నాయుడు

- మేనిఫెస్టో బైబిల్ అన్నాడు.. మద్యనిషేధ హామీని తుంగలో తొక్కాడు
- నవరత్నాల్లో ఒక రత్నమని ప్రజల్ని నమ్మించి, దోపిడీ
- ఫుడ్ డెలివరీ తరహాలో మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్నారు
- దోపిడీ కోసమే జగన్ మద్యం ధరలు పెంచుతున్నాడు
- నాసిరకం మద్యంతో నాలుగేళ్లలో 35వేల మంది పేదల ప్రాణాలు తీశాడు

2





రాష్ట్రంలో పులి..

# ఢిల్లీలో పిల్లి!

## విజయసాయి అవినీతి చరిత్ర అందరికీ తెలిసిందే: వర్ల

- ఆదాని డిస్టలరీస్‌తో సంబంధం లేదని  చెప్పే ధైర్యముందా?
- అవినీతి ఘనాపాటి విజయసాయి.. చంద్రబాబు గురించి మాట్లాడటం తప్పు

4

# దళితులపై దారుణాల్లో జగన్ రెడ్డే ప్రథమ ముద్దాయి

## సీఎం అండ ఉన్నదన్న ధైర్యంతోనే వైసీపీ నేతలు పేట్రేగిపోతున్నారు: శ్రావణ్‌కుమార్

- దళిత, బీసీ, మైనారిటీలపై వైసీపీ నేతల దమనకాండకు జగన్ ఇస్తున్న ధైర్యమే కారణం
- పోలీస్ శాఖ ఇప్పటికైనా కళ్లు తెరిచి చట్టప్రకారం వ్యవహరించాలి
- జగన్ రెడ్డి మోసాల్ని, తమ వర్గానికి చెందిన మంత్రుల చేతగానితనాన్ని దళిత, బీసీ, మైనారిటీలు తెలుసుకోవాలి
- సామాజిక సాధికార యాత్ర.. కేవలం ఎన్నికలకోసం జగన్ తలపెట్టిన యాత్రే

4

# కప్పుపై కన్నేసి.. టాప్‌గేర్‌లో రోహిత్ సేన!

## వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్ నేడే

- ఆస్ట్రేలియాతో అమీతుమీకి టీమిండియా సిద్ధం
- రోహిత్ శర్మ కెప్టెన్సీ.. కోహ్లీ, ఇతర బ్యాటర్ల దూకుడు
- షమీ భీకర ఫాం టీంకు కలిసొచ్చే మరో అంశం
- 2003 ఓటమికి ప్రతీకారం తీర్చుకునే అవకాశం
- మరోపక్క నూతనోత్తేజంతో ఉరకలేస్తున్న ఆస్ట్రేలియా
- ఆస్ట్రేలియా బౌలర్లతో అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు

5



చైతన్యరథం

# మద్యం తయారీ నుంచి అమ్మకాల వరకూ జగన్ కనుసన్నల్లోనే!

## నాలుగేళ్లలో రూ.లక్ష కోట్లు కొల్లగొట్టాడు: అచ్చెన్నాయుడు



అమరావతి: జగన్మోహన్‌రెడ్డి నోరు పెద్ద అబద్ధాల పుట్ట.. ఆయన నోటినుంచి అబద్ధం తప్ప మరోటి రాదు.. ప్రజల్ని మాయ మాటలతో మోసగించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. గతంలో ప్రతిపక్షనేతగా టీడీపీ ప్రభుత్వంపై, చంద్రబాబు పాలనపై విషప్రచారంచేసి, లెక్కకు మిక్కిలి హామీలిచ్చిన జగన్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కి, తన చేతగానితనం.. అసమర్థతను కప్పిపుచ్చేందుకు టీడీపీపై, చంద్రబాబుపై నీతిమాలిన ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాటాడుతూ 2019 ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి మద్యాన్ని నిషేధిస్తానని ప్రచారం చేశాడు.. చంద్రబాబు ప్రభుత్వం మద్యాన్ని ఏరులై పారిస్తోందని.. విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తోందని.. టీడీపీ ప్రభుత్వమే దోసిళ్లతో మద్యం తాగిస్తోందని ఊరువాడా తిరిగి విష ప్రచారం చేశాడన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక కూడా తన మేనిఫెస్టో పత్రం పట్టుకొని అది తనకు బైబిల్.. ఖురాన్ అని దాన్ని తూచా తప్పకుండా అమలుచేస్తానని ప్రగల్భాలు పలికాడు. జగన్ బాటలోనే అతని పార్టీ నేతలు..మంత్రులు కూడా వైసీపీ మేనిఫెస్టోపై ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చారు. చంద్రబాబు బెల్టుషాపులతో మద్యం విక్రయిస్తున్నాడన్న పెద్ద మనిషి.. తాను ముఖ్యమంత్రి అయ్యాక ఏకంగా మద్యాన్ని తన పార్టీ వారితో డోర్ డెలివరీ చేయిస్తున్నాడని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

జగన్ తన మేనిఫెస్టోలో చెప్పిన వాటిలో ప్రధానమైనది దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానని చెప్పడం. కాపురాల్లో మద్యం చిచ్చుపెడుతోందని.. మానవ సంబంధాలు మద్యం మహమ్మారితో ధ్వంసం అవుతున్నాయని.. దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానని..కేవలం స్టార్ హెూటళ్లలో తప్ప ఎక్కడా మద్యం లేకుండా చేస్తానని గొంతు చించుకొని మరీ ఊదరగొట్టాడు. తీరా ముఖ్యమంత్రి అయ్యాక మద్య నిషేధం ఊసే ఎత్తకుండా నకిలీ మద్యాన్ని అధికధరకు అమ్మిస్తూ పేదల జీవితాలు రోడ్డున పడేశాడు. బుద్ధి ఉన్నవాడు ఎవడూ చంద్రబాబులాగా మద్యాన్ని అమ్మడని ప్రతిపక్షనేతగా చెప్పిన జగన్‌రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యాక ఏ బుద్ధిలేనితనంతో రాష్ట్ర వ్యాప్తంగా కల్తీమద్యం అమ్మకాలు సాగిస్తున్నాడు? (ప్రతిపక్షనేతగా జగన్‌రెడ్డి టీడీపీ ప్రభుత్వంపై నిందలేస్తూ మద్యంపై మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంలో అచ్చెన్నాయుడు విలేకరులకు చూపించారు) తెలుగుదేశం ప్రభుత్వంలో బెల్టు షాపులు ఉన్నాయన్న పెద్దమనిషి.. తన పాలనలో ఏకంగా మద్యాన్ని డోర్ డెలివరీ చేసే స్థాయికి మద్యం విక్రయాలు పెంచాడు. సినిమా హాళ్ల వద్ద బ్లాక్ టిక్కెట్స్ అమ్మే దానికంటే దారుణంగా జగన్‌రెడ్డి ఇంటింటికీ తన పార్టీ వాలంటీర్లతో నాసిరకం మద్యం సరఫరా చేయిస్తున్నాడు. రాష్ట్రంలో జరుగుతున్న నాసిరకం మద్యం వ్యాపారానికి కర్త.. కర్మ... క్రియా జగన్‌రెడ్డే. కల్తీ మద్యం తయారు చేయించేది జగన్‌రెడ్డే.. దాన్ని తిరిగి విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ అమ్మిస్తున్నది తానే.వైసీపీ ప్రభుత్వం అమ్ముతున్న నాసి రకం మద్యం వల్ల రాష్ట్రంలోని పేదలు కాలేయ, హృద్రోగ, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలతో ఆసుపత్రులపాలై బతుకుజీవుగా అని రోదిస్తున్నారని అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

### బడుగు, బలహీనవర్గాల వారినే ఎక్కువగా బలిచేస్తున్నాడు

ఈ ముఖ్యమంత్రి నోరుతెరిస్తే నాఎస్సీలు.. నా ఎస్టీలు.. నా బీసీలు.. నా మైనారిటీలు అంటాడు. లోలోపలేమో తన దోపిడీ..దుర్మార్గాలతో అదే వర్గాలను బలి తీసుకుంటున్నాడు. జగన్‌రెడ్డి కల్తీ మద్యానికి ఎక్కువగా బలైపోతున్న వారిలో దళితులే ముందువరుసలో ఉన్నారు. తరువాతి స్థానాల్లో బీసీలు, మైనారిటీలు ఉన్నారు. నిత్యం రెక్కల కష్టం చేయడం.. వచ్చిన అరకొర సొమ్ములో తమ కష్టం తాలూకా బాధను మర్చిపోవడానికి మద్యం సేవించడం అనేదిఅందరూ చేసేదే. అలా రెక్కాడితే గానీ డొక్కాడని 35వేల మంది బడుగు జీవులను తన నాలుగేళ్ల పాలనలో జగన్‌రెడ్డి కల్తీ మద్యంతో బలితీసుకున్నాడు. జగన్ రాష్ట్రంలో అమ్ముతున్న మద్యం విషం కంటే ప్రమాదకరమైందని ఇప్పటికే తేలింది. టీడీపీ నేతలు గతంలో పరిశోధనశాలల్లో పరీక్షించి మరీ జేబ్రాండ్ మద్యంలోని హానికారక రసాయనాల గుట్టుమట్లను ప్రజల ముందు ఉంచారు. అలాంటి మద్యం అమ్ముతూ.. పేదల జీవితాలను తన ధనదాహానికి బలిచేస్తూ.. జగన్‌రెడ్డి తన ఖజానా నింపుకుంటున్నాడని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

### మద్యం అమ్మకాల్లో జగన్ రెడ్డి లక్ష కోట్లు కొల్లగొట్టాడు

టీడీపీ ప్రభుత్వంలో మద్యం అమ్మకాలపై రాష్ట్ర ఖజానాకు ఐదేళ్లలో రూ.50వేల కోట్ల ఆదాయం వస్తే, జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో నాసిరకం మద్యం అధిక ధరకు అమ్మి పేదలనుంచి రూ.1,10,000 కోట్లు కొల్లగొట్టాడు.మరో లక్ష కోట్లు లెక్కల్లో చూపకుండా, ప్రభుత్వంతో సంబంధం లేకుండా తన తాడేపల్లి ఖజానాకు చేరవేశాడు. నాసి రకం మద్యం తయారీ.. సరఫరా.. అమ్మకాలు.. అన్నీ జగన్‌రెడ్డి కనుసన్నల్లో ఆయన పార్టీ వారే చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలో రూ.60కి అమ్మిన క్వార్టర్ మద్యాన్ని జగన్‌రెడ్డి రూ.200 నుంచి రూ.250కు విక్రయిస్తున్నాడు. అది కూడా దారుణమైన కల్తీ మద్యం. ధరలు ఎందుకు పెంచావయ్యా అంటే ప్రజ లు మద్యం తాగకూడదనే పెంచానని తన దిక్కుమాలిన చర్యల్ని సమర్థించు కున్నాడు. ధరలు పెంచినందువల్ల రాష్ట్రంలో ఎంతశాతం మద్యం విక్రయాలు తగ్గాయో ముఖ్యమంత్రి చెప్పాలి. ధరలు పెంచడం తన దోపిడీ కోసం చేశాడుతప్ప...నిజంగా పేదలతో మద్యం మాన్పించడానికి కాదు. 2020-21తో పోలిస్తే ఈ ఏడాది మద్యం అమ్మకాలు 23శాతం పెరిగాయి. ఈ లెక్కలన్నీ ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నాయి. అధిక ధరకు నాసి రకం మద్యం అమ్మడంతో పాటు.. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా సిగ్గు,శరం వదిలేసి బేవ రేజెస్ కార్పొరేషన్ ద్వారా మద్యంపై వచ్చే ఆదాయాన్ని 25 ఏళ్లకు తాకట్టుపెట్టి రూ.30వేలకోట్ల అప్పులు తెచ్చాడు. ఏ ప్రభుత్వం వచ్చినా మద్యం ధరలు తగ్గించే వీలులేకుండా మద్యం అమ్మకాలను తన అప్పుల చట్రంలో ఇరికించాడని అచ్చెన్నాయుడు విమర్శించారు.

### జగన్‌రెడ్డికి పేదల ప్రాణాల కన్నా డబ్బే ముఖ్యం..

మద్యం ధరలు పెంచి.. కల్తీ మద్యం ఎందుకు అమ్ముతున్నావని ప్రశ్నిస్తే టీడీపీ ప్రభుత్వంలో పెట్టిన మద్యం కంపెనీలే తప్ప కొత్తగా తన హయాంలో ఎక్కడా మద్యం కంపెనీలకు అనుమతులు ఇవ్వలేదని జగన్ రెడ్డి అడ్డగోలుగా బుకాయిస్తున్నాడు. రాష్ట్రంలో నడుసున్న మద్యం కంపెనీలన్నీ జగన్‌రెడ్డి కనుసన్నల్లోనే నడుస్తున్నాయి. అవన్నీ ఆయన నాయకత్వంలో పుట్టుకొచ్చినవే. కాదని నిరూపించే ధైర్యం జగన్‌రెడ్డికి ఉంటే.. బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తున్నా. కల్తీమద్యాన్ని అధిక ధరకు అమ్మిస్తూ.. పేదల ప్రాణాల్ని తన ధనదాహానికి బలిచేస్తున్న జగన్ రెడ్డి దోపిడీపై ప్రజలంతా ఆలోచించాలి. జగన్ రెడ్డికి డబ్బే ముఖ్యం కానీ.. ప్రజల ప్రాణాలు.. రాష్ట్ర ప్రయోజనాలతో జగన్‌కు పనిలేదని అచ్చెన్నాయుడు విమర్శించారు.

---

## గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది.. దెబ్బకు

# తాడేపల్లి ప్యాలెస్‌కు పగుళ్ళు!

అమరావతి:రాష్ట్రంలో రోడ్ల దుస్థితికి నిరసనగా టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో రెండు రోజులపాటు "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది"కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మొదటిరోజు శనివారం రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు ఉమ్మడిగా ఆందోళనలు చేశారు. గుంతల రోడ్లపై ప్రయాణించలేక ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో కళ్ళకు కట్టినట్లు వైకాపా ప్రభుత్వానికి చూపారు. పలుచోట్ల ధర్నాలు, పాదయాత్రలు, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించి నిరసన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో రోడ్లు దారుణంగా తయారై గుంతలు పడి ప్రజలు అవస్థలు పడుతున్నారని..అయినా పాలకులకు ఇవేమి పట్టించుకోకుండా..ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని నాయకులు ధ్వజమెత్తారు.ఇతరరాష్ట్రాలవారు ఆంధ్రప్రదేశ్‌కు రావాలంటేనే భయపడుతున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్‌ను సమస్యల ఆంధ్రప్రదేశ్‌గా జగన్‌రెడ్డిమార్చాడని ఆందోళనలు చేశారు.

### రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఇలా ఉన్నాయి..

ఎన్టీఆర్ జిల్లా జీ కొండూరులో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, రామ్మోహన్‌రావు ఆధ్వర్యాన టీడీపీ-జనసేన నాయకులు రహదారిపై పాదయాత్ర చేసి నిరసన తెలియజేశారు. నందిగామ నియోజకవర్గం కంచికచర్లలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త తంబళ్లపల్లి రమాదేవి ఆధ్వర్యంలో రహదారిలో గుంతలను పరిశీలించి



జీఎస్బీ డస్ట్‌తో పూడ్చి నిరసన తెలిపారు.

విజయవాడలో తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జనసేన నేత అమ్మిశెట్టి వాసుఆధ్వర్యంలో టీడీపీ-జనసేన నాయకులు,కార్యకర్తలు ఆందోళన చేశారు. ప.గో జిల్లా అత్తిలి మండలం కేసముద్రపుగట్టులో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ,రామచంద్రరావు ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి రహదారి గుంతల వద్ద ధర్నా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో నల్లమిల్లి, మర్రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ-జనసేన నేతలు సంయుక్తంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణలు రోడ్డు దుస్థితిపై పాదయాత్రగా ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తంచేశారు. కాకినాడ జిల్లా రామచంద్రపురం నియోజక వర్గంలో స్థానికి టీడీపీ ఇన్‌ఛార్జ్‌రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వెల్లవంతెన నుండి ద్రాక్షారామ వెళ్లే రోడ్డు వరకు, తాళ్ళపొలం నుండి ద్రాక్షారామ వరకు పాదయాత్ర చేశారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రులో జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జనసేన ఇంచార్జి పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి మందలపర్రు కాలువ వరకు గుంతలు పడ్డ రోడ్లవద్ద నిరసన వ్యక్తం చేశారు. రాజాం నియోజకవర్గంలో మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం టీడీపీ కార్యాలయం నుండి డోలపేట జంక్షన్ వరకు టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. పల్నా డు జిల్లా నరసరావుపేట మండలం రావిపాడు గ్రామంలో టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు పూదోట ఆంథోనీ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల వెళ్లే రహదారిపై ఉన్న గుంతల్లో కంకర వేసి పూడ్చారు. అచ్చంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ-జనసేన నాయకుల సంయుక్తంగా రోడ్ల దుస్థతికి నిరసనగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం మండలం ముప్పులకుంట గ్రామంలో టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

---

## నారా లోకేష్‌ను కలిసిన మాజీ మంత్రి అఖిలప్రియ

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను శనివారం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ హైదరాబాదు లో ఆయన నివాసంలో కలిశారు. ఆళ్లగడ్డ నియోజక వర్గంలో టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను లోకేష్‌కు మాజీ మంత్రి వివరించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని నారా లోకేష్ సూచించినట్టు సమాచారం.



చైతన్యరథం

## విజయసాయి ఆధ్వర్యంలోనే సిలికా అక్రమ తవ్వకాలు: సోమిరెడ్డి

**చర్యలు తీసుకోవాలని తిరుపతి కలెక్టర్‌కు వినతిపత్రం**
**హైకోర్టుకు వెళతామని వెల్లడి, సీబీఐ విచారణకు డిమాండ్**



తిరుపతి: సిలికా అక్రమ తవ్వకాల వెనుక వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి హస్తం ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. సిలికా అక్రమ తవ్వకాలపై శనివారం తిరుపతి కలెక్టర్ వెంకట రమణారెడ్డికి సోమిరెడ్డి ఫిర్యాదు చేశారు. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ విషయమై 15 రోజుల్లో హైకోర్టుకు వెళ్తామని చెప్పారు. దోచుకొని దాచుకున్న వారిని వదిలిపెట్టేది లేదు. ఎంపీ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలోనే సిలికా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. దీనిపై సీబీఐ విచారణ చేయించాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయమై 15 రోజుల్లో హైకోర్టుకు వెళ్తామని చెప్పారు. దోచుకొని దాచుకుంటున్న వారిని వదిలిపెట్టేది లేదు. ఎంపీ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలోనే సిలికా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. దీనిపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చట్టాలు వైసీపీ పెద్దల కాళ్ల కింద నలిగిపోతున్నాయి. చిల్లకూరు, కోట మండలాల పరిధిలో సిలికా మైనింగ్ ముసుగులో జరుగుతున్న అక్రమాలతో వేల కోట్ల దోపిడీ జరుగుతోంది. ఇక్కడ నుంచి ఎగుమతి అవుతున్న సిలికాలో అధికారిక లెక్కల్లో సగమే చూపి జీఎస్టీ ఎగ్గొడుతున్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మైనింగ్ చేస్తూ, కాలువలతో సహా ఎత్తేస్తుంటే ప్రభుత్వ శాఖల అధికారులు ఏం చేస్తున్నారు. ఎవరు ఆక్షేపణ చెప్పలేని విధంగా జీపీఎస్ తో సహా పక్కా ఆధారాలను ఈ రోజు కలెక్టర్ కు సమర్పించాం. ఢిల్లీలో రూ.300 కోట్ల లిక్కర్ స్కామ్ అని డిప్యూటీ సీఎంను కూడా నెలల తరబడి జైల్లో పెట్టారు. ఇక్కడ రూ.3 వేలు కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల దోపిడీ జరుగుతుంటే సీబీఐ, ఈడీలకు కనిపించడం లేదా? సామాన్యుడు తన ఇంటి అవసరాలకు ఒక ట్రక్కు ఇసుక తీసుకెళితే సీజ్ చేసి పోలీస్ స్టేషన్ లో పెడుతున్నారు. ఇక్కడ మాత్రం వేల కోట్ల దోపిడీ చేసుకోండని వైసీపీ నాయకులకు లైసెన్సులిచ్చేశారు. ఈ దోపిడీపై కేంద్రంలోని అన్ని దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయబోతున్నాం. 15 రోజుల్లో స్పందించకపోతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. ఈ దోపిడీపై తాడోపేడో తేల్చుకుంటాం. మైనింగ్ లీజుదారులతో పాటు భూములు కలిగిన పేద రైతుల నోళ్లు కొట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మరోవైపు గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో క్వార్ట్జ్ మైనింగ్ లోనూ దోపిడీకి అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. సీఎం జగన్ రెడ్డి ఇంటికి వాటా వెళుతుండటంతో ఇక్కడ ఏం జరుగుతున్నా ఆయన చూసీచూడనట్టున్నారు. కోర్టును ఆశ్రయించి ఈ అక్రమాలన్నింటిపై సీబీఐ విచారణ జరపాలని కోరబోతున్నాం. ఈ ప్రక్రియ ఆలస్యమైతే మా ప్రభుత్వం రాగానే విచారణ జరిపి అక్రమంగా దోచేసిన ప్రతి రూపాయిని కక్కిస్తామని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# ఏపీలో అరాచక పాలన: పురందేశ్వరి

విజయవాడ: ఏపీలో నేడు అరాచక పాలన సాగుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. శనివారం నాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ..ఏపీలో విద్వేషపూరిత పాలనను నేడు మనమంతా చూస్తున్నాం. చాలా ప్రాంతాల్లో వైసీపీ నాయకులు ఇసుకను దోచుకుంటూ.. కోట్లు కూడేసుకుంటున్నారు. ఎవరైనా ఇసుక అక్రమాలపై ప్రశ్నిస్తే.. సమాధానం మాత్రం చెప్పరు. అడిగిన వారిపై వ్యక్తిగత దూషణలు చేస్తూ..వారిపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతున్నారు. వైసీపీ ప్లెక్సీ చింపారని పోలీసులు వేధించటంతో హోంమంత్రి నియోజక వర్గంలోనే ఒక ఎస్సీ యువకుడు పురుగుల మందు తాగి చనిపోయాడు. నా ఎస్సీ, నా ఎస్టీ అని చెప్పుకునే జగన్ ఆ కుటుంబానికి ఏమి న్యాయం చేశారని ప్రశ్నిస్తున్నా. సామాజిక న్యాయం పేరుతో బస్సు యాత్ర ప్రచార ఆర్భాటమే. చనిపోయిన యువకుడి కుటుంబానికి సామాజిక న్యాయం ఏం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను, మోదీ చేసిన మేలును ప్రజల్లోకి తీసుకు



వెళ్లాలి. గ్రామగ్రామాన ఉన్న బీజేపీ నాయకులు ప్రజల్లోకి వెళ్లి ఈ అంశాలను వివరించాలి" అని పురంధరేశ్వరి తెలిపారు.

అంతకుముందు తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం బురిలంక రేవు వద్ద ఇసుక తవ్వకాలను శనివారం ఉదయం భాజపా, జనసేన నేతలతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి నర్సరీ రైతులు ఇసుక అక్రమాలను ఇరు పార్టీల నేతలకు వివరించారు. దశాబ్దాలుగా ఇలాంటి ఇసుక దందా చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికైనా చెప్తే చంపేస్తాం, కాల్చిపారేస్తాం అనేలా బెదిరిస్తున్నారని వాపోయారు. అనంతరం పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇసుక దందా అడ్డగోలుగా సాగుతోందని ఆరోపించారు. ఆంధ్రాలో ఇసుక సరఫరా దోచుకో, దాచుకో అన్న చందాన జరుగుతోందని మండిపడ్డారు. జేపీ సంస్థ ముసుగులో అడ్డగోలుగా ఇసుక దందా సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇసుక దోపిడీలో వచ్చే సొమ్మంతా తాడేపల్లికే వెళుతోందన్నారు. నదీ గర్భంలో యంత్రాలతో తవ్వకాలు చేయొద్దన్న హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు మే నెలతో పూర్తి అయ్యాయి. నేటికీ ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు కొనసాగుతుండడం వైకాపా ప్రభుత్వ దోపిడీకి అద్దం పడుతోంది" అని పురందేశ్వరి విమర్శించారు.

## జగనన్న దెబ్బకు జారుకున్న సంస్థల జాబితా చాంతాడంత: గంటా

అమరావతి: జగనన్న దెబ్బకు అమరావతికి మొహం చాటేసిన సంస్థల జాబితా చూస్తుంటే తెలుగు పౌరులుగా మనం సిగ్గుపడాలని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జగన్ రివర్స్ పాలనతో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందన్నారు. ప్రతిష్ఠాత్మక సంస్థలు హైదరాబాద్ నుంచే పని చేస్తున్నాయన్నారు. అమరావతి రాజధానిగా ఉండి ఉంటే ఆ సంస్థలన్నీ ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించి ఉండేవన్నారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండటంతో కేంద్ర కార్యాలయాలు ఎక్కడ పెట్టాలో తెలియక ఆ సంస్థలు అసలు ఏపీ జోలికి రావడం మానేశాయని చెప్పారు. పలు ప్రతిష్ఠాత్మక సంస్థలు కూడా అమరావతిలో కేంద్రీయ కార్యాలయం లేక హైదరాబాద్ నుంచి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్న వైనం చూస్తుంటే రాష్ట్రానికే అవమానమన్నారు. రాష్ట్రంలో ఈ గందరగోళాలు, నిర్వాకాలు, నిర్లక్ష్యాలు జరగకుండా అమరావతి రాజధానిగా ఉండి ఉంటే... అమరావతిలో ఈ సంస్థలన్నీ ఈ పాటికి తమ కార్యకలాపాలు ప్రారంభించి కూడా ఉండేవని చెప్పారు. ఆయా సంస్థల జాబితాను ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎన్నో సంస్థలు అమరావతికి మోహం చాటేశాయని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి రివర్స్ పాలన వలన రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని విమర్శించారు. చరిత్ర పుటల్లో ఆంధ్రప్రదేశ్ ను అట్టడుగుకు నెట్టడంలో మనం భాగస్వాములం కాకుండా ఓటు అనే ఆయుధంతో 2024లో ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని తరిమికొట్టి మన రాష్ట్ర భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకుందామన్నారు. జగన్ దెబ్బకు రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన సంస్థల జాబితాను సోషల్ మీడియా ఎక్స్‌లో గంటా పోస్ట్ చేశారు.




## వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి హిందూ కళాశాల మసకబారిపోతోంది: పవన్


అమరావతి: 1856లో స్థాపించిన మచిలీపట్నం హిందూ కళాశాల నేడు వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి మసకబారిపోతోందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎంతో ఉదారత... మరెంతో సదాశయంతో ఆవిర్భవించిన హిందూ కళాశాల దైన్య స్థితిని చూశాక తీవ్రమైన ఆవేదన కలుగుతోందన్నారు. చివరకు అధ్యాపకులు, సిబ్బందికి నెలనెలా జీతాలు ఇవ్వలేని దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఎయిడెడ్ కళాశాలగా రూపాంతరం చెందిన ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉంది. ఈ కళాశాలకు నిధులు రావడం ఆగిపోగా, బకాయిలు రూ.2 కోట్ల వరకు చేరుకున్నాయి. జీతాలు లేక అల్లాడిపోతున్న సిబ్బంది చివరకు చేసేది లేక కోర్టు మెట్లు ఎక్కారని తెలిసింది. కళాశాల పేరు మీద 14 ఎకరాల భూమి ఉంది. భవిష్యత్తులో మరెన్నో విద్యాసంస్థల ఏర్పాటుకు కళాశాల కమిటీ యాజమాన్యం ఈ స్థలాన్ని రిజర్వు చేసి ఉంచింది. అయితే సిబ్బంది జీతాలు చెల్లించ డానికి ఈ భూములను అమ్మకానికి పెట్టిన విషయం తెలిసి చాలా బాధ కలిగిందని పవన్ కళ్యాణ్ తెలిపారు.

## పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌కు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు

**ఓ కాంట్రాక్టు ఉద్యోగిని పట్ల వేధింపులకు పాల్పడినట్టు ఫిర్యాదు**


అమరావతి: ఏపీ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ చిక్కుల్లో పడ్డారు. ఆయనకు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు పంపింది. ప్రవీణ్ ప్రకాశ్ ఓ కాంట్రాక్టు ఉద్యోగిని పట్ల వేధింపులకు పాల్పడ్డారంటూ జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు అందింది.

శ్రీకాకుళం జిల్లా సారవకోటకు చెందిన పీ నిర్మల అనే మహిళ ఈ ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదుపై స్పందించిన ఎస్టీ కమిషన్... వివరణ ఇవ్వాలంటూ ప్రవీణ్ ప్రకాశ్ ను ఆదేశించింది. వివరణ ఇచ్చేందుకు వారం రోజులు గడువు విధించింది.



## గుంతల రోడ్లతో ఎన్నాళ్లు మనకీ పాట్లు!

అమరావతి: గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది.. కార్టూన్‌ను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.
ఏపీలో అధ్వానంగా ఉన్న రోడ్లపై తెలుగుదేశం – జనసేనపార్టీలు రెండు కలిసి గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది పేరుతో 18, 19 వ తేదీల్లో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఓ కార్టూన్‌ను పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. బస్సు, ఇతర వాహనదారులు గుంతల్లో పడి పైకి ఎగురుతున్నట్లుగా వ్యంగ్యంగా ఈ చిత్రం ఉంది. జనసేన, టీడీపీ నేతలు, కార్యకర్తలారా గుంతల రోడ్లతో ఎన్నాళ్లు మనకు ఈ పాట్లు అని ఎక్స్‌లో పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు.



చైతన్యరథం

# రాష్ట్రంలో పులి.. ఢిల్లీలో పిల్లి!

## విజయసాయి అవినీతి చరిత్ర అందరికీ తెలిసిందే: వర్ల

- **ఆదాని డిస్టలరీస్‌తో సంబంధం లేదని చెప్పే ధైర్యముందా?**
- **అవినీతి ఘనాపాటి విజయసాయి.. చంద్రబాబు గురించి మాట్లాడటం తప్పు**



అమరావతి: రాష్ట్రంలో పులిలా వ్యవహరిస్తూ.. ఢిల్లీలో పిల్లిలా మారే వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అవినీతి చరిత్ర అందరికీ తెలిసిందేనని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. మంగళ గిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ ఏ2 విజయసాయిరెడ్డి గురివింద గింజ లాంటివాడని విమర్శించారు. విజయ సాయి చరిత్ర అంతా అవినీతిమయం. ఏ1 అంటే జగన్మోహన్ రెడ్డి, ఏ2 అంటే విజయసాయిరెడ్డి అని రాష్ట్రంలోని అందరికీ అర్థమైపోతుంది. 11 కేసుల్లో విజయసాయిపై సీబీఐ చార్జిషీట్ వేసిన విషయం అంద రికీ తెలిసిందే. విజయసాయి అవినీతి సామ్రాట్ అని చట్టాలు కూడా చెబుతున్నాయి. అదృష్టం కలిసొచ్చి కోట్లకు పడగెత్తాడు. ఆ కోట్లతో జల్సాలు చేసుకో.. అంతే కానీ ఏ తప్పు చేయని, అవినీతి వైపు కన్నెత్తి చూడని చంద్రబాబుపై అవాకులు చవాకులు పేలడం సబబు కాదు. అదృష్టం కలిసి రావడంతో ఎంపీ అయి నంతమాత్రాన తప్పుగా వ్యవహరిస్తావా? విజయసాయి రెడ్డి పెద్ద మ్యానిపులేటెర్. తిమ్మిని బమ్మిని చేయడం.. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చేయడం విజయ సాయికి వెన్నతో పెట్టిన విద్య. ఇన్ని వేల కోట్ల రూపా యలు ఎలాసంపాదించావు?.అవినీతి చక్రవర్తి. ఆదాని డిస్టలరీస్‌తో సంబంధం లేదని చెప్పే ధైర్యముందా? ఢిల్లీ లిక్కర్ కేసులో అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డికి బెయిల్ ఎలా వచ్చింది? అతడిని అప్రూ వర్‌గా మార్చిందెవరో తెలియాలి. ఇంకోసారి ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జోక్యం చేసుకుంటే సినిమా చూపిస్తా మని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విజయసాయికి వార్నింగ్ ఇచ్చింది. ఆ రోజు నుంచి విజయసాయికి ఫోన్లపై నిఘా ఉంచడంతో ఫోన్లు మార్చుకొని తిరుగు తున్న మాట వాస్తవం కాదా? శరత్ చంద్రారెడ్డిని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపేటప్పుడే విజయసాయి ఫోన్ పోవడంలో మతలబేంటో ఒకసారి ఆలోచించాలి. నీవు అవినీతిపరుడు కాకపోతే శరత్ చంద్రారెడ్డి అరెస్టు వెంటనే మీ సెల్ ఫోన్ ఎలా పోతుంది?, ఎందుకు హడావిడిగా ఫోన్ పోయిందని పోలీసులతో కేసు నమోదు చేయించావు? లిక్కర్ స్కామ్ కి విజయసాయిరెడ్డికి ఉన్న సంబంధం ఆ ఫోన్ ద్వారా బయటపడుతుందనే ఫోన్ పోయిందని ఫిర్యాదు ఇచ్చి నాటకాలు ఆడారని వర్ల ఆరోపించారు.

### పురందేశ్వరిని విమర్శిస్తూ మధ్యలో చంద్రబాబును లాగడమెందుకు?

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై ట్వీట్ చేస్తూ మధ్యలో చంద్రబాబును తీసుకురావడమేంటి? చంద్రబాబునాయుడు గురించి మాట్లాడే నైతిక హక్కు విజయసాయికి లేదు. బీజేపీ గురించి, పురందేశ్వరి గురించి మాట్లాడదలచుకుంటే ధైర్యంగా ఢిల్లీలోనే మాట్లాడాలిగానీ చంద్రబాబును మధ్యలోకి తీసుకు రావడం మంచిది కాదు. ఢిల్లీలో బీజేపీ వారివద్ద బక్కచిక్కిన పిల్లిలా వ్యవహరిస్తాడు. వంగి వంగి దండాలు పెడతారు, నీ బాంచన్ దొర కాల్మొక్తా అంటారు. రాష్ట్రానికొచ్చి బీజేపీ పై పులిలా మాట్లాడు తావు. ధైర్యముంటే బీజేపీతో, మోడీ, అమిత్ షాతో ఛాలెంజ్ చేయాలి. 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు విజయసాయిరెడ్డి ఎక్కడ ఉండేవారో ఒకసారి ఆలోచించుకోవాలి. చెన్నైలోని మౌంట్ రోడ్ లో చిన్న ఆఫీసు పెట్టుకుని ఉండేవాడని అందరికీ తెలుసు. నేను మీలా సభ్యతా, సంస్కారం లేనివాడిని కాదు. విజయసాయి సంపద లక్ష కోట్లు దాటి ఉంటుంది. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి వచ్చిందో తెలియాలి. ఎన్ని ఆడిటింగ్‌లు చేస్తే, ఎన్ని ఇన్‌కమ్ ట్యాక్స్ వారికి రిపోర్టులు తయారు చేస్తే ఇన్ని కోట్లు వస్తాయని వర్ల ప్రశ్నించారు.

### ఇటీవల ఆస్తుల పెంపుదలపై జగన్ వార్నింగ్ ఇచ్చిన మాట వాస్తవం కాదా?

ఇటీవల మీ ఆస్తుల పెరుగుదలపై జగన్ వార్నింగ్ ఇచ్చిన మాట వాస్తవం కాదా?. విజయసాయి అవినీతి పరుడు కాకపోతే రాజ్యసభ ప్యానల్ వైస్ ఛైర్మన్‌గా పేరు ఎందుకు తొలగించారు? అసాంఘిక కార్యకలా పాలను ప్రోత్సహించే విజయసాయిరెడ్డిలాంటివారిని ఇంటికి పంపడానికి జనం ఎదురుచూస్తున్నారు. ముం దుంది ముసళ్లపండుగ. అల్లుడి సోదరుడిని అప్రూవర్ గా మార్చిన విజయసాయి.. తానే అప్రూవర్‌గా మారడని గ్యారంటీ ఏంటి? నీవు కూడా అప్రూవర్‌గా మారుతావన్న భయంతోనే జగన్‌కు ఇష్టమున్నా, లేకపోయినా తప్పక విజయసాయిని భరిస్తున్నాడని వర్ల చురకలు వేశారు.

# దళితులపై దారుణాల్లో జగన్ రెడ్డే ప్రథమ ముద్దాయి

## సీఎం అండ ఉన్నదన్న ధైర్యంతోనే వైసీపీ నేతలు పేట్రేగిపోతున్నారు: శ్రావణ్ కుమార్

- **దళిత, బీసీ, మైనారిటీలపై వైసీపీ నేతల దమనకాండకు జగన్ ఇస్తున్న ధైర్యమే కారణం**
- **పోలీస్ శాఖ ఇప్పటికైనా కళ్లు తెరిచి చట్టప్రకారం వ్యవహరించాలి**
- **జగన్ రెడ్డి మోసాల్ని, తమ వర్గానికి చెందిన మంత్రుల చేతగానితనాన్ని దళిత, బీసీ, మైనారిటీలు తెలుసుకోవాలి**
- **సామాజిక సాధికార యాత్ర..కేవలం ఎన్నికలకోసం జగన్ తలపెట్టిన యాత్రే**



అమరావతి: వంద ఎలుకలు తిన్న పిల్లి.. కైలాసానికి వెళ్తానన్నట్టుగా, నిత్యం దళితులపై దమన కాండకు పాల్పడుతున్న జగన్ రెడ్డి..అతని ప్రభుత్వం సామాజిక సాధికార యాత్ర పేరుతో దళితుల జపం చేయడం సిగ్గుచేటని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్ విమర్శించారు. నాలుగేళ్ల 8 నెలల జగన్ పాలనలో ఇప్పటివరకు ఎస్సీలపై 6వేలకు పైగా దాడులు జరిగాయని.. 28 మందిని దారుణంగా చంపేశారన్నారు. 70మందికి పైగా బీసీలు హత్యకు గురయ్యారని, వేలాది మంది బీసీలపై వైసీపీ ప్రభుత్వ దమనకాండ కొనసాగుతోందని, ఇంత జరుగుతున్నా పోలీస్ శాఖ అధికారపార్టీ నేతలకు వంతపాడుతోందని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హోంమంత్రి తానేటి వనిత నియోజకవర్గంలోని దొమ్మేరు గ్రామంలో బొంత మహేంద్ర అనే దళిత యువకుడు ఆత్మహత్యకు పాల్పడటానికి వైసీపీ నేతల అధికార మదమే కారణమని ఆరోపించారు. మహేంద్ర కుటుంబం గతంలో తానేటి వనిత గెలుపు కోసం ఎంతో కష్టపడి పనిచేసింది. స్వయంగా ఆమెకు అనుచరుడిగా ఉండే మహేంద్ర ప్రాణాలకే రక్షణ లేకపోతే.. ఇక సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో చెప్పాల్సిన పనిలేదు. గతంలో రాష్ట్రంలో జరిగిన అనేక సంఘటనలే ఇందుకు నిదర్శనమని శ్రావణ్ కుమార్ అన్నారు.

### ముఖ్యమంత్రి తమ వెనుక ఉన్నాడన్న ధైర్యంతోనే..

డాక్టర్ సుధాకర్ మరణం నుంచి ఇటీవల కంచికచర్లలో దళితయువకుడిపై మూత్రం పోసిన ఘటన వరకు అన్నింటికీ జగన్ రెడ్డి, వైసీపీ నేతలు, మంత్రుల అహంకారపూరిత అధికార దర్పమే కారణం. ఆ దర్పానికే నెల్లూరులో నారాయణ అనే దళితుడు పోలీసులు చిత్రహింసల వల్ల చనిపోయాడు. కర్నూల్లో దళిత యువకుడిని పోలీసులు దొంగతనం నేరంపై స్టేషన్ కు పిలిపించి చిత్రహింసలకు గురిచేయడంతో అవమానభారంతో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. దళితుల ఆత్మహత్యలు.. హత్యలు ముమ్మాటికీ వైసీపీ ప్రభుత్వ చర్యలు..అధికారపార్టీ నేతల దౌర్జన్యం.. వైసీపీ నేతలకు పోలీస్‌శాఖ వత్తాసు పలకడం వల్ల జరుగుతున్నవే. ముఖ్యమంత్రిది తమ కులమని.. తమ పార్టీ... తమ ప్రాంతమన్న అహంకారంమే రాష్ట్రంలో దళితులు..ఇతర వర్గాలను బలితీసుకుంటోంది. కంచికచర్లలో దళిత యువకుడు శ్యామ్ కుమార్ పై మూత్రం పోసిన హర్షవర్ధన్ రెడ్డికి పోలీసుల మద్దతు.. అధికారపార్టీ నేతల సపోర్ట్ ఉందన్నది నిజం కాదా? తనవద్ద డ్రైవర్ గా పనిచేసే సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా చంపి, అతని శవాన్ని డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వెనకుంది ముఖ్యమంత్రి అండ కాదా? ఆ ధైర్యంతోనే అనంతబాబు దళితులను చులకనగా మాట్లాడింది నిజం కాదా? అనంతబాబు జైలు నుంచి విడుదలైనప్పుడు వైసీపీ నేతలు అతనికి ఊరేగింపు చేయడం.. అతన్ని స్వయంగా జగన్ రెడ్డే తన పక్కన కూర్చోబెట్టుకొని భుజంపై చెయ్యేసి మాట్లాడం దళితులపై వారికున్న చులకనభావానికి నిదర్శనం కాదా అని శ్రావణ్ కుమార్ ప్రశ్నించారు.

### గతంలో మేకతోటి సుచరితకు ఎదురైన పరిస్థితే నేడు తానేటి వనితకు..

దళితజాతిపై సాగుతున్న దమనకాండకు... వైసీపీ నేతల దుర్మార్గాలకు కారణం ముఖ్యమంత్రి అండదండలే. గతంలో హోంమంత్రిగా ఉన్న మేకతోటి సుచరితకు ఎదురైన పరిస్థితే నేడు హోంమంత్రిగా ఉన్న తానేటి వనితకు వచ్చింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది.

వైసీపీ నేతల దౌర్జన్యాలకు గురి అవుతున్న దళితుల మానప్రాణాలకు విలువ కట్టి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అని సాంఘిక సంక్షేమశాఖ మంత్రిని ప్రశ్నిస్తున్నా. విశాఖపట్నంలో ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటనలో చనిపోయినవారికి జగన్‌రెడ్డి కోటిరూపాయల పరిహారం అందించాడు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రకాశం జిల్లాలో విద్యుదాఘాతంతో చనిపోయిన దళితుల కుటుంబాల ముఖం కూడా జగన్ రెడ్డి చూడలేదు. అదీ ఈ ముఖ్యమంత్రికి దళితులపై, వారి ప్రాణాలపై ఉన్న ప్రేమ.. అభిమానం. దళితజాతి పేరు చెప్పుకుంటూ సిగ్గు, అభిమానం, ఆత్మాభిమానం లేకుండా ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి బతికేస్తున్నాడు. తనకు కుర్చీ ఇవ్వకపోయినా ఆయనకు జగన్ రెడ్డి మంచివాడే. తనను అవమానించినా జగన్ సామాజిక వర్గమంటేనే నారాయణస్వామికి ముద్దు. దళితుల మరణాల పై విచారణ కమిషన్‌ను నియమించలేని మేరుగ నాగార్జున దళితుల గురించి మాట్లాడటం సిగ్గుచేటు. బొంత మహేంద్ర ని ఎందుకు స్టేషన్ కు పిలిపించారని తన పరిధిలోని పోలీసుల్ని ప్రశ్నించలేని తానేటి వనిత హోంమంత్రా? ఇలాంటి మంత్రులు దళిత సమాజానికి, బీసీ సమాజానికి అవసరమా? ఇలాంటి చేతగాని చేవలేని మంత్రులు మరలా సిగ్గులేకుండా సామాజిక సాధికార బస్సుయాత్ర పేరు తో సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారని శ్రావణ్ కుమార్ మండిపడ్డారు.

### ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వ్యాఖ్యలపై దళిత మంత్రులు ఏం సమాధానం చెబుతారు?

మంత్రులు ఎవరూ నోరు తెరవకుండా భయపెడుతూ.. డీజీపీగా రాజేంద్రనాథ్ రెడ్డిని నియమించుకొని, సకల శాఖలపై పెత్తనాన్ని తన వర్గానికే చెందిన సజ్జలకు అప్పగించి, తన మాటే నెగ్గించుకుంటూ, దళిత..బీసీ..మైనారిటీ వర్గ మంత్రుల్ని జగన్‌రెడ్డి ఉత్సవ విగ్రహాలుగా మార్చాడు అనేది ఎవరూ కాదనలేని సత్యం. కనీస ఆత్మగౌరవం.. కనీస స్వాభిమానం లేని దళిత.. బీసీ..మైనారిటీ మంత్రులు తమవర్గాలను ఏం రక్షిస్తారు? ఈ ప్రభుత్వానికి మొదటి బాధితుడిని నేనే అని స్వయంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మనే అంటుంటే.. అతన్ని రక్షించేది ఎవరని శ్రావణ్‌కుమార్ ప్రశ్నించారు.

### నలుగురు సామంత రెడ్డి రాజుల కింద డమ్మీలుగా దళిత, బీసీ, మైనారిటీ మంత్రులు

రాష్ట్రాన్ని నాలుగు భాగాలుగా విడగొట్టి జగన్ రెడ్డి తన వర్గానికి అప్పగించాడు. రాయలసీమను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి.. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలను అయోధ్య రామిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, గోదావరి జిల్లాలను మిథున్‌రెడ్డికి.. ఉత్తరాంధ్ర ను వైవీ సుబ్బారెడ్డికి కట్టబెట్టి.. వారికి సజ్జలను బాస్‌గా నియమించి... జగన్‌రెడ్డి పాలన సాగిస్తున్నది నిజం కాదా? రెడ్లే సామంతరాజులు..రెడ్లే సలహా దారులు.. రాష్ట్రంలో రెడ్లే సర్వం అన్నది నిజం కాదా? ఇతర వర్గాలకు చెందిన వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల్ని డమ్మీలుగా మార్చి, వారిపై పెత్తనాన్ని కూడా సజ్జలకే అప్పగించింది నిజం కాదా? జగన్ రెడ్డికి..సజ్జలకు ఊడిగం చేస్తున్న దళిత.. బీసీ.. మైనారిటీ మంత్రులు ఏ ముఖం పెట్టుకొని సామాజిక సాధికార యాత్ర పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారో సమాధానం చెప్పాలి

నాలుగేళ్ల 8నెలల పాలనలో జగన్‌రెడ్డి ఒక్క దళితుడికి కూడా పైసా ఆర్థిక సహాయం చేసింది లేదు. ఎస్సీ కార్పొరేషన్‌ను మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి.. దళితులకు జగన్ తీవ్ర అన్యాయం చేశాడు. ఇప్పటికైనా దళిత.. బీసీ.. మైనారిటీ మంత్రులు కనీస ఆత్మగౌరవంతో వ్యవహరిస్తేనే తమతమ వర్గాలకు నిజమైన సాధికారత అనే వాస్తవం గ్రహించాలి. డబ్బులిచ్చి మనుషుల్ని తరలించి.. బస్సు యాత్ర పేరుతో ఉపన్యాసాలిస్తే సామాజిక సాధికారత సాధ్యం కాదు. సామాజిక సాధికార బస్సుయాత్ర జగన్ రెడ్డి కేవలం ఎన్నికలకోసం పెట్టాడనే వాస్తవాన్ని అన్నివర్గాలు గుర్తించాలని శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు.

# కప్పుపై కన్నేసి.. టాప్‌గేర్‌లో రోహిత్ సేన!

## వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్ నేడే



అహ్మదాబాద్: వన్డే వరల్డ్ కప్ గెలిచేందుకు భారత్ అడుగుదూరంలో నిలిచింది.అవతలివైపు ఉన్నది ఆస్ట్రేలియా! పక్కా ప్రొఫెషనల్ టీం! విజయం కోసం చివరికంటా పోరాడుతుంది. భారత్ ఇప్పటికి రెండు సార్లు వరల్డ్ కప్ గెలుచుకుంది. ఇప్పటికే ఐదు సార్లు జగజ్జేతగా నిలిచిన చరిత్ర ఆస్ట్రేలియా సొంతం. ఆస్ట్రేలియాను మినహాయిస్తే వెస్టిండీస్, భారత్ మాత్రమే రెండేసి సార్లు కప్ గెలుచుకున్నాయి. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే ఆస్ట్రేలియా తరువాత మూడుసార్లు కప్పు గెలుచుకున్న రెండో జట్టుగా నిలుస్తుంది. చివరిసారిగా సౌతాఫ్రికాలో జరిగిన 2003 వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాతో తలపడి భారత్ ఓటమి చవి చూసింది. ఏకంగా 125పరుగుల తేడాతో కప్పు చేజార్చుకుంది. ఆ ఓటమికి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకునే అవకాశం వచ్చిందని భారత్ అభిమానులు కసిగా ఎదురుచూస్తున్నారు. 2011లో భారత్, 2015లో ఆస్ట్రేలియా,2019లో ఇంగ్లాండ్..ఇలా గత మూడు వన్డే వరల్డ్ కప్ టోర్నీల్లోనూ ఆతిథ్య జట్లే కప్ గెలుచుకున్నాయి కాబట్టి ఈసారి భారత్ జగజ్జేతగా నిలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. భారత క్రీడాకారులకు బాగా పరిచయమైన పిచ్‌లు,వాతావరణం, అద్భుతమైన ఫాంలో ఉన్న క్రీడాకారులు, అభిమానుల మద్దతు.. ఇవన్నీ కలిసొచ్చే అంశాలే.భారత్ ఈసారి అద్భుత ఫాంలో ఉంది. ఓటమన్నదే లేకుండా దూసుకుపోతోంది.

కెప్టెన్ రోహిత్ శర్మ దూకుడుతో ఆడుతూ భారత్‌కు శుభారంభాన్ని ఇస్తున్నాడు. ఈ వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ మూడు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీతో ఏకంగా 550 పరుగులు చేశాడు. ఓపెనర్‌గా పవర్ ప్లేలో అద్భుతమైన స్ట్రోక్ ప్లేతో అదరగొడుతున్నాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీ భారత్‌కు మరో ప్రధాన బలం. మ్యాచుల్లో సందర్భానికి తగ్గట్టు బౌలర్లను రొటేట్ చేస్తూ విజయాలను అందిస్తున్నాడు.

మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ మొదటి రెండుమ్యాచ్‌లకు దూరమైనా తరువాత ఎనిమిది మ్యాచ్‌ల్లో నాలుగు హాఫ్ సెంచరీలతో సత్తా చాటాడు.

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ భీకరమైన ఫాంలో ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 10మ్యాచ్‌ల్లో 711 పరుగులు చేశాడు. ఒకే వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. మూడు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలతో మరో రికార్డు సృష్టించాడు. మొత్తం ఎనిమిది హాఫ్ సెంచరీలతో ఒకే వరల్డ్ కప్‌లో ఎక్కువ హాఫ్ సెంచరీలతో సచిన్ టెండూల్కర్ రికార్డును దాటేశాడు. అదే విధంగా వన్డేల్లో అత్యధిక సెంచరీల సచిన్ రికార్డు(49) ను కూడా ఆ వరల్డ్ కప్‌లోనే కోహ్లీ(50) అధిగమించాడు. ఈ టోర్నమెంట్‌లో మూడు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలతో కోహ్లీ సూపర్ ఫాంలో ఉన్నాడు.

ఇక శ్రేయస్ అయ్యర్ మూడు హాఫ్ సెంచరీలు, రెండు శతకాలతో జోరుమీదున్నాడు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మాన్ కేఎల్ రాహుల్ కూడా మంచి ఫాంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాతో తొలిమ్యాచ్‌లో రెండు పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన దశలో క్రీజులోకి వచ్చి కోహ్లీతో కలిసి నాలుగో వికెట్‌కి 165 భాగస్వామ్యంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. వ్యక్తిగతంగా 91 పరుగులు సాధించాడు. నెదర్లాండ్ మీద అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఇక కీపర్‌గా వికెట్ల వెనుక చురుకుగా ఉంటూ 15క్యాచ్‌లు పట్టడమే కాకుండా ఒక స్టంపింగ్ కూడా చేశాడు. అంతే కాకుండా డీఆర్ఎస్ సమీక్షల్లో కెప్టెన్‌కు చక్కటి సలహాలిస్తూ ఒకప్పటి మేటి కీపర్ ధోనీని మరిపిస్తున్నాడు.

బౌలింగ్ విషయానికి వస్తే ఈ వరల్డ్ కప్‌లో భారత బౌలింగ్‌కు షమీ పర్యాయపదంగా మారాడు. మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమై, ఐదో మ్యాచ్‌లో బరిలోకి దిగిన పేసర్ షమీ విశ్వరూపం చూపిస్తున్నాడు. ఆరు మ్యాచ్‌లో 23 వికెట్లు తీసి ప్రత్యర్థి జట్లను వణికిస్తున్నాడు. న్యూజిలాండ్‌తో తొలిమ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసిన షమీ, ఆ జట్టు పైనే సెమీ ఫైనల్లో ఏడు వికెట్లతో అదరగొట్టాడు. దీనికి తోడు జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్ కూడా కీలక సమయాల్లో వికెట్లు తీసి భారత్ విజయానికి బాటలు వేస్తున్నారు.

భారత్ ఎంత శత్రు దుర్భేద్యంగా ఉన్నప్పటికీ కొన్ని బలహీనతలు మాత్రం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. హార్దిక్ పాండ్యా గైర్హాజరీలో ప్రస్తుతం ఐదుగురు ప్రధాన బౌలర్లే అందుబాటులో ఉన్నారు. రోహిత్, కోహ్లీ, గిల్, సూర్యకుమార్ యాదవ్ వంటి పార్ట్‌టైం బౌలర్లకు నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో మాత్రమే బౌలింగ్ ప్రాక్టీస్‌కు అవకాశం లభించింది. దీంతో, ప్రధాన బౌలర్లలో ఎవరైనా భారీగా పరుగులు ఇచ్చుకుంటున్న పరిస్థితి వస్తే టీంను ఆదుకునేందుకు మరో ప్రత్యామ్నాయ బౌలర్ లేరని చెప్పకతప్పదు. ఓవైపు ఆస్ట్రేలియా బౌలింగ్ లైనప్ మంచి ఫాంలో ఉన్న నేపథ్యంలో భారత బ్యాట్స్‌మెన్ మరింత అప్రమత్తంగా ఉండకతప్పదు. టోర్నీ తొలి మ్యాచ్‌లో భారత్ ఒకానొక సందర్భంలో రెండు పరుగులకే మూడు వికెట్లు కోల్పోవాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితి ఫైనల్స్‌లో ప్రమాదకరంగా మారొచ్చు.

చెన్నైలో జరిగిన తొలి మ్యాచ్‌తో పోలిస్తే ఆస్ట్రేలియా ప్రస్తుతం మరింత కాన్ఫిడెంట్‌గా కనిపిస్తోంది. వరుసగా ఎనిమిది మ్యాచుల్లో గెలిచిన దూకుడుతో భారత్‌ను ఢీకొట్టబోతోంది. అందుకే, భారత్ అత్యంత జాగరూకతతో వ్యవహరించకతప్పదన్న కామెంట్ వినిపిస్తోంది.

### ప్రపంచకప్ ముగింపు వేడుకల్లో భారత వైమానిక దళం ప్రత్యేక ప్రదర్శన

భారత్, ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్‌కు అంతా సిద్ధమైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం ఈ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో సమవుజ్జీలైన భారత్, ఆస్ట్రేలియా మధ్య పోరు కావడంతో మ్యాచ్ చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. అయితే ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు ఐసీసీ ముగింపు వేడుకలను నిర్వహించనుంది. టోర్నీ ఆరంభానికి ముందు ఆరంభ వేడుకలు నిర్వహించకపోయినప్పటికీ ముగింపు వేడుకలు నిర్వహించడానికి బీసీసీఐ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ వేడుకల్లో భారత వైమానిక దళం విన్యాసాలు చేపట్టనుండడం గమనార్హం. మ్యాచ్ ప్రారంభానికి ముందు 10 నిమిషాలపాటు భారత వైమానిక దళం ఎయిర్ షోను నిర్వహించనుంది. 9 ఎయిర్ క్రాఫ్ట్‌ల బృందం గల సూర్యకిరణ్ ఏరోబాటిక్ టీమ్ ఈ వేడుకల్లో పాల్గొననుంది. మ్యాచ్ ప్రారంభానికి 10 నిమిషాల ముందే ఈ ఎయిర్ షో కార్యక్రమం ఉండనుంది. అయితే ఈ ఎయిర్‌షో కోసం బీసీసీఐ ఎటువంటి రుసుము కట్టాల్సిన అవసరం లేదు. కాకపోతే ఒక ముసాయిదా లేఖను రక్షణ మంత్రిత్వ శాఖకు సమర్పించాలి.ఎయిర్ షోలో పాల్గొనే విమానాలు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ కానున్నాయి.

### వన్డే ప్రపంచకప్‌లు గెలిచిన కెప్టెన్లకు సన్మానం

అంతకన్నా ముందు ఇప్పటివరకు జరిగిన వన్డే ప్రపంచకప్‌లు గెలిచిన కెప్టెన్లందరినీ ఘనంగా సన్మానించనున్నారు. ఇందుకోసం ఆయా కెప్టెన్లంతా ఫైనల్ మ్యాచ్ జరిగే నరేంద్ర మోదీ స్టేడియానికి రానున్నారు. వారందరినీ ఐసీసీ ఘనంగా సన్మానించనుంది. ఈ కార్యక్రమం మొదటి ఇన్నింగ్స్ ముగిశాక సాయంత్రం 5:30 గంటలకు 15 నిమిషాలపాటు జరగనుంది. అనంతరం కెప్టెన్లంతా తమ ప్రపంచకప్ విజయాన్ని ఉద్దేశించి మాట్లాడ నున్నారు. కాగా ఇప్పటివరకు 9 మంది కెప్టెన్లు ప్రపంచకప్ గెలిచారు. ముగింపు వేడుకల్లో భాగంగా దేశంలోనే నంబర్ వన్ సంగీత దర్శకుడైన ప్రీతమ్ ప్రదర్శన ఇవ్వనున్నారు. ఆయనతో పాటు అనేకమంది గాయకులు సంగీతాన్ని అలపించనున్నారు. ప్రీతమ్,జోనిత గాంధీ,అమిత్ మిశ్రా,నకాష్ అజీజ్, తుషార్ జోషి వంటి ప్రముఖ సింగర్లు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 500కు పైగా డ్యాన్సర్లు ప్రదర్శన ఇవ్వనున్నారు.వీరి ప్రదర్శన మొదటి ఇన్నింగ్స్ ముగిశాక ఉంటుంది. 90సెకన్లపాటు లైట్ల షో, లేజర్ షో ఉండనుంది. అలాగే మొదటి ఇన్నింగ్స్ డ్రింక్స్ బ్రేక్ సమయంలో, సెకండ్ ఇన్నింగ్స్ డ్రింక్స్ సమయంలోనూ పలువురుసెలబ్రెటీలు ప్రదర్శనలు ఇవ్వనున్నారు. మ్యాచ్ ముగిశాక గెలిచిన జట్టు వేడుకల్లో భాగంగా భారీ స్థాయిలో బాణాసంచా,టపాసులు కాల్చనున్నారు.

### 'మొతేరా' లెక్కలు ఇలా...

ప్రపంచంలోనే పెద్దదైన ఈక్రికెట్ స్టేడియంలో లక్షా 32వేల మంది ప్రేక్షకులు మ్యాచ్ చూసే అవకాశముంది. 1982లో సర్దార్ పటేల్ స్టేడియంగా 54వేల సీటింగ్ సామర్థ్యంతో ఇది ప్రారంభమైంది. మొతేరా స్టేడియంగానూ ప్రసిద్ధికెక్కింది. పాత స్టేడియం స్థానంలో కొత్త దాని నిర్మాణం 2015లో ప్రారంభించారు. ప్రపంచంలోనే అతి పెద్దదిగా మారిన ఈస్టేడియాన్ని నరేంద్ర మోదీ స్టేడియంగా పేరుమార్చి 2021లో పునఃప్రారంభించారు.ఈ మైదానంలో మొత్తం 11 పిచ్‌లున్నాయి. టెస్టు క్రికెట్లో సునీల్ గవాస్కర్ 10వేల పరుగుల మైలురాయిని చేరుకుంది ఇక్కడే. టెస్టుల్లో 432వ వికెట్‌తో అప్పుడు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కపిల్ దేవ్ రికార్డు సృష్టించింది కూడా ఇక్కడే. ఇక్కడ 1987, 1996 ప్రపంచకప్‌ల్లో ఒక్కో మ్యాచ్ జరిగింది. 2011 ప్రపంచకప్‌లో మూడు మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చింది. వన్డేల్లో 18 వేల పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా సచిన్ ఇక్కడే చరిత్ర సృష్టించాడు. టెస్టుల్లో సచిన్ తొలి డబుల్ సెంచరీని ఇక్కడే సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్లో 20 ఏళ్ల కెరీర్‌ను, 30 వేల పరుగులను ఇక్కడే పూర్తిచేసుకున్నాడు.

### అజేయంగా...

ఈ స్టేడియంలో ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో భారత ఇప్పటివరకూ ఓడిపోలేదు. 1987లో జింబాబ్వేపై 7 వికెట్ల తేడాతో గెలిచింది. 2011 ప్రపంచకప్ క్వార్టర్స్‌లో ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. ప్రస్తుత ప్రపంచకప్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. ఇప్పుడదే జోరు కొనసాగించి ఫైనల్లో

ఆస్ట్రేలియాను ఓడించాలనే భారత్ చూస్తోంది. ఇక్కడి పిచ్ బ్యాటింగ్, బౌలింగ్‌కు సమానంగా సహకరించే అవకాశముంది. నల్లమట్టి పిచ్‌పై ఫైనల్ జరిగే అవకాశముంది. ఈ టోర్నీలో జట్లు 400 పరుగులు చేసినా విజయంపై ధీమాగా ఉండలేని పరిస్థితి. కానీ ఈ ఫైనల్లో 315 పరుగుల స్కోరును కాపాడుకోవచ్చని స్థానిక క్యూరేటర్ చెబుతున్నారు. మరోవైపు స్పిన్ పిచ్ రూపొందిస్తున్నారని, ఫైనల్లో సిరాజ్ స్థానంలో అశ్విన్‌ను ఆడించే అవకాశముందనే ఊహాగానాలు కూడా

వినిపిస్తున్నాయి. అయితే మంచి బౌన్స్ లభించే ఇక్కడి పిచ్ సాధారణంగా పేసర్లకే ఎక్కువ అనుకూలమనే అభిప్రాయాలున్నాయి. ఈ నేపథ్యంలో జోరుమీదున్న మన పేస్ త్రయం మరోసారి చెలరేగి జట్టును విశ్వవిజేతగా నిలపాలని అభిమానులు కోరుకుంటున్నారు. 2011లో భారత్‌కు ప్రపంచ కప్ అందించిన ముంబైలోని వాంఖడే స్టేడియం సరసన నరేంద్ర మోదీ స్టేడియం చేరాలని కోట్లాది భారతీయులు ఆకాంక్షిస్తున్నారు.

39 ఏళ్ల (1984–2023) ఈ స్టేడియం చరిత్రలో ఇప్పటి వరకు 30 వన్డేలు జరిగాయి. ఇక్కడి పిచ్‌పై తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 243. ప్రస్తుతం 50 ఓవర్ల ఫార్మాట్‌లో భారీ స్కోర్లు నమోదవుతున్న తరుణంలో 243 రన్స్ తక్కువగానే కనిపిస్తుంది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 15సార్లు గెలిస్తే..చేజింగ్ చేసిన టీమ్ కూడా అన్నేసార్లు నెగ్గడం గమనార్హం. ఇక ఇక్కడ టాస్ గెలిచిన జట్టు మ్యాచ్ గెలిచే అవకాశం 56.67 శాతం. అంటే టాస్ నెగ్గే జట్టుకే విజయావకాశాలు అధికమన్నమాట.

ఈ స్టేడియంలో అత్యధిక స్కోరు 365/2. 2010లో భారత్‌పై సౌతాఫ్రికా నమోదు చేసింది. కలిస్, డివిలీర్స్ సెంచరీలతో చెలరేగారు. అత్యల్ప స్కోరు 85. 2006లో వెస్టిండీస్‌పై జింబాబ్వే చేసింది.

వ్యక్తిగత అత్యధిక స్కోరు 152 నాటౌట్. ఈ ప్రపంచ కప్ ప్రారంభ పోరులో ఇంగ్లండ్‌పై డెవాన్ కాన్వే సాధించాడు. అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 9-3-12-4. 2022లో భారతబౌలర్ ప్రసిద్ధ్‌కృష్ణ ఈ ఫీట్ చేశాడు.

అత్యధిక విజయవంతమైన లక్ష్య ఛేదన 325/5. 2002లో ఈ లక్ష్యాన్ని వెస్టిండీస్‌పై 47.6 ఓవర్లలో భారత్ ఛేదించింది. ఇక 1998లో భారత్‌పై196 పరుగుల అత్యల్ప లక్ష్యాన్ని కాపాడుకున్న జట్టు వెస్టిండీస్.

### జట్ల రికార్డు

భారత జట్టు ఇక్కడ మొత్తం 19 మ్యాచ్‌లు ఆడింది. 11 మ్యాచ్‌ల్లో గెలుపొంది ఎనిమిదింటిలో ఓడింది.


ఆరు మ్యాచ్‌లు ఆడిన ఆసీస్ నాలుగింటిలో గెలిచి రెండింటిలో పరాజయం చవిచూసింది. ఈ స్టేడియంలో రెండు జట్లు మూడు మ్యాచ్‌ల్లో పరస్పరం తలపడ్డాయి. భారత్ రెండు మ్యాచ్‌లలో విజయం సాధించగా, కంగారూలు ఒకటి గెలిచారు.

### ఈ వరల్డ్‌కప్‌లో ఇక్కడ పేసర్లదే పైచేయి..

ఈ వరల్డ్‌కప్‌లో ఇప్పటిదాకా అహ్మదాబాద్‌లో నాలుగు మ్యాచ్‌లు జరిగాయి. నాలుగింటిలో మూడుసార్లు చేజింగ్ చేసిన జట్లే గెలుపొందాయి. అలాగే నాలుగు మ్యాచ్‌ల్లో ఏ జట్టూ 300 రన్స్ చేయలేదు. మొత్తం 57 వికెట్లు నేలకూలాయి. ఇందులో 36 వికెట్లు పేసర్లకు, 21 వికెట్లు స్పిన్నర్లకు దక్కాయి. అంటే ఇక్కడ పేసర్లదే పైచేయన్నమాట. ఈ వేదికలో పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్, ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా విజయాలు సాధించాయి.

### ఆ నాలుగు మ్యాచ్‌ల స్కోర్లు..

1. ఇంగ్లండ్ 282/9 : న్యూజిలాండ్ 283/1
2. పాకిస్థాన్ 191 ఆలౌట్: భారత్ 192/3
3. ఆసీస్ 286 ఆలౌట్ : ఇంగ్లండ్ 253 ఆలౌట్
4. ఆఫ్ఘనిస్థాన్ 244 ఆలౌట్: దక్షిణాఫ్రికా 247/5



చైతన్యరథం

# ఇండియా ప్రపంచకప్ గెలిస్తే.. రూ.100 కోట్లు పంచుతా!

## ఆస్ట్రోటాక్ సీఈవో సంచలన ప్రకటన




క్రికెట్ అభిమానులు ఎంతో ఎదురుచూస్తున్న వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఆదివారం భారత్-ఆస్ట్రేలియా మధ్య జరగబోతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ తుది సమరం అంగరంగ వైభవంగా జరగనుంది. ఫైనల్‌లో టీమిండియా గెలవాలని అభిమానులు ప్రత్యేకంగా పూజలు చేయిస్తున్నారు. మరోవైపు టీమిండియా కచ్చితంగా విశ్వవిజేతగా నిలుస్తుందని విశ్వసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫైనల్‌కు కొన్నిగంటల ముందు ఆస్ట్రోటాక్ సీఈవో పునీత్ గుప్తా సంచలన ప్రకటన చేశారు. ఆస్ట్రేలియాతో జరిగే ప్రతిష్ఠాత్మక ఫైనల్ పోరులో భారత్ గెలవాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఒకవేళ ఫైనల్లో భారత్ గెలిస్తే తమ కంపెనీ వినియోగదారులకు రూ.100 కోట్లు పంపిణీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

కాగా 2011లో టీమిండియా ప్రపంచకప్ గెలిచిన సమయంలో తాను కాలేజీలో చదువుకుంటున్నానని.. తన జీవితంలో అత్యంత ఆనందక్షణాల్లో అదొకటి అని ఆస్ట్రోటాక్ సీఈవో పునీత్ గుప్తా అన్నారు. ఆ రోజు రాత్రంతా మ్యాచ్ గురించే మాట్లాడుకున్నామని.. మ్యాచ్‌లో మన జట్టు వ్యూహం గురించే చర్చించుకున్నామని ఆయన గుర్తుచేసుకున్నారు. మ్యాచ్ ముందు రోజు అయితే ఎవరు గెలుస్తారా అంటూ సరిగ్గా నిద్ర కూడా పోలేదన్నారు. అలాంటి ఆనందం మరోసారి దక్కాలని కోరుకుంటున్నానని పునీత్ పేర్కొన్నారు. అందుకే ఈసారి మన దేశం ప్రపంచకప్ గెలిస్తే ఆ ఆనందాన్ని తమ యూజర్లతో కలిసి పంచుకోవాలనే తాను రూ.100 కోట్లు పంపిణీ చేస్తానని ప్రకటించినట్లు పునీత్ వివరించారు. కాగా భారత్-ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ వీక్షించేందుకు దేశ ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. పలు కంపెనీలు పెద్ద తెరలు ఏర్పాటు చేసి ప్రజలు మ్యాచ్ వీక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నాయి.

# 2003 నుంచి 2023 వరకు..!




భారత్ ఆతిథ్యమిస్తున్న ఐసీసీ వరల్డ్ కప్-2023 ఆఖరి సమరానికి అంతా సిద్ధమైంది. 20 ఏళ్ల తర్వాత భారత్, ఆస్ట్రేలియా జట్లు వరల్డ్ కప్ ఫైనల్ పోరులో మరోసారి తలపడనుండటంతో ఈ రెండు దేశాల్లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల్లో దీనిపై ఆసక్తి పెరిగిపోయింది. ప్రపంచ కప్ చరిత్రలో ఇప్పటివరకు ఈ రెండు జట్లు ఇప్పటివరకు ఒక్కసారే ఫైనల్లో తలపడ్డాయి. 2003 ఫైనల్లో భారత్‌ను ఓడించి ఆస్ట్రేలియా ట్రోఫీని అందుకుంది. 2003 తర్వాత ఈ రెండు జట్లు వరల్డ్ కప్ ఫైనల్లో తలపడటం ఇదే తొలిసారి. నవంబర్ 19 ఆదివారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నరేంద్ర మోదీ స్టేడియంలో ఫైనల్ జరగనుంది. ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన 20 ఏళ్ల నాటి ఓటమికి బదులు తీర్చుకోవాలని టీమిండియా అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు.

ఈ నేపథ్యంలో 2003 టోర్నీకి, 2023 టోర్నీకి గల పోలికలు, ఆశ్చర్యం కలిగించే అంశాలు, 'సెంటిమెంట్స్', నాటికీ నేటికీ మారిన పరిస్థితులు, ఇతర విషయాలను చూద్దాం.

### వరుసగా 10 మ్యాచ్‌ల్లో గెలుపు

సింపుల్‌గా చెప్పాలంటే 2003 టోర్నీ అంతటా ఆస్ట్రేలియా, 2023 సిరీస్ మొత్తం టీమిండియా ఆధిపత్యం ప్రదర్శించాయి. అజేయంగా ఫైనల్‌కు చేరుకున్నాయి.

2003లో రికీ పాంటింగ్ నాయకత్వంలోని ఆస్ట్రేలియా జట్టు వరుసగా 10 మ్యాచ్‌ల్లో గెలుపొంది ఫైనల్‌కు చేరుకోగా, భారత్ 8 మ్యాచ్‌ల్లో గెలిచి తుదిపోరుకు అర్హత సాధించింది. లీగ్ దశలో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి పాలైంది. అప్పుడు భారత కెప్టెన్ సౌరవ్ గంగూలీ.

ఈసారి ఈ గణాంకాలు రివర్స్ అయ్యాయి. తాజా ఎడిషన్‌లో భారత్ వరుసగా పది మ్యాచ్‌ల్లో నెగ్గి ఓటమన్నదే లేకుండా టైటిల్ పోరుకు అర్హత సాధించింది. ఆస్ట్రేలియా 8 మ్యాచ్‌ల్లో గెలుపొందింది. లీగ్ దశలో చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో భారత్ చేతిలో ఓడింది.

ఈ వరల్డ్ కప్ తరహాలో భారత్ ఏ ఐసీసీ టోర్నీలోనూ ఆధిపత్యం ప్రదర్శించలేదు.

### అప్పుడు సచిన్, ఇప్పుడు విరాట్ కోహ్లీ

ఒకప్పుడు వరల్డ్ కప్‌లో సచిన్ తెందూల్కర్ పేరు మార్మోగితే, ఇప్పుడు విరాట్ కోహ్లీ ఆ స్థానాన్ని భర్తీ చేశాడు. 2003 వరల్డ్ కప్ టోర్నీలో సచిన్ ఓవరాల్‌గా 673 పరుగులు చేసి వరల్డ్ కప్ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచాడు. తాజాగా విరాట్ కోహ్లీ ఈ రికార్డును బద్దలు కొట్టాడు. న్యూజిలాండ్‌తో సెమీఫైనల్లో తన వ్యక్తిగత స్కోరు 80 పరుగుల వద్ద ఈ రికార్డును బ్రేక్ చేసిన కోహ్లీ ఒక వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా కొత్త చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 711 పరుగులు ఉన్నాయి. 10 ఇన్నింగ్స్‌లలో 101.57 సగటులో కోహ్లీ ఈ పరుగులు సాధించాడు. ఇంకా ఫైనల్ మ్యాచ్ ఆడాల్సి ఉన్నందున కోహ్లీ ఖాతాలో మరిన్ని పరుగులు చేరే అవకాశం ఉంది.

2003 వరల్డ్ కప్ కంటే ముందు ఆస్ట్రేలియా రెండు సార్లు వన్డే క్రికెట్‌లో విశ్వవిజేతగా నిలిచింది. 1987లో రిలయన్స్ వరల్డ్‌కప్, 1999లో ఐసీసీ వరల్డ్ కప్‌ను ఆస్ట్రేలియా గెలుచుకుంది. 2003లో మూడో టైటిల్‌ను దక్కించుకుంది. ఇలా చూస్తే, ఈ ఫైనల్లో గెలిస్తే భారత్ ఖాతాలో కూడా మూడో వన్డే వరల్డ్ కప్ చేరుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. 1983లో కపిల్ దేవ్ సారథ్యంలో భారత్ తొలిసారిగా వరల్డ్ చాంపియన్‌గా నిలిచింది. తర్వాత, 2011లో మహేంద్ర సింగ్ నాయకత్వంలో రెండోసారి ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్‌ను చేజిక్కించుకుంది. ఇప్పుడు రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా మూడో టైటిల్‌కు చేరువైంది. ప్రస్తుతం వరల్డ్ కప్‌లో టీమిండియా గణాంకాలు, విజయాల పరంపరతో పాటు, సొంత మైదానంలో ప్రేక్షకుల మద్దతు వీటన్నింటి కలయికతో భారత మూడో టైటిల్ కల నిజం అవుతుందేమో చూడాలి.

### ఆధిపత్యం మారింది

2003 వరల్డ్ కప్ జరిగి 20 ఏళ్లు గడిచాయి. ఈ 20 ఏళ్లలో భారత్, ఆస్ట్రేలియా జట్లలో చాలా మార్పు వచ్చింది. ఒకప్పుడు వరల్డ్ క్రికెట్‌లో కంగారూలు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించేవారు. ఈ వరల్డ్ కప్‌లో పాట్ కమిన్స్ నాయకత్వంలోని ఆస్ట్రేలియాతో పోలిస్తే రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు బలంగా కనిపిస్తోంది. ఈసారి వరల్డ్ కప్‌లో భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్ చేరి కొత్త తరహా ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. నవంబరు 15న జరిగిన సెమీఫైనల్లోనూ 2019 వరల్డ్ కప్ రన్నరప్ న్యూజిలాండ్‌ను టీమిండియా 70 పరుగుల తేడాతో ఓడించింది. రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికాను మూడు వికెట్ల తేడాతో ఓడించడానికి చెమటోడ్చాల్సి వచ్చింది. ఈ వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాను చూస్తే టాప్-5లో ఒక్క ఆస్ట్రేలియన్ కూడా లేదు. అదే సమయంలో భారత్ నుంచి ఇద్దరు ఆటగాళ్లు ఇందులో చోటు దక్కించుకున్నారు. విరాట్ కోహ్లీ టోర్నీలోనే అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్ కాగా, 550 పరుగులతో రోహిత్ శర్మ అయిదో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్ 528 పరుగులతో ఆరో స్థానంలో ఉన్నాడు. ఇక బౌలింగ్ విషయానికొస్తే మొహమ్మద్ షమీ 23 వికెట్లతో అగ్రస్థానంలో, 18 వికెట్లతో జస్ప్రీత్ బుమ్రా అయిదో స్థానంలో ఉన్నారు. ఆస్ట్రేలియా బౌలర్ ఆడమ్ జంపా 22 వికెట్లతో రెండో స్థానంలో నిలిచాడు.

### వరల్డ్ కప్-2023 సెమీస్ ముగిశాక టాప్-5 స్కోరర్లు

విరాట్ కోహ్లీ (భారత్): 711 పరుగులు
క్వింటన్ డికాక్ (దక్షిణాఫ్రికా): 594 పరుగులు
రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్): 578 పరుగులు
డరైల్ మిచెల్ (న్యూజిలాండ్): 552 పరుగులు
రోహిత్ శర్మ (భారత్): 550 పరుగులు

### వరల్డ్ కప్-2023 సెమీస్ ముగిశాక టాప్-5 బౌలర్లు

మొహమ్మద్ షమీ (భారత్): 23 వికెట్లు
ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా): 22 వికెట్లు
మధుషనక (శ్రీలంక): 21 వికెట్లు
కోట్జీ (దక్షిణాఫ్రికా): 20 వికెట్లు
బుమ్రా (భారత్): 18 వికెట్లు

### ఫైనల్స్‌లో ఎదురైన ఫలితం ఏమిటి?

ఆస్ట్రేలియా జట్టు ఇప్పటివరకు ఏడుసార్లు వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లు ఆడింది. అందులో అయిదుసార్లు విజేతగా నిలిచింది. అహ్మదాబాద్‌లో ఆదివారం జరిగే ఫైనల్ కంగారూలకు ఎనిమిదవది. ఏడు ఫైనల్స్‌లో ఆసీస్‌కు ఎదురైన ఫలితం..

1975లో లార్డ్స్‌లో వెస్టిండీస్ చేతిలో ఓటమి
1987లో ఈడెన్ గార్డెన్స్‌లో ఇంగ్లండ్‌పై గెలుపు
1996లో లాహోర్‌లో శ్రీలంక చేతిలో ఓటమి
1999లో లార్డ్స్‌లో పాకిస్తాన్‌పై గెలుపు
2003లో జోహన్నెస్‌బర్గ్‌లో భారత్‌పై గెలుపు
2007లో బ్రిడ్జ్‌టౌన్‌లో శ్రీలంకపై గెలుపు
2015లో మెల్‌బోర్న్‌లో న్యూజిలాండ్‌పై గెలుపు

భారత్ మూడుసార్లు ఫైనల్స్ ఆడి రెండుసార్లు చాంపియన్‌గా నిలిచింది. ఇది భారత్‌కు నాలుగో ఫైనల్. ఆయా ఫైనల్స్‌లో ఇండియాకు ఎదురైన ఫలితం..

1983లో లార్డ్స్‌లో వెస్టిండీస్‌పై గెలుపు
2003లో జోహన్నెస్‌బర్గ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి
2011లో ముంబయిలో శ్రీలంకపై గెలుపు

ప్రపంచ కప్ ఫైనల్ గెలిచిన జట్టుకు ట్రోఫీతోపాటు పెద్ద మొత్తంలో నగదు బహుమతి లభిస్తుంది.

2023 టోర్నీ విజేతకు 40 లక్షల అమెరికా డాలర్ల నగదు బహుమతి లభిస్తుంది. భారత కరెన్సీలో ఇది సుమారు 33 కోట్లు.

రన్నరప్‌గా నిలిచే జట్టుకు 20 లక్షల అమెరికా డాలర్లు అంటే రూ.16.5 కోట్లు బహుమతిగా ఇస్తారు. ఇక మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన అంటే సెమీఫైనల్స్‌లో ఓడిన జట్లకు (న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాలకు) రూ.6.66 కోట్ల చొప్పున ఇచ్చారు.

లీగ్ స్టేజ్‌తోనే ఇంటి ముఖం పట్టిన ఆరు జట్లకు రూ.83 లక్షల చొప్పున అందాయి.



# బీసీలు ఐకమత్యంగా ముందుకు సాగాలి

## 'బీసీలకు వైసీపీ ప్రభుత్వ నమ్మకద్రోహంపై ఐక్య పోరాటం'లో అఖిలపక్షాలతో రాజమహేంద్రవరంలో రౌండ్ టేబుల్ సమావేశం






రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో 'బిసిలకు వైసీపీ ప్రభుత్వ నమ్మకద్రోహంపై ఐక్య పోరాటం'లో భాగంగా కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిలపక్షాలతో రాజమహేంద్రవరం పార్లమెంట్ రౌండ్ టేబుల్ సమావేశం శనివారం నాడు రాజమహేంద్రవరం ఆనంద్ రీజెన్సీ పందిరి ఫంక్షన్ హాలులో నిర్వహించారు. తొలుత బిసి ఉద్యమ పితామహుడు జ్యోతిరావు ఫూలే, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహాలకు టిడిపి ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్‌రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... టిడిపి హయాంలో బిసిలు ఆత్మగౌరవంతో జీవించేలా నిధులు, అధికారాలు పొందామని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బిసి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళాయని ఆరోపించారు. స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లలో వైసీపీ ప్రభుత్వం కోత పెట్టిందని మండిపడ్డారు. వైసీపీ పాలకులు బిసి హక్కులను కాలరాస్తూ బిసి ఉపకులాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని ఆయన విమర్శించారు. బిసిలు ఐకమత్యంగా ముందుకు సాగాలని ఆయన కోరారు.

### బీహార్ మాదిరిగా దేవ్యాప్తంగా కులగణన జరగాలి : యనమల రామకృష్ణుడు

ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు కొన్ని ఆలోచనలు చేస్తుంటాయన్నారు. బిసిలు ఈ సమయంలో వారి అభిప్రాయాలు పార్టీల దృష్టికి తీసుకురావాలన్నారు. బిసిల సంక్షేమానికి టిడిపి మేనిఫెస్టోలో పెద్దపీట వేస్తామన్నారు. వివిధ కులాల బిసి నాయకులు అంతర్గత ఘర్షణలు పడకుండా సమిష్టిగా హక్కుల సాధనకు ముందడుగు వేయాలన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన అనేక పథకాలు ఇప్పుడు అమలు జరగడం లేదని, టిడిపి అధికారంలోకి వచ్చాక తిరిగి ఆ పథకాలన్నీ అమలు చేస్తామన్నారు. బిసిల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషిని ఆయన వివరించారు. రాజకీయం ఒక వ్యసనం అని, అయితే దానికి ఒక పవర్ ఉంటుందని చెప్పారు. ఆ పవర్ ప్రజలకు ఉపయోగపడేలా పని చేయాలని ఆయన సూచించారు. రాజకీయాలలో ధన ప్రభావం పెరిగిపోయిందన్నారు. జనాభాలో 60 శాతం బిసిలు ఆర్థికంగా పేదవారే కానీ జనాభాపరంగా పేదవారం కాదని అన్నారు. బీహార్ లో చూస్తే ఎస్సీ, ఎస్టీ, బిసిలు కలిపి 75 శాతం ఉన్నారని తెలిపారు. విద్యతోనే బిసిలు మెరుగైన జీవితం పొందవచ్చునని అన్నారు. రాజకీయంగా ఎదగకపోతే బిసిల అభ్యున్నతి సాధ్యం కాదన్నారు. ఆ రోజుల్లో ఎన్టీఆర్ ప్రభంజనంలో తామంతా రాజకీయంగా ఎదిగామని అన్నారు. బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు సాధించాలని అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్, నితీష్ కుమార్ వంటి వారు చట్ట సభల ద్వారానే ఒక శక్తిగా ఎదిగారన్నారు. టిడిపి మేనిఫెస్టోలో బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్ల అంశం చేరుస్తామన్నారు. ఇప్పుడు ఉద్యోగాలు లేక బిసిలు నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలోనూ బిసిల కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. టిడిపి హయాంలో బిసిలకు అందజేసిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయడం వల్ల బిసిలలో పేదరికం పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే అన్ని సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని ఆయన ప్రకటించారు. బీహార్ మాదిరిగా దేవ్యాప్తంగా కులగణన జరగాలని, దానికి చట్టబద్ధత కల్పించాలని యనమల డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జనగణన జరగాలని, ఆ లెక్కల ప్రకారం ఆయా కులాల సంక్షేమానికి నిధులు, రిజర్వేషన్లు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. అవసరమైతే ఇందుకోసం రాజ్యాంగ సవరణ జరగాలని యనమల డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 139 బిసి కులాలు ఉన్నాయని, అందరూ ఐక్యంగా ముందుకు వెళ్ళకపోతే ఉన్నత స్థానాలకు రాలేమన్నారు. పార్టీల నేతలకు కొన్ని పరిమితులు ఉంటాయని, కుల సంఘాల నేతలు పోరాటాలు చేస్తే వాటికి తాము సైతం అండగా ఉంటామని తెలిపారు.

### బిసిలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన ఎన్టీఆర్ చిరస్మరణీయులు : రెడ్డి సుబ్రహ్మణ్యం

ఒక వ్యక్తి సాధించలేని సమస్యలను సంఘాల ద్వారా పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. బిసిల అభ్యున్నతికి జ్యోతిరావు ఫూలే, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చేసిన కృషిని ఆయన వివరించారు. బిసిల ప్రగతి కోసం పోరాడడమే కాదు మహిళల విద్యాభివృద్ధికి తన సతీమణి సావిత్రిభాయి ఫూలే ద్వారా కృషి చేశారన్నారు. స్థానిక సంస్థలలో 24 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బిసిలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన ఎన్టీఆర్ చిరస్మరణీయులన్నారు. మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేసిన విపి సింగ్ ను కూడా ఆయన స్మరించారు. 56 కార్పొరేషన్లు ఇచ్చామని పదేపదే చెప్పే మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆ కార్పొరేషన్లకు 56 రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. అగ్రవర్ణ నేతల ముందు మోకరిల్లడం మినహా బిసి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ సాధించిందేమీ లేదన్నారు. చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు సత్తా ఉంటే జనాభా దామాషా ప్రకారం బిసి కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని ఆయన సవాల్ విసిరారు. చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వాలని, మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు వాటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కులగణన జరగాలని ఆయన కోరారు. బిసి ఈ దేశానికి ప్రధానిగా ఉన్నా బిసిలకు కేంద్రంలో ప్రత్యేక శాఖ లేకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. 75 వేల కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్ళించిందని ఆయన మండిపడ్డారు.

### టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి వస్తేనే బిసిలకు న్యాయం జరుగుతుంది : జనసేన నాయకులు అత్తిలి సత్యనారాయణ

జనసేన నాయకులు అత్తిలి సత్యనారాయణ మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారంలో ప్రాధాన్యత ఇచ్చిన ఆద్యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ సైతం బిసిలలో అనేక ఉపకులాలకు జనసేనలో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కాపు రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపి బిసిలను ఆకర్షించిన జగన్ ఆ తరువాత బిసిలను దగా చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో 70 మంది బిసిలను వైసీపీ నేతలు హత్య చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వస్తేనే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు.

### ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ల కోసం పోరాడాలి : సిపిఐ నాయకులు తాటిపాక మధు

జగన్ అధికారంలోకి వచ్చాక తూర్పుగోదావరి జిల్లాలో 23 సంక్షేమ హాస్టళ్లను ఎత్తివేశారని ఆరోపించారు. గోపాలపురం, రాజానగరం నియోజకవర్గాలలో ఎస్సీ, బిసిలకు కేటాయించిన అసైన్డ్ భూములను వైసీపీ నేతలు కబ్జా చేశారని విమర్శించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో ఒక్క బిసికి కూడా స్థానం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ఎత్తివేయడం వలన ఎస్సీ, ఎస్టీ, బిసిలు ఉపాధి కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ల కోసం పోరాడాలని ఆయన కోరారు.

తూర్పుకాపు సంక్షేమ సంఘం నాయకులు మజ్జి రాంబాబు మాట్లాడుతూ టిడిపి హయాంలో బిసిలకు అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు.

టిడిపి శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ గోదావరి జిల్లాలలో బిసిలలో శెట్టిబలిజలు అధిక సంఖ్యాకులు ఉన్నప్పటికీ రాజకీయంగా తగిన అవకాశాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ టిడిపి స్థాపించిన తర్వాత స్థానిక సంస్థలలో బిసిలకు 24 శాతం రిజర్వేషన్లు ఇస్తే చంద్రబాబు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని, జగన్ ప్రభుత్వం ఆ రిజర్వేషన్లలో కోత పెట్టిందని ఆరోపించారు.

వెలమ సంఘం అధ్యక్షులు కిలపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ పాలకులు బిసిలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. రాజమండ్రిలో బిసి నేతలు ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్ పై అక్రమ కేసుల గురించి ప్రస్తావించారు.

నూర్ భాషా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సుభాని మాట్లాడుతూ బిసిల సంక్షేమాన్ని వైసీపీ అటకెక్కించిందని విమర్శించారు. టిడిపి హయాంలో నూర్ భాషాల సంక్షేమానికి రూ.40 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షులు మురళీధర్ మాట్లాడుతూ బిసిలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా మరింత ఎదగాలన్నారు. ఇందు కోసం బిసిలకు జనాభా దామాషా ప్రాతిపదికన రావాల్సిన వాటా సాధించాలన్నారు. కులగణనతో ఇది సాధ్యమని, దేశ వ్యాప్తంగా కులగణన కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

రాజమండ్రి నగర టిడిపి ప్రధాన కార్యదర్శి, గౌడ సంఘం నాయకులు బుడ్డిగ రాధాకృష్ణ మాట్లాడుతూ... టిడిపి హయాంలో బిసిలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చెన్నాయుడు, రాజమండ్రి నగర టిడిపి అధ్యక్షునిగా రెడ్డి మణి, ప్రధాన కార్యదర్శిగా తాను పని చేస్తున్నామంటే టిడిపి బిసిలకు ఏ మేరకు ప్రాధాన్యత ఇస్తుందో స్పష్టమవుతుందన్నారు.

పద్మశాలి యువజన విభాగం పార్లమెంట్ అధ్యక్షులు పీరా ఆదిబాబు మాట్లాడుతూ బిసిలకు వచ్చే ఎన్నికలలో పెద్దపీట వేయాలని కోరారు.

రాష్ట్ర యాదవ సంఘం ఉపాధ్యక్షులు, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ బిసిలు ఈ రాష్ట్రంలో 58 శాతం ఉన్నారని చాటి చెప్పింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఇచ్చి గౌరవించింది ఎన్టీఆరేనని అన్నారు. ఒక పిచ్చోడికి అధికారమిచ్చి ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసుకున్నామని అన్నారు. జగన్మోహన రెడ్డికి ఇంకొక్క అవకాశం వస్తే ఈ రాష్ట్రంలో బిసి మనుగడ ఉండదని ఆయన చెప్పారు. బిసిలంతా సంఘటితమై టిడిపిని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. చంద్రబాబు, లోకేష్ బిసిలను గౌరవించే నేతలని ఆయన చెప్పారు. బిసిల జోలికొస్తే తాట తీస్తామని ఆయన వైసీపీని హెచ్చరించారు.

నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు దాస్యం ప్రసాద్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి ఏటా రూ.72 కోట్లు వెచ్చించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. టిడిపి పాలనలో ఆదరణ ద్వారా పనిముట్లు ఇచ్చారని చెప్పారు. జగన్మోహన రెడ్డి చేదోడు పథకం పెట్టి ఆదుకుంటామని హామీ ఇచ్చి ఒక్క నాయీబ్రాహ్మణుడిని కూడా ఆదుకోలేదని ఆయన విమర్శించారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక మాట్లాడుతూ బిసి అంటే బ్యాక్ వర్డ్ కేస్ట్ కాదని, బేక్ బోన్ కేస్ట్ అని చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ కూడా బిసియేనని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కెఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, రాజమండ్రి నగర టిడిపి అధ్యక్షులు రెడ్డి మణి, రాజానగరం టిడిపి ఇంఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, గోపాలపురం ఇన్ ఛార్జి మద్దిపాటి వెంకటరాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, రాష్ట్ర తెలుగుమహిళ ప్రధానకార్యదర్శి మజ్జి పద్మావతి, బిజెపి నాయకులు రుక్కు, రజక నాయకులు మల్లెల శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నక్కా దేవీవరప్రసాద్, పద్మశాలి సంఘం నాయకులు మత్సేటి ప్రసాద్, దాసరి సంఘ నాయకులు బొమ్మనబోయిన శ్రీను, వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు వేముల ప్రసాద్, బిసి సంక్షేమ సంఘం నాయకురాలు మజ్జి సత్యవేణి, గౌడ సంఘం నాయకులు బుడ్డిగ గోపాలకృష్ణ, గవర సామాజిక వర్గ నాయకులు మల్లల అప్పారావు, రాష్ట్ర శాలివాహన సంఘం ఉపాధ్యక్షులు దాలిపర్తి వేమన, సూర్యబలిజ సంఘం నాయకురాలు మద్దుల అనూరాజేశ్వరి, అగ్నికుల క్షత్రియ పార్లమెంట్ కన్వీనర్ వెలమల దుర్గాప్రసాద్, పెరిక సంఘం నాయకులు పెద్ది మాధవరావు, గాండ్ల తెలుకుల సంఘం నాయకులు మురపాక వీరభద్రరావు, యాత సంఘం నాయకులు గుత్తుత్తు పాండురంగ, బిసి ఐక్యఫ్రంట్ నాయకులు కూరగంటి సతీష్, బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు కాలెపు సత్యసాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

### జగన్ రెడ్డిని ఈ రాష్టం నుండి తరిమికొట్టే వరకూ బిసిలు ఐక్యంగా పోరాడాలి : బుద్ధా వెంకన్న

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న మాట్లాడుతూ... జగన్మోహన రెడ్డి అవినీతి మీద కేసు వేసి సిబిఐ దర్యాప్తు చేసేలా కృషి చేసిన యర్రంనాయుడు కుమార్తె ఆదిరెడ్డి భవానీ, అల్లుడు శ్రీని వాస్‌లను ఆ కక్షతోనే జగన్ వేధిస్తున్నాడని మండిపడ్డారు. బిసి నేత వెంకట సుబ్బయ్యను హత్య చేసి ఆయన క్వారీలను స్వాధీనం చేసుకుని వైఎస్ రాజారెడ్డి ఆర్థికంగా ఎదిగాడని, జగన్‌రెడ్డి కూడా అదే కోవలో బిసిలను తొక్కుతూ పైకి ఎదుగుతున్నాడని ఆయన విమర్శించారు. నా ఎస్సీలు.. నా బిసిలు అంటూ ఆ వర్గాలనే అణగదొక్కుతున్నాడని జగన్మోహన రెడ్డిపై ఆయన మండిపడ్డారు. టిడిపి బిసిలకు పెద్దపీట వేస్తుందనడానికి యనమల రామకృష్ణుడే ఉదాహరణ అన్నారు. యనమల బిసిల పక్షపాతి అన్నారు. 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో చిన్న అవినీతి మరక కూడా అంటకుండా పని చేసిన నేత యనమల అని కొనియాడారు. బిసిలు ఉపకులాల వారీగా విడిపో కుండా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనే నాలుగు స్థంభాలపై జగన్ పాలన సాగుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు హయాంలో బిసిలకు కీలక బాధ్యతలు ఇచ్చి ప్రభుత్వాన్ని నడిపించారని అన్నారు. చంద్రబాబు సంపద సృష్టించి ప్రభుత్వాన్ని నడిపితే జగన్మోహన్‌రెడ్డి ఆ సంపద దోచుకుని పాలన చేస్తున్నాడని అన్నారు. జగన్ పాలనలో దొంగలకు కూడా పని లేదని, ఎందుకంటే వైసీపీ వాళ్ళే దొంగతనాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆదిరెడ్డి కుటుంబానికి బిసిలు అండగా నిలవాలని కోరారు. జగన్‌రెడ్డిని ఈ రాష్ట్రం నుండి తరిమికొట్టే వరకూ బిసిలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి- జనసేన కూటమి అధికారంలోకి వచ్చేందుకు బిసిలు కృషి చేయాలని ఆయన కోరారు.

# రికార్డు స్థాయిలో ఎన్టీఆర్ స్మారక నాణెం అమ్మకాలు

**రెండున్నర నెలల్లోనే 25000 నాణెలు అమ్ముడు పోవడం దేశంలోనే సరికొత్త రికార్డు**

**మింట్ ఛీఫ్ జనరల్ మేనేజర్ వి.ఎన్.ఆర్ నాయుడు వెల్లడి**

**అన్నగారి స్మారక నాణెం ప్రథమ శ్రేణిలో ఉండటం మాకు గర్వకారణంగా ఉంది : టి.డి జనార్థన్**



హైదరాబాద్ మింట్‌లో తయారైన తొలి స్మారక నాణెం ఎన్టీఆర్ నాణెం రెండున్నర నెలల్లోనే 25,000 అమ్ముడు పోవడం దేశంలోనే సరికొత్త రికార్డు అని మింట్ చీఫ్ జనరల్ మేనేజర్ వి.ఎన్.ఆర్. నాయుడు తెలిపారు. శనివారం ఎన్టీఆర్ సెంటినరి కమిటీ చైర్మన్ టి.డి జనార్ధన్ ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ మింట్ అధికారులు వి.ఎన్.ఆర్ నాయుడు, శ్రీనివాస్ గండపనేడు, తానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ... దేశంలో స్మారక నాణేల విడుదల 1964 నుంచి ప్రారంభమైందని, మొదట జవహర్ లాల్ నెహ్రూ, ఆ తరువాత మహాత్మా గాంధీ లాంటి మహనీయుల నాణేలను కేంద్రం విడుదల చేయడం జరిగిందని, అయితే ఇప్పటి వరకు స్మారక నాణేలలో 12,000 నాణేలు రికార్డు అని , ఆ రికార్డును ఎన్.టి.ఆర్ స్మారక నాణెం బ్రేక్ చేసిందని, ఆగష్టు 28న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నాణేన్ని ఢిల్లీలో విడుదల చేశారని ఆగష్టు 29 నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చామని తెలిపారు. కేవలం రెండున్నర నెలల్లోనే 25,000 స్మారక నాణేలను విక్రయించడం జరిగిందని చెప్పారు.

కమిటీ చైర్మన్ టి.డి జనార్ధన్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేరుతో ఏ కార్యక్రమం మొదలు పెట్టిన నిర్విఘ్నంగా జరుగుతుందని చెప్పారు. అన్నగారి శతాబ్ది సంవత్సరంలో మా కమిటీ, ఎన్టీఆర్ శాసన సభ ప్రసంగాలు, ఎన్టీఆర్ చారిత్రిక ప్రసంగాలు, శకపురుషుడు ప్రత్యేక సంచికను వెలువరించామన్నారు. విజయవాడ, హైదరాబాద్‌లో రెండు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి అన్న గారికి ఘనమైన నివాళి అర్పించారు. ఇప్పుడు ఎన్టీఆర్ స్మారక నాణెం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయని... తెలిసి ఎంతో సంతోషిస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఇప్పటి వరకు 200 నాణేలను విడుదల చెయ్యగా, అందులో అన్నగారి స్మారక నాణెం ప్రథమ శ్రేణిలో ఉండటం మాకు గర్వకారణంగా ఉందన్నారు. ఇది గిన్నెస్ రికార్డు సృష్టించాలని మేము కోరుకుంటున్నామని జనార్ధన్ చెప్పారు.

శ్రీనివాస్ గుండపనేడు మాట్లాడుతూ... ఎన్టీఆర్ అంటే మాకు ఎంతో అభిమానం, కేంద్రం వారి స్మారక నాణెం విడుదల చెయ్యాలని సంకల్పించిందని మాకు సమాచారం రాగానే హైదరాబాద్ మింట్ లో పనిచేసే మాకు ఎంతో సంతోషం కలిగిందన్నారు. ఎందుకంటే ఇది హైదరాబాద్ లో తాయారు కాబోతున్న తొలినాణెం, మా చీఫ్ జనరల్ మేనేజర్ నాయుడు పర్యవేక్షణలో అనేక నమూనాలను చేసి అత్యుత్తమ డిజైన్‌ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇది అందరికీ నచ్చడం మాకు ఎంతో సంతృప్తిని కలిగించిందని చెప్పారు.

మింట్ అధికారి తానాజీ మాట్లాడుతూ... నేను తెలుగు వాడిని కాదు, అయినా ఎన్టీఆర్ గురించి విన్నాను. వారి స్మారక నాణెం హైదరాబాద్ మింట్ నుంచి వస్తున్నదంటే ఎంతో మంది దృష్టి మాపై ఉంటుందని భావించి ఎలాంటి విమర్శలు, అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. మా కృషి ఫలించిందని ఇటువంటి చర్యలు తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కంఠంనేని రవి శంకర్, భగీరథ, విక్రమ్ పూల, దొప్పలపూడి రామ్మోమోహన్, మండవ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు నగర అభివృద్ధిపై ఎమ్మెల్యే అనిల్‌ను..**

## ఇంటి పన్నుల పెంపుపై సీఎంని ప్రశ్నించాలి: కోటంరెడ్డి

**ఇంటి పన్నులు తగ్గించకపోతే ఉద్యమాలతోనే ప్రభుత్వానికి కళ్ళు తెరిపిస్తాం: టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగర అభివృద్ధిపై ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌కు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సవాల్ విసిరారు. అనిల్‌కి దమ్ముంటే ఇంటి పన్నులు పెంపుపై సీఎంని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం శ్రీనివాసులురెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పైసా పన్ను పెంచకుండా నెల్లూరు నగరాన్ని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.. నెల్లూరులో వైసీపీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 100 శాతం ఇంటి పన్నులు పెంచారాని మండిపడ్డారు. వైసీపీ చేసింది అభివృద్ధి కాదని.. దోపిడీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి పన్ను దగ్గర నుంచి కరెంట్ బిల్, ఆర్టీసీ చార్జీలు దాకా పెద్ద ఎత్తున వైసీపీ దోపిడీ చేసిందన్నారు. ప్రజల రక్తాన్ని వైసీపీ ప్రభుత్వం పీల్చుకుంటుందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పెంచిన ఇంటి పనులు చెల్లించకపోతే ప్రజలతో కలిసి మహా ఉద్యమానికి శ్రీకారం చుడతమని కోటంరెడ్డి హెచ్చరించారు. పాల్గొనవారు మాజీ కార్పొరేటర్ ఉచ్చి భూవానేవార్ ప్రసాద్, పిట్టి సత్యానాగేవార్ రావు, ప్రశాంత్, జహీర్, కోకు మహేంద్ర రెడ్డి, పసుపులేటి మల్లికార్జున్, తల్లూరి శశి కుమార్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ దోపిడీ పాలనకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి

**- బీకే పార్థసారథి**

సత్యసాయి జిల్లా చైతన్యరథం: రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలను దోచుకోవటమే పనిగా పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి గారు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమందేపల్లి మండలం బ్రాహ్మసముద్రం గ్రామ పంచాయతీ బ్రహ్మసముద్రం, మేకలపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా పార్థసారథి గారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిత్యావసర ధరలను, ఇసుక, సిమెంట్, బస్సు చార్జీలు, విద్యుత్ చార్జీలను పెంచి దోపిడీ పాలన కొనసాగిస్తూ తన ఖజానా నింపుకుంటున్నాడని, జగన్ అరాచక పాలనలో ప్రజలంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా , వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గోన్నారు.

## వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి: కోండ్రు

**రాజాం రోడ్ల దుస్థితిపై వినూత్న రీతిలో నిరసన**




రాజాం చైతన్యరథం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్ ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం తెలుగు దేశంపార్టీ కార్యాలయం నుండి డోలపేట జంక్షన్ వరకు టీడీపీ – జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టి రోడ్డుకు మధ్యలో ఏర్పడిన భారీ గుంతలలో పడవలు వదిలి రోడ్ల దుస్థితిపై వినూత్న రీతిలో నిరసన తెలిపారు.అనంతరం కోండ్రు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దయనీయ స్థితిలో గోతులు గుమ్ములతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.అత్యవసర పరిస్థితిలో ఎక్కడ యినా ఎలాంటి ప్రమాదం జరిగితే 108 వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇలాంటి దుర్భరమైన పరిస్థితి రాష్ట్రంలో దాపరించిందన్నారు. తెదేపా ప్రభుత్వంలో వేసిన రోడ్లపైనే వైసీపీ నేతలు రోడ్లపైనే తిరుగుతున్నారన్నారు.రాజాం నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ లు కనీసం ఒక్క ఇటుకను కూడా వేయలేని పరిస్థితి.కనీసం రోడ్ల మరమ్మత్తులు చెయ్యలేని ఈ వైసీపీ నేతలు మంత్రులు సామాజిక సాధికారిక బస్సు యాత్ర చెయ్యడం తో ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు.రాజాం నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే ఎంపీ చేసిన అభివృద్ధి సంక్షేమం ను భహిరంగ చర్చకు రండి అని కోండ్రు సవాల్ విసిరారు. ఏపి చరిత్రలో ఏనాడూ రాని కరువు వచ్చింది.

రాష్ట్రంలో రోడ్లు సదుపాయంలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయి. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర సరుకుల ధరలు, ఇసుకలో అక్రమాలు చేస్తూ పరిపాలన సాగిస్తున్నారు.రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంక్షేమాన్ని ఇవ్వడం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దమనకాండ సాగుతోంది. చెప్పడానికి వీలులేని విధంగా పరిస్థితుల్లో దాడులు చేస్తున్నారు.

రాష్ట్రంలో ప్రశ్నిస్తున్న టీడీపీ–జనసేన నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడతున్నారన్నారు. టీడీపీ– జనసేన శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులపై త్వరలో న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక యువత నిర్వీర్యమైంది. నాలుగున్నరేళ్లుగా ఉద్యోగాలు లేక, నోటిఫికేషన్లు లేక యువత అల్లాడిపోతోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం జనసేన పార్టీ నాయకులు ఎన్ని రాజు. ఉర్లాపు పోలిరాజు,రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాశరావు,కిమిడి అశోక్ కుమార్,గురవాన నారాయణ రావు, టంకాల కన్నం నాయుడు, దూబ ధర్మారావు,సాసపు రమేష్,మంతిన ఉషారాణి,గణపతి, బెజ్జి పురపు రవి,క్రిష్ణ మూర్తి,మరిపి జగన్ మోహన్, ముగడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే**

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



హనుమాన్ జంక్షన్ చైతన్యరథం: రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" మినీ మ్యానిఫెస్టోను ప్రకటించారని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యూనిట్ ఇంచార్జి, మూల్పూరి సాయి కళ్యాణి అన్నారు. కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామ పంచాయితీలో 206వ వార్డు ప్రాంతంలో "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటికి మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా, మహిళలకు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, బీసీలకు రక్షణ చట్టం, నిరుద్యోగ భృతి, ఇంటింటికి సురక్షిత మంచినీరు, పేదలను సంపన్నులను చేసే పూర్ టు రిచ్, తదితర పథకాల వివరాలను స్థానికులకు సాయి కళ్యాణి వివరించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేతగాని పరిపాలనను, వివిధ వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులు, చంద్రబాబుపై అక్రమ కేసులను స్థానికులకు సాయి కళ్యాణి వివరించారు.

# సామాజిక, సాధికార యాత్ర కాదు, సామాజిక సంహార యాత్ర!

వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు వెళ్లిందని ఒక సామెత వుంది.జగన్ రెడ్డి చేయించే సామాజిక, సాధికార యాత్ర కూడా అటు వంటిదే. సామాజిక యాత్రను దగాకోరు యాత్రగా, ఒక ఆపద మొక్కుల యాత్రగా పరిగణించాలసిందే. నేతిబీరలో నెయ్యి వుండేది ఎంత నిజమో, జగన్ పార్టీలో, ప్రభుత్వంలో సామాజిక న్యాయం వుండేది కూడా అంతే నిజం. జగన్ మారీచుణ్ణి మించిన మాయావి తనంతో, చావు తెలివి తేటలతో సామాజిక యాత్రతో ఏమార్చడానికి పూనుకొన్నారు. పార్టీలో కానీ, ప్రభుత్వంలో కానీ బడుగు , బలహీన వర్గాలను అట్టడుగు స్థానంలో, సొంత సామాజికవర్గం వారిని మాత్రం అత్యంత కీలక స్థానాల్లో వుంచుతారని,ఆ పార్టీలో, ప్రభుత్వంలోజరుగుతున్న పరిణామాలు చూస్తే అర్థం అవుతుంది అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలు అంటూ బులిపించడం బూటకమే కాదు, జగన్నాటకం. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ వర్ణించడం చూసిన వారికి జగన్ రెడ్డికి వారిపై ఎంత ప్రేమ వుందో అను కొంటారు. కానీ అది ఒక పక్క మాత్రమే, మరో పక్క ఆయనలో వున్నఅసలైన అంతర్ముకుడుని చాలా మంది చూసి వుండరు. జగన్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు తప్ప ఇతర సామాజిక వర్గ మంత్రులకు,ఎమ్మెల్యేలకు వీసమంత విలువ ఇవ్వరని ఆ సామాజిక వర్గాల వారు వాపోతుంటారు. ఆయా వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కిన జగన్‌రెడ్డి కొద్ది మందికి మంత్రి పదవులిచ్చి ఆయా వర్గాల అందరికి సామాజిక న్యాయం చేసినట్లు, వారిని ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకొవడం వారిని మోసం చెయ్యడమే.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను వంచించిన జగన్ రెడ్డి నేడు అసలైన దళితోద్ధరణ నాయకుడిని అంటే జనం నమ్మటానికి సిద్ధంగా లేరు. నాలుగున్నరేళ్లుగా ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీల పై దమన కాండ సాగించి నేడు అధికారం పోతుందని ఆయా వర్గాలకు దగ్గర అయ్యేందుకు వారిని ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకోవడానికి రోడ్డున పడ్డారు. ఆయా వర్గాలకు జగన్ చేసిన ద్రోహం, పాపం సాధికార బస్సు యాత్రతో తొలగిపోయి వారు తమను ఆదరిస్తారని వెర్రి భ్రమల్లో వున్నారు జగన్‌రెడ్డి. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు 4 కోట్ల మంది ఉంటే, ఎవరికో పది మందికి మంత్రిపదవులు ఇచ్చి, ఆయా వర్గాలను ఆదుకున్నానని ముఖ్యమంత్రి డప్పు కొట్టుకోవడం సిగ్గుచేటు.

పదవులన్ని ఒకే సామాజిక వర్గానికే ప్రధాన పదవులు ఇవ్వడమే మీరు చెప్పే సామాజిక సాధికారతనా? ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆర్థిక మంత్రి, డిజిపి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, టిడిడి చైర్మన్, అదనపు అడ్వకెట్ జనరల్, సియం అదనపు కార్యదర్శి, సియం ఓఎస్డీ, పార్లమెంటరీ నాయకుడు, లోక్ సభ నాయకుడు, ఇలా చెప్పుకొంటూ పొతే ఎన్నో ముఖ్యమైన 215 పదవులన్నీ ఒకే సామాజిక వర్గానికి కట్టబెట్టి,బడుగు బలహీవర్గాలకు పనికి మాలిన,పస లేని పదవులు ఇచ్చి వారిని బానిసలను చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయ సాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి,పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వంటి వారే ప్రభుత్వంలో పెత్తనం చెలాయిస్తున్నారు. మంత్రుల విధుల్లో జోక్యం చేసుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులను బానిసలుగా, భజంత్రీలుగా మార్చారు.సామాజిక వర్గాలకు ద్రోహం చేసిన జగన్ రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్ర చెయ్యడం ఏమిటని సామాజిక వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. సామాజి న్యాయం పాటించి పదవులు ఇచ్చానని గొప్పలు చెప్పుకొవడానికి,అబద్ధాలతో మరో సారి నయవంచన చెయ్యడానికి బస్సుల్లో బయలుదేరారు జగన్ గ్యాంగ్. ప్రభుత్వ అవినీతి. అక్రమాలు, బయటికి రాకుండా నామినేట్ పదవులు.ఉన్నత ఉద్యోగాల్లోను వారికే అవకాశం ఇచ్చారు. ముఖ్యమంత్రి అన్నవిషయం మర్చిపోయి ఒక కులానికే ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు. కీలక పదవులు ఇచ్చి రెడ్డి వారినే దొడ్డ వారీగా నియామకాలు చేసిన జగన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల వారికి నాలుగు పదవులు ఇచ్చి సామాజిక సాధికార బస్సు యాత్ర చేయ్యడం సిగ్గు చేటు. అది సామాజిక సాధికార బస్సు యాత్ర కాదు. జగన్ రెడ్డి సొంత సామాజిక యాత్ర అని పేరు కొంటె బాగుంటుంది. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు ఉండాల్సిన 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి పరిమితం చేసి వేలమంది బీసీలకు రాజకీయ అవకాశాలు లేకుండా చేయ్యడం సామాజిక సాధికారతనా?. వారికి రిజర్వేషన్లు తగ్గించడం వల్ల 140 వెనుక బడిన కులాలకు అన్యాయం చెయ్యడం,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్‌ప్లాన్ నిధులు రూ.1.14లక్షల కోట్లు జగన్ దారి మళ్లించి దోచడం సాధికారతనా? ఈ వర్గాలకు ఉన్నత విద్య, విదేశీ విద్య అందకుండా చేయ్యడం, ప్రభుత్వ కార్యక్రమాలకు డ్వాక్రా మహిళలను తరలిస్తున్న ప్రభుత్వం వారి ఖర్చును వారితోనే పెట్టించడం, మహిళా సంఘాలను నిర్వీర్యం చేయ్యడం సామాజిక, సాధికారతనా? ఎస్సీ, ఎస్టీలకు అమలులో వున్న 27 పథకాలను రద్దుచేసి ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించి సామాజిక న్యాయం చేశామని చెయ్యడం సాధికారతనా? జగన్‌రెడ్డి ప్రోద్భలంతోనే బడుగు బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నాయి. దళితుల పై జరుగుతున్న దాడులను ఎన్నడూ జగన్‌రెడ్డి ఖండించి ఎరుగని, వారిపై జరుగుతున్న దాడులు ఆపాలని చెప్పలేని జగన్ రెడ్డికి నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ రాగాలు తీసే అర్హత వున్నదా? వైసిపి పెత్తందార్ల దౌర్జన్యకాండకు రాష్ట్రంలో రోజుకొక దళితుడు బలైపోతున్నారు. తూర్పుగోదావరి జిల్లా దొమ్మేరు గ్రామంలో అధికార పార్టీ ఆధిపత్య సామాజిక తరగతుల ముఠా ఘర్షణలకు మరో అమా యక దళిత యువకుడు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. అధికార పార్టీ స్థానిక పెత్తందారీ నేతలు, పోలీసులు వేధింపులే యువకుడి ఆత్మహత్య కు దారితీశాయని స్పష్టం అయింది. పోలీసులు వేధిస్తున్నారని మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోకపోవడం వల్లే ఈ దారుణం జరిగిందని బాధితుని కుటుంబ సభ్యులు వాపోయ్యారు. శాంతిభద్రతలు పర్యవేక్షించాల్సిన రాష్ట్ర హొంమంత్రి ఇలాకా లోనే దళితుల పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటే ఇక రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో వైసిపి నాయకుల దౌర్జన్యాలకు బలైపోతున్న అణగారిన వర్గాల అరణ్య రోదనలకు దిక్కు ఎవరో నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ రాగాలు తీసుస్తున్న జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. నయవంచక విధానాల మాటున అనంతబాబు కారు డ్రైవర్ తరహాలో అణగారిన జనం అనునిత్యం అధికార పార్టీ నాయకుల అకృత్యాలకు, అమానవీయ దాడులకు బలైపోతూనేవున్నారు. అణగారిన వర్గానికి చెందిన నేతల్లో ఒకరిద్దరికి పదవులు ఎరవేసి నిరుపేదలను మొత్తంగా వంచించడం సాధికార యాత్రనా? నా ఎస్సీ, నా ఎస్టీ. అని తన ప్రసంగాలతో బులిపిస్తున్న జగన్ రెడ్డి దళిత కారుడ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసి బెయిల్‌పై ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబును మాత్రం తన భుజాల మీద మోయ్యడం సామాజిక, సాధికార యాత్రనా?.నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ మాటల్లో ప్రేమ కురిపిస్తే సరిపోదు జగన్ రెడ్డి ఆచరణలోనూ ఆదరాభిమానాలు చూపించాలి. అడుగడుగునా పోలీసు పహారాలో పరదాలు మాటున జనంలోకి వస్తున్న జగన్ రెడ్డి సమస్యలపై గళమెత్తినవారిని మాత్రం అక్రమ కేసులతో అణిచేస్తూ, వేధింపులకు గురిచేస్తూ పెత్తందారీ పోకడలతో పాలన సాగిస్తానంటే సాధ్యం కాదు. అణగారిన వర్గాలపై ఓట్లకోసం ఉత్తిత్తి ప్రేమ చూపిస్తూ అనునిత్యం అధికార పార్టీ నాయకుల అకృత్యాలకు బలైపోతున్న అణగారిన వర్గాలకు ఆర్థిక సాయం చేసి చేతులు దులిపేసుకోవాలని చూడటం సామాజిక న్యాయమా జగన్ రెడ్డి అని ఆయా వర్గాలు ప్రశ్నిస్తున్నారు.జగన్ రెడ్డి చేయిస్తున్నది సామాజిక,సాధికార యాత్ర కాదు, సామాజిక సంహార యాత్ర అని వారే అంటున్నారు.

నాడు-నేడు పేరుతో రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేసి బీసీ యువతను అటు విద్యకు, ఇటు ఉపాధికి దూరం చేసారు. ఇసుక పాలసీ రద్దు చేసి 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడవేసారు. రాష్ట్రంలో ఉన్న యూనివర్శిటీల్లో దాదాపు 10 యూనివర్శిటీలకు వైస్ ఛాన్స్ ర్లుగా జగన్ సామాజిక వర్గం వారినే నియమించుకొన్నారు. బీసీలు విశ్విద్యాలయాలకు వైస్‌ఛాన్స్‌లర్లుగా పనికిరారా? జగన్ నియమించుకొన్న ప్రభుత్వ సలహాదారులను తన సామాజిక వర్గం వారినే నియమించుకున్నారు. సలహాదారుగా బీసీలు మీకు పనికి రారా? తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో టీటీడీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వగా. టీటీడీ బోర్డ్ మొత్తాన్ని తన సామాజిక వర్గంతో నింపారు. ప్రభుత్వ న్యాయవాదులు సహా, రాష్ట్రంలోని అన్ని కీలక నామినేటెడ్ పదవుల్లో తెలుగుదేశం ప్రభుత్వం బీసీలను నియమిస్తే ఇప్పుడు మొత్తం రెడ్లతో నింపారు. టీడీపీ హయాంలో యూనివర్శిటీ వీసీలుగా బీసీలను నియమిస్తే జగన్ రెడ్డి వచ్చాక వారందరినీ బెదిరించి, రాజీనామాలు చేయించి సొంతవారిని నియమించుకొన్నారు. ఈ విధంగా బీసీలపై ఉక్కు పాదం మోపుతూ, వారి హక్కులు కాలరాస్తున్నది జగన్ ప్రభుత్వం. కావునా నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీలు అంటూ బులిపిస్తున్న దుష్టుల పక్షాన, దుర్మార్గుల పక్షాన నిలబడొద్దు. మీ ఆలోచనల్ని, మీ అనుభూతుల్ని శాసించే హక్కు ఎవరికీ లేదు. అణగారిన వర్గాలు ఏకమవాల్సిన సమయం ఆసన్నమైనది. సామాజిక సాధికార యాత్ర పేరిట మూడు ప్రాంతా ల్లోనూ వైసీపీ అట్టహాసంగా ప్రారంభించిన సాధికార బస్సు యాత్ర అట్టర్ ఫ్లాఫ్ అయింది. బస్సు యాత్రకు ప్రజల్లో ఎక్కడా స్పందన లేదు.భారీగా జన సమీకరణ కోసం అంగన్‌వాడీలను, మహిళా సంఘాలతో పాటు. జనాన్ని తరలించే ప్రయత్నాలు చేస్తున్నాఎక్కడా మూడు నుంచి నాలుగు వందలకు మించి జనం రావడం లేదు. ఆర్టీసీ బస్సులు పంపి, ప్రైవేటు పాఠశాలలకు సెలవులిచ్చి మరీ స్కూలు బస్సులు పెట్టినా, ఐసీడీఎస్, మెప్మా, సచివాలయ ఉద్యోగులు అంగన్‌వాడీ కార్య కర్తలను, పొదుపు మహిళలను పథకాలు రావని వలం టీర్లతో బెదిరించినా జనం రావడంలేదు.భయపడి వచ్చినా నాయకుల ప్రసంగాలు మొదలు కాగానే విన లేక వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. నేతలు మాట్లాడుతుం డగానే కుర్చీలు ఖాళీ అవుతున్నాయి. ఖాళీ ఖుర్చీలకే తమ వారి సోది వినిపిస్తున్నారు. కొందరైతే సమస్యలపై నిలదీస్తున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక దళిత వాడల్లోఎటువంటి అభివృద్ధి జరగలేదని, కనీసం ఒక్క ఉపాధి అవకాశాన్ని కూడా కల్పించ లేకపోయారని. వైసీపీ అధికారంలోకి రావటానికి ఎస్సీ, ఎస్టీ సామాజి కవర్గమే కారణం అయినా మాకు వైసీపీలో ఏమాత్రం గౌరవం లేదని, అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కు న్యాయం జరిగిందని ఎలా చెబుతారు అని సొంత పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలే నిలదీయడంతో వైసీపీ నాయకులకు దిక్కు తోచడం లేదు. మూడు ప్రాంతాల్లో వైసీపీ నిర్వహిస్తున్న బస్సుయాత్రను ప్రజలు అసలు పట్టించుకోలేదు. యాత్ర ఎందుకు చేస్తున్నామో, సభ ఎందుకు పెట్టామో, ఏయే అంశాలుపై మాట్లాడాలో కూడా అయోమయం మంత్రులకు అర్థం కావడం లేదు. నాకు ఉప ముఖ్యమంత్రి ఇచ్చారు. నాకు మంత్రి పదవి వచ్చింది. నన్ను ఎంపీని చేశారు అంటూ యాత్రలో డప్పు కొట్టుకోవడం తప్ప ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ప్రయోజనాల కోసం ఎం చేశామనే అంశా లను చెప్పలేకపోతున్నారు. ఈ సామాజిక సాధికార యాత్రలో చెప్పడానికి ఏమిలేక చంద్రబాబును,పవన్ కళ్యాణ్‌ను తిడుతున్నారు. రాష్ట్రస్థాయిలో బలమైన, కీలకమైన కార్పొరేషన్లు. వీటన్నింటినీ జగన్ సొంత సామాజికవర్గానికి చెందిన నేతలకు మాత్రమే అప్పగించారు. బీసీల్లోని 139 కులాల కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. వీటికి నిధులూ లేవు, విధులూ లేవు. ఒక్క లబ్ధిదా రుడిని ఎంపిక చేసే అధికారం కూడా వీటికి లేదు. దీంతో ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు నెలకోసారి కూడా అటు వైపు రావడంలేదు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ, రెల్లి అనే కార్పొరేషన్లుగా విడగొట్టింది. జీవోనెం-217తో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15లక్షల మంది మత్స్యకారుల్ని రోడ్డున పడెయ్యడం సామాజిక న్యాయమా? స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34శాతం నుంచి 24శాతానికి తగ్గించడంతో బీసీలు 16,800లకు పైగా స్థానిక పదవుల్నికోల్పోవాల్సి రావడం సామాజిక న్యాయమా? బడుగు,బలహీన వర్గాల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించడం సామాజిక న్యాయమా? ఇంత జరిగితే బీసీ మంత్రులుగా వున్నవారు ఎప్పుడైనా ముఖ్యమంత్రిని ప్రశ్నించారా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధికి ఉపయోగించాల్సిన కార్పొరేషన్ నిధుల్ని ముఖ్యమంత్రి తన సొంత అవసరాలకు వాడుకుంటుంటే ఆయా వర్గాల మంత్రులు ఎందుకు ప్రశ్నించడం లేదు? దళిత, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 18 వేల ఎకరాలను వైసీపీ ప్రభుత్వం ఇళ్ల పట్టాలపేరుతో బలవంతంగావారి నుంచి గుంజుకొన్నది నిజం కాదా? స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో దళితులు, బీసీలు, మైనారిటీలపై జగన్ ప్రభుత్వంలో జరిగినన్ని దాడులు, వేధింపులు, అణచి వేత ఎక్కడైనా జరిగిందా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వఉద్యోగాలపై పెద్దపెద్ద మాటలు మాట్లాడిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక యువతకు ఎన్ని ఉద్యోగాలిచ్చారు? ఏటా విడుదల చేస్తానన్న జాబ్ క్యాలెండర్‌కి దిక్కులేదు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ, పోలీస్ నోటిఫికేషన్లు, ఇతర ఖాళీలు భర్తీచేయకుండా దళిత, బీసీ, మైనారిటీ వర్గాల యువత జీవితాలను దుర్భరం చేసింది నిజం కాదా? దళిత, బీసీ, మైనారిటీ యువత కోసం చంద్రబాబు అమలు చేసిన విదేశీవిద్య, (రూ.10లక్షల ఆర్థికసాయం) విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలు ఏమయ్యాయో జగన్ ప్రభుత్వం మంత్రులకు తెలియదా? ఉచితంగా ఐఏఎస్, ఐపీఎస్, ఇతర పోటీపరీక్షలకు శిక్షణ పొందే దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థులను రోడ్డునపడ వేశారు. తెలుగుదేశం ప్రభుత్వం 16లక్షలమంది విద్యా ర్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తే, జగన్మోహన్ రెడ్డి ఆసంఖ్యను 10లక్షలకు కుదించారు. సామాజిక, సాధికారత అన్న మాటకు అర్థం తెలియని జగన్ గ్యాంగ్ సామాజిక సాధికారత అంటూ దగా రాజకీయానికి పూనుకొన్నారు. జగన్ సామాజిక,సాధికారత పేరుతో రాజకీయ డ్రామాలతో రక్తికట్టిస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా దళితులు, బీసీలు, మైనారిటీలకు జగన్ చేసింది శూన్యం. సామాజిక సాధికారత ముసుగులో తన రాజకీయ అవసరాలు తీర్చుకొనేందుకు జగన్నాటకం ఆడుతున్నారు. బీసీలకు పది పనిలేని పదవులు ఇచ్చి సామాజిక న్యాయం పెరుతో వారిని దగా చేస్తున్నారు. కావునా సాజిక న్యాయం అంటూ నయవంచన చేస్తున్నారు.

## మహేంద్ర కేసును సీబీఐకి అప్పగించాలి

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): దళిత యువకుడు బొంత మహేంద్రా మృతి ప్రభుత్వం చేసిన హత్యని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆరోపించారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కోవూరు మండలం దొమ్మేరులో దళిత యువకుడు ప్లెక్సీ చించారని ఆరోపణతో పోలీసు స్టేషన్‌లో నిర్బంధించారు. దానితో మనస్థాపం చెంది పోలీసులు వేధింపులకు తట్టుకోలేక మహేంద్ర మరణించాడని బంధువులు తెలిపారని అన్నారు. పౌర్ణమి కాపాడాల్సిన పోలీసులే ప్రజలపై దాడులకు పాల్పడటం ఏంటి అని ఆయన ప్రశ్నించారు, రాష్ట్రంలో నాలుగున్నరే ళ్లుగా వరుసగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. దళిత యువకుడు మహేంద్ర మృతిపై ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బాధ్యులను అరెస్ట్ చేసి కేసు కేసును సిబిఐకి అప్పగించాలన్నారు. జగన్ పాలలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఏపీలో రోడ్లు అధ్వానంగా మారాయన్నారు. దళితుల భూములు కాజేయడానికే జగన్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. సామాజిక రాజకీయ రంగాల్లో దళితులకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుంటే మంత్రులు నోరు మెదపట్లేదన్నారు. జగన్ పాలన వైఫల్యానికి రోడ్లు దుస్థితి నిదర్శనమన్నారు. సంగం డైరీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై అక్రమ అత్యాయత్నం కేసు ముమ్మాటికి కక్ష సాధింపు చర్యేనన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపించేందుకు ప్రజలు వేచిచూస్తున్నారని, టీడీపీ-జనసేన ఖచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు.

# గుంతల ఆంధ్రప్రదేశ్ కి దారేది..!

- చెవిటికల్లు మున్నలూరు మార్గంలో టీడీపీ- జనసేన ఉమ్మడి నిరసన
- ఆందోళనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ (చైతన్యరథం):** రాష్ట్ర తెలుగుదేశం – జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ గుంతల ఆంధ్రప్రదేశ్ కి దారేది కార్యక్రమం లో భాగంగా స్థానికులు, జనసేన – టీడీపీ నేతలు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవితో కలిసి చెవిటికల్లు మున్నలూరు గ్రామం రహదారిలో గుంతలను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించారు. కంచికచర్ల మండలం చెవిటికల్లు నుండి మున్నలూరు వెళ్లే రోడ్డు లో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ రోడ్డు చూస్తుంటే నిలువెత్తు గుంతలు కనిపిస్తున్నాయి మరోపక్క మేము ఇక్కడ నిల్చున్న అరగంటలోనే ఈ రోడ్డులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 25 లారీలు వెళ్లాయి. మరో పక్క ఇసుక కొండలు వెలిశాయి అరగంటలో 25 లారీలు వెళ్తున్నాయి అంటే ఇక రోజులో ఎన్ని వెళ్తున్నాయి అర్థం చేసుకోండి. తెలుగుదేశం హయాంలో వేసిన రోడ్డు తప్ప ఈ ప్రభుత్వం లో రోడ్లు కాదుగా కనీసం గుంతలు పూడ్చిన పరిస్థితి లేదు. రోజు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గర్భిణుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. పక్క రాష్ట్రాల వాళ్లు మనపై జోకులు వేసుకునే పరిస్థితికి వచ్చారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి సింగ్ రోడ్ వస్తే.. ఆంధ్రప్రదేశ్ అని... డబల్ రోడ్డు వస్తే తెలంగాణ అని వ్యాఖ్యానించడం జగన్ రెడ్డికి చేతగానితనానికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.7,000 కోట్లు దుర్వినియోగం చేయడమే కాకుండా... రాష్ట్ర ప్రజలు కడుతున్న పన్ను వసూల్ నిధులు ఎక్కడికి పోయాయని అన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి దొరకడం ఆంధ్రప్రదేశ్ దురదృష్టం. దొంగకు అధికారం ఇస్తే ఇలాగే పరిపాలన చేస్తాడు. అబద్ధాలు కూడ నిజాయితీగా చెప్పడం ఈ ముఖ్యమంత్రి కి అలవాటుగా మారింది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళ తెరిచి ఈ రోడ్లు బాగు చేయాలి గుంటలన్నీ పుడ్చాలి లేదంటే రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సౌమ్య హెచ్చరించారు.

## సాగరం గ్రామంలో రోడ్ల పరిస్థితి అధ్వానం

-టీడీపీ - జనసేన ఆధ్వర్యంలో నిరసన ధర్నా

- నియోజకవర్గ ఇంచార్జి పీవీజీ కుమార్



**మాడుగుల (చైతన్యరథం):** నియోజకవర్గం మాడుగుల మండలం, సాగరం గ్రామంలో అధ్వానంగా ఉన్న రోడ్ల పైన.. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాడుగుల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పీవీజీ కుమార్ మాట్లాడుతూ.. ఈ దౌర్భాగ్యపు ప్రభుత్వం వచ్చి సుమారు నాలుగున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న కనీసం రోడ్లు వేసిన పరిస్థితి ఎక్కడ కనిపించలేదని తెలిపారు. ఈ అధ్వాన్నమైన రోడ్ల వలన చాలామంది రోడ్డు ప్రమాదాలకు గురై చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఎంతసేపు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులపై కేసులు పెట్టడం తప్ప.. ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ కనిపించలేదన్నారు. ఇప్పటికైనా నియోజవర్గంలో ఉన్న అధ్వానమైన రోడ్లను వెంటనే బాగుచేయాలని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ మెయిన్ రోడ్ అల్లూరు సీతారామ జిల్లా, అనకాపల్లి జిల్లా, విశాఖపట్నం జిల్లాలను కలిపిన ప్రధాన రహదారి. అలాంటి దారి దారుణంగా ఉండడం ఈ మాడుగుల నియోజకవర్గం ప్రజల యొక్క దౌర్భాగ్యమా అని స్థానిక ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుని ప్రశ్నించారు. జనసేన పార్టీ నియోజవర్గం సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఈ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తికావస్తున్న చేసిన అభివృద్ధి జీరో అని అన్నారు. స్థానిక మంత్రి ఇప్పటికైనా స్పందించి రోడ్లు వెయ్యకపోతే పోని, కనీసం పాడైపోయిన రోడ్డైనా పూడ్చాలని జనసేన, టీడీపీ తరుపున డిమాండ్ చేసారు.

## రానున్న ఎన్నికల్లో వైసీపీకి పతనం తప్పదు




- ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన సైకో సీఎం జగన్
- నియోజకవర్గం ఇంచార్జి బడేటి చంటి, రెడ్డి అప్పలనాయుడు

**ఏలూరు (చైతన్యరథం):** ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన సైకో సీఎం జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో పతనం తప్పదని టీడీపీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి బడేటి చంటి, జనసేన ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. టీడీపీ – జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా శనివారం ఏలూరు వన్‌టౌన్‌లోని బిర్లాభవన్ సెంటర్ సమీపంలో శ్రీకృష్ణదేవరాయ స్పెషల్ మున్సిపల్ హై స్కూల్ వద్ద అధ్వానంగా మారిన రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెద్దపెట్టున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బడేటి చంటి, రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ.. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, నగర మేయర్ నూర్జహాన్, ఇతర ప్రజా ప్రతినిధులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏలూరు కార్పొరేషన్ కు కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తున్నా నగర ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు పూర్తిస్థాయిలో విఫలమ య్యారని ఆరోపించారు. నగరంలో పలు ప్రాంతాలు చిన్నపాటి వర్షానికి మడుగుల్లా మారుతున్నా, అనేక రోడ్లు శిథిలమైనా కళ్ళు ఉండి కూడా చూడలేని పరిస్థితిలో ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఉన్నారని విమర్శించారు.

శ్రీకృష్ణదేవరాయ స్కూల్ వద్ద రోడ్డు నిర్మాణానికి 2020లో ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినప్పటికీ నేటి వరకు నిర్మించకపోవడం ఆయన చేతకానితనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. చిన్న చిన్న పనులు చేస్తూ అభివృద్ధి చేస్తున్నామని బిల్డప్ ఇవ్వడం తప్ప ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదని విమర్శించారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దిగమింగుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికలవేళ ఓట్లు దండుకోవడానికి వల్లమాలిన ప్రేమ ఒలకబోస్తున్నారని, అయితే ఆయన మాయమాటలను నమ్మే పరిస్థితిలో ఏలూరు నగరవాసులు లేరన్న వాస్తవాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వైసీపీ నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవడానికి ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, వైసీపీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఏలూరు నియోజకవర్గ పరిశీలకులు కాశీ నవీన్ కుమార్, తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి పాలనంతా అవినీతిమయం

- గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది పేరుతో టీడీపీ, జనసేన పెద్దఎత్తున నిరసన
- ప్రజలకు కావలసిన సదుపాయాలు చేకూర్చడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం
- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్




**గుంతకల్లు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ పాలనంతా అవినీతిమయంగా మారిపోయిందని మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ మండిపడ్డారు. పట్టణం నందు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ , జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ, ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి గుంతల మయంగా మారిపోయిన వాల్మీకి సర్కిల్ నుంచి ధోని ముక్కల రోడ్డు వరకు ఉన్న రోడ్లను సెల్ఫీ ఛాలెంజ్ నిర్వహించి, మీడియా సమావేశంలో ప్రశ్నించారు... ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి గ్రామానికి, పట్టణానికి, వాడవాడలా రోడ్లను నిర్మించామని ఈ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జగన్ పాలన మొత్తం అవినీతిమయంగా మారిపోయిందని రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు వేసిన పాపానికి పోలేదని మండిపడ్డారు. టిడిపి హయాంలో ఎన్నికల కోడ్ వలన ఆగిపోయిన రోడ్లను ఈ రోజుకి పూర్తి చేయలేదని ఆ నిధులు ఏమైపోయాయో తెలియదని, జాతీయ రహదారులపై అక్కడక్కడ గోతులు ఉన్న అధికారపార్టీ ఎమ్మెల్యేలు,ఎంపీలు ఆ రోడ్డుపై తిరుగుతున్న అభివృద్ధి చేద్దామనే ఆలోచన లేదని,ఉదాహరణకు తీసుకుంటే తిమ్మాపురం, నాగ సముద్రం రోడ్డు అధ్వానంగా తయారైన తన కాంట్రాక్టర్స్ లబ్ది కోసం మట్టిని తోలి వదిలేసారని అవి మరుసటి రోజుకే గుంతల మయంగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజలకు కావలసిన సదుపాయాలు అందించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని ,ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచ కాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం మిత్రపక్షాలైన టిడిపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు పరిస్థితి ఒక్కసారి చూడండి జగన్

- వైసీపీ నాయకులు మాటలు చెప్పడం తప్ప అభివృద్ధి ఎక్కడ చేయలేదు
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ లక్ష్మన్న



**మంత్రాలయం (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంత్రాలయం మండలం బూదూరు సూగూరు గ్రామాల మధ్య గుంతలు ఉన్న రోడ్ పై టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ లక్ష్మన్న నిరసన వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు ఎలా ఉన్నాయో వైసీపీ నాయకులకు కనిపించడం లేదా జగన్మోహన్ రెడ్డి అన్నారు. మాటలు చెప్పడం తప్ప అభివృద్ధి ఎక్కడ చేయలేదని మంత్రాలయం నియోజకవర్గంలో రోడ్లు పరిస్థితి ఎలా ఉన్నాయో ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సభ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ లక్ష్మన్న అన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎమ్మిగనూరు నుండి కంబలదిన్నె వరకు, మాలపల్లి నుండి పల్లెపాడు మీదగా కోసిగి వరకు, కోసిగి నుండి హాల్వీ వరకు అదే అదే విధంగా పెద్దకడబూరు మండలంలో అనేక రోడ్లు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎక్కడ కూడా ప్రధాన రోడ్లును వేసిన పాపాన లేదని మండిపడ్డారు. వైసీపీ నాయకులు మాటలు చెప్పడం తప్ప అభివృద్ధి ఎక్కడ చేయలేదని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలిసి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రోడ్లులు పూర్తి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్య దర్శి బూదూరు మల్లికార్జున రెడ్డి , ఎల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, విజయ రామిరెడ్డి,జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

- ఇంచార్జి శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో..

**పత్తికొండ (చైతన్యరథం):** బాబు షూరిటీ – భవిషత్ కి గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జి కే.యి.శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. వెల్దుర్తి మండలం గుంటుపల్లి మరియు మంగంపల్లి, మదాపురం గ్రామాలలో బాబు షూరిటీ –భవిష్యత్తు గ్యారెంటీ,కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్ కి గ్యారెంటీ బాబు షూరిటీ కరపత్రాలను, అలాగే భవిషత్ గ్యారెంటీ బాండ్‌లను అందించి ప్రచారం చేసి, స్థానికులతో కలసి రెండు గ్రామాలలో ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను, రాబోయే రోజుల్లో చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి – సంక్షేమాల గురించి వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం కమిటీ నాయకులు, క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్చార్జులు మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,గ్రామ కమిటీ నాయకులు ఆయా గ్రామ ప్రజలు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై టీడీపీ - జనసేన ఉమ్మడి పోరాటం

**- పామర్రులో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో నిరసన**

**పామర్రు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ అంటే గతంలో అభివృద్ధి, పెట్టుబడులు, సుపరిపాలనకు నిదర్శనంగా నిలిచింది. జగన్ రెడ్డి వచ్చాక ఆంధ్రపదేశ్ పేరు చెప్పి పొరుగు రాష్ట్రాల నాయకులు,ప్రజలు హేళన చేసే పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చాడు. నాలుగున్నర సంవత్సరాలుగా రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని హీన పరిస్థితులు నెలకొన్నాయని పామర్రు టీడీపీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా, జనసేన ఇంచార్జి తాడిశెట్టి నరేష్ ధ్వజమెత్తారు. మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో 'గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు భారీగా హాజరై జగన్ రెడ్డి చేతకాని తనాన్ని ఎండగట్టారు. ఏటా రోడ్లపై గుంతలు కనిపించకూడదు అని జగన్ రెడ్డి ప్రకటన ఇవ్వడం, సాక్షి పత్రికలో భారీ డిజైన్ తో వార్తలు రాయడం తప్ప ఒక్క గుంతను కూడా పూడ్చలేకపోయారు. దిక్కుమాలిన పాలనలో ప్రజలు రోడ్డెక్కాలంటే బిక్కు బిక్కు మంటున్నారు. నిత్యం వేలాది వాహనాలు తిరిగే రోడ్లపై తట్ట మట్టి వేయలేని సర్కారు ఎవరికి ఉపయోగం అని వర్ల కుమార్ రాజా, తాడిశెట్టి నరేష్ ప్రశ్నించారు. రోడ్లపై గుంతలు పూడ్చలేని 'గుడ్డి' పాలన మాకొద్దు అంటూ నినదించారు.టీడీపీ మండల నాయకులు అధ్యక్ష కార్యదర్శులు, జనసేన పార్టీ మండల నాయకులు, పార్లమెంట్ నాయకులు, తెలుగుయువత నాయకులు, తెలుగు మహిళలు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సొంత గ్రామానికి రోడ్డు వేయించుకోలేని

# దద్దమ్మ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి: సునీత

- మాటలు కోటలు దాటుతాయి.. చేతలు మీ ఊరి పొలిమేరకు చేరలేదు
- కాంట్రాక్టుల మీద ఉన్న శ్రద్ధ పనుల మీద లేదు
- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీరుపై నిప్పులు చెరిగిన పరిటాల సునీత
- రోడ్ల దుస్థితి పై టీడీపీ జనసేన సంయుక్త నిరసనలు



**రాప్తాడు (చైతన్యరథం):** సొంత గ్రామానికి రోడ్లు వేయించుకోలేని దద్దమ్మ ఎమ్మెల్యే రాప్తాడు నియోజకవర్గంలో ఉన్నారని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు టిడిపి జనసేన సంయుక్త ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతపురం నుంచి తగరకుంట గ్రామానికి వెళ్లే రోడ్డును ఇరు పార్టీల నాయకులు పరిశీలించారు అనంతరం భోగినేపల్లి పాలచర్ల, తగరకుంట గ్రామాల మధ్య గుంతలు పడిన రోడ్లపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వై ఎపి హేట్స్ జగన్ అనే బోర్డు పెట్టి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీతతో పాటు జనసేన నియోజకవర్గ ఇంచార్జి సాకే పవన్ కుమార్ ఇతర తెదేపా, జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోడ్డు మార్గంలో వెళ్తున్న వాహనదారులు, గ్రామస్తులతో పరిస్థితి గురించి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ ఈ రోడ్ల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నాలుగేళ్లుగా నరకం అంటే ఏంటో చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడైనా వైసీపీ వచ్చాక ఒక్క కొత్త రోడ్డు అయినా వేశారా అని నిలదీశారు.

గతంలో తాము ఎక్కడ పనులు వదిలేశామో.. నేటికీ అదే పరిస్థితి ఉందని ఆమె విమర్శించారు. ఈ రోడ్డు మార్గంలో సుమారు 60 కోట్లతో పనులు చేపట్టిన ప్రకాష్ రెడ్డి ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటికే ముగ్గురు కాంట్రాక్టర్లు మారారని.. బిల్లులు చెల్లించకపోవడంతో ఎవరు పనులు చేయడం లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్కడక్కడ పనులు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి డబ్బు మీద ఉన్న శ్రద్ధ పనులు చేయటం మీద లేదన్నారు. నాలుగేళ్లుగా ఈ మార్గంలో ప్రయాణిస్తున్న వందలాది వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సునీత అన్నారు. నీ సొంత గ్రామానికి వెళ్లే దారి విషయం లోనే ఇంత నిర్లక్ష్యంగా ఉన్నావంటే ఇక నియోజకవర్గంలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు.

ఈ రోడ్డు పూర్తి చేయాలన్న ఉద్దేశమే ఉంటే సీఎం జగన్ వద్దకు వెళ్లి ఎందుకు నిధులు అడగడం లేదని ఆమె ప్రశ్నించారు. పరిటాల కుటుంబాన్ని విమర్శించే సమయాన్ని దీనిపై దృష్టి పెట్టి ఉంటే ఇప్పటికే రోడ్డు పూర్తయి ఉండేదన్నారు. ఎమ్మెల్యే మాటలు చూస్తే కోటలు దాటుతుంటాయని కానీ పనులు మాత్రం జరగవన్నారు. ఆయనకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ నాలుగు నెలల్లో అయినా రోడ్డు పూర్తి చేయాలని సవాల్ విసిరారు.

# ఏపీని గుంతలమయం చేసిన జగన్ రెడ్డి

**- గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర**

**గుంటూరు (చైతన్యరథం):** దుర్మార్గుడు "ఏపీ నీడ్స్ జగన్" అంటున్నాడు ఎందుకు రోడ్లు ధ్వంసం చేసి, గుంతల మయం చేసినందుకా అంటూ గుంటూరు పశ్చిమ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ,జనసేన పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్, గాదె వెంకటేశ్వరావు విమర్శించారు. శనివారం గుంటూరు ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డులో "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది' పేరుతో టీడీపీ–జనసేన ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొన్న టీడీపీ–జనసేన శ్రేణులు పాల్గొన్నాయి. నగరంలో అంతర్గత రహదారుల నుంచి ప్రధాన రహదారులు వరకు గుంతల మయంగా మారిపోయాయని, గుంతల రోడ్లపై నిలబడి సెల్ఫీలు తీసి నిరసన తెలిపారు.

ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం ...గుంతల రాజ్యం గుంతల రాజ్యం అంటూ నినాదాలు చేశారు. జగన్ పాలన మొత్తం అవినీతిమయంగా మారిపో యిందటు, నేతలు సైతం దోచుకోవడంలో నిమగ్నమై పోయా రంటూ విమర్శించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... ఏటి అగ్రహారంలో రోడ్డు గుంతలు పడి డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తం గా తయారయ్యింది. మురుగునీరు మెయిన్ రోడ్డు మీద పారి అధ్వానంగా ఉంది. దీని వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతు న్నారు. స్థానిక ప్రజలు ఇసుక పోసుకున్న జగన్‌రెడ్డి అండ్ కో కు శిస్తు కట్టవలిసివస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజు ల్లో గుంటూరు నగర ప్రజలు జగన్ రెడ్డిని ఇదే గుంతల్లో పాతిపెడతారని అన్నారు.



గాదె వెంకటేశ్వరావు మాట్లాడుతూ... టీడీపీ – జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలో ఉన్న రోడ్ల దుస్థితిని ప్రపంచం దృష్టికి తీసుకొని రావాలనే పిలుపుతో పశ్చిమ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. గుంటూరులో రోడ్లు ఎంత అధ్వానంగా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలో వర్షం లేకుండానే రోడ్లపై నడవలేని పరిస్థితి ఉందన్నారు.

బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ....ఈ మధ్య కాలంలో రోడ్డు వెడల్పు పేరుతో ఇళ్లను పడగొట్టారు. ఇందులో వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారో వారి ఇళ్లను 100% కొట్టేసారు. వైసీపీ అనుకూల వారి ఇళ్లను నామమాత్రంగా పడేశారు. టిడిఆర్ బాండ్లు ఇవ్వకుండా ప్రజలను వేధిస్తున్నారు. గుంటూరు రోడ్లను గుంతలుగా మార్చిన జగన్ రెడ్డిని గుంతల్లో పూడ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చలేని అసమర్ధ ప్రభుత్వం



- శంకుస్థాపనల పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నాడు
- జగన్ ప్రభుత్వంపై మండిపడ్డ జీవీ ఆంజనేయులు

**పల్నాడు (చైతన్యరథం):** గోతులమయమైన రోడ్లపై గుంతలు పోర్చడం చేతగాని జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టులు కడతామని శంకుస్థాపనలు చేయడం ప్రజలను మోసం చేయడమేనని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో భాగంగా టిడిపి – జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో శనివారం వినుకొండ మండలంలోని గాంధీనగర్ – ఏనుగుపాలెం రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమానికి జీవి ఆంజనేయులుతో పాటు నియోజకవర్గ టిడిపి – జనసేన సమన్వయ కమిటీ కన్వీనర్ నాగశ్రీను రాయల్‌లు పాల్గొన్నారు. సందర్భంగా జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ... ఏనుగుపాలెం రోడ్డుతో పాటు నియోజకవర్గంలోని అనేక ఆర్ అండ్ బి, రాష్ట్ర హైవే రోడ్లు గోతులమయమై ప్రయాణం నరకయాతనగా మారిందన్నారు. ఈ రోడ్డులో కొద్దికాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 11 మంది ప్రాణాలు కోల్పోగా వందలాది మంది అమాయక ప్రజలు చేతులు కాళ్లు విరిగి అంగవైకల్యానికి గురైన సంఘటనలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఈరోజు రోడ్ల దుస్థితి చూస్తే ప్రాణాలను తీసే కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయని, రోడ్ల ప్రమాదాల్లో ప్రయాణికుల మృతి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని ఆయన ఎద్దేవా చేశారు. రోడ్లన్నీ అద్వానంగా మారి ప్రజల ప్రాణాలు హరిస్తుంటే 52 నెలల వైసీపీ పాలనలో రోడ్లపై గుంతలు పూచిన దాఖలాలు కూడా లేదన్నారు. రహదారులు గుంతలమయమై ప్రజలు ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 10 కిలోమీటర్ల దూరం కూడా హెలికాప్టర్లో తిరుగుతున్నారని విమర్శించారు. రోడ్లపై గుంతలు కూడా పోల్చడం చేతగాని సీఎం జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానులు నిర్మిస్తామని చెప్పడం చేతగానితనానికి నిదర్శనం అన్నారు. గోతులతో రోడ్లు అద్వానంగా మారి వర్షం వస్తే నాట్లు చేపలు పట్టుకునే విధంగా దర్శనమిస్తున్నాయన్నారు. చేసే పనులకు బిల్లులు ఇవ్వకపోవడంతో రోడ్లు వేసేందుకు ఒక కాంట్రాక్టర్ కూడా ముందుకు రావడం లేదని ఆరోపించారు. భారీ గోతుల మయంగా మారిన ఆర్ అండ్ బి రోడ్లతో తీవ్రంగా నష్టపోతున్న ప్రజల పట్ల ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అద్యక్షులు మాదినేని ఆంజనేయులు,రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీం ఖాన్, జనసేన జిల్లా నాయకులు నిశంకర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపెంట రోడ్డులో "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" కార్యక్రమం

**- నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు**

**కావలి (చైతన్యరథం):** తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో కావలి – తుమ్మలపెంట రోడ్డులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సమక్షంలో "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇరు పార్టీ శ్రేణులు "డౌన్ డౌన్ సీఎం", "రోడ్లు వేయలేని సీఎం దిగిపోవాలి", "చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలి" అంటూ నినాదాలు చేశారు పార్టీ నేతలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కనీసం రహదారులను నిర్మించలేని దిక్కుమాలిన పరిస్థితిలో ఉందని, కనీసం గోతులను కూడా పూడ్చలేని దుస్థితిలో ఈ చేతకాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని దుయ్యబట్టారు.అనంతరం టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ తుమ్మలపెంట రోడ్డు దుస్థితిపై గతంలో ఎన్నో మార్లు నిరసన వ్యక్తం చేసామని, ఇక్కడి శాసనసభ్యులకు ఒక్క దోచుకోవడం తప్ప మరొక ధ్యాసే లేదని విమర్శించారు. ఈరోజు టీడీపీ, జనసేన సంయుక్తంగా 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' అనే కార్యక్రమాన్ని చేపట్టామని ఇప్పటికైనా ఈ రోడ్డుపై కాసింత కనికరంతో



గుంతలు పోడ్చాలని కోరారు.

ఈ రోడ్ల దుస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని, ప్రజలకి ఎవరు అభివృద్ధి చేస్తారు ఎవరు దోచుకుంటారో అర్థం అవుతుందని, రాబోయే రోజుల్లో ప్రజలే వైసీపీకి బుద్ధి చెప్పి తెలుగుదేశం, జనసేనల ఐక్య అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్రంలో సుపరిపాలనకు స్వాగతం పలికెందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేసిన టిడిపి, జనసేన శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మంత్రి రజిని కమీషన్ల కక్కుర్తితో ..

# పేదల సొంతింటి కల దూరం

**- జగనన్న కాలనీల్లో దుస్థితిపై సెల్ఫీ ఛాలెంజ్‌లో ప్రత్తిపాటి ధ్వజం**

**- జనసేన నేతలతో కలిసి పేదలకిచ్చిన ఇళ్ల స్థలాలు పరిశీలించిన ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** మంత్రి రజిని అడ్డగోలు అవినీతి, కమీషన్ల కక్కుర్తితో వేలాదిమంది పేదలకు సొంతింటికలే దూరమయ్యే దుస్థితి వచ్చిందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. జగనన్నకాలనీల పేరిట చిలకలూరిపేటలోనే కోట్ల అవినీతి జరిగిందని, మంత్రి రజిని అందినకాడికి దండుకున్నారని ఆయన ఆరోపించారు. చిలకలూరిపేట మండలం పసుమర్రు, గుదేవారిపాలెంలో జగనన్న కాలనీలను జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేశ్‌తో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. ప్లాట్లుగా కేటాయించిన చోట ముళ్ల చెట్లు పెరిగి అడవిలా మారడంతో అక్కడ తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అలాంటిచోట ఎవరైనా ఇల్లు కట్టుకుని ఉండే ధైర్యం చేస్తారా? అని ప్రశ్నించారు. పసుమర్రు, గుదేవారిపాలెంలో పేదలకు ఇళ్ల స్థలాలిచ్చి మూడేళ్లు దాటినా కాలనీల అభివృద్ధి ఏదని ధ్వజమెత్తారు. పసుమర్రులో 170 ఎకరాలు, గుదేవారిపాలెంలో 70 ఎకరాలు కలిపి 240 ఎకరాలు సేకరించి 5,500 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని తెలిపారు. అప్పుడే రహదారి పక్కన స్థలాలిస్తే ఎక్కువ ధరకు భూములు సేకరించాల్సి ఉంటుందని భావించి.. ఎక్కడో దూరంగా సేకరించి భారీగా కమీషన్లు దండుకోవడంతోనే ఈ పరిస్థితని మండిపడ్డారు. భూసేకరణలో ఎకరానికి రూ.10 లక్షలు దోచుకున్నారని వైకాపా నాయకులే హైకోర్టుకూ వెళ్లారని గుర్తు చేశారు. కమీషన్లు కూడా చెక్కులు తీసుకున్నారని.. డబ్బులు ఇస్తేనే అవి తిరిగిచ్చేలా కాగితాలపై రాయించుకున్న చరిత్ర స్థానిక పెద్దలదన్నారు. ఇదంతా స్థానిక మంత్రి విడదల రజిని కనుసన్నల్లో, చెప్పుచేతల్లోనే జరిగిందని.. రాష్ట్రంలో ఏ మంత్రి, ఏ ఎమ్మెల్యే చేయనంత అవినీతిని ఆమె చేశారని ఆరోపించారు. ప్రతిక్షణం ఆమె ఆలోచన డబ్బు గురించే అని దుయ్యబట్టారు. 5,500 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినవాళ్లు.. వారందరికీ ఇళ్లు ఎందుకు పూర్తి చేసి ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. స్థలాల సేకరణలో కేవలం కమీషన్ల కక్కుర్తితో ప్రజాధనాన్ని పెద్దఎత్తున దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. జగనన్న కాలనీల కోసం మొత్తం 68,350 ఎకరాల భూములు కొన్నట్లు నీతి ఆయోగ్‌కు సీఎం జగన్ చెప్పారని.. మంత్రివర్గ సమీక్షలో ఏమో 23 వేల ఎకరాల భూములు కొన్నట్లు చూపించారన్నారు. రూ.56,108 కోట్లు భూసేకరణ కోసం ఖర్చు చేసినట్లు నీతిఆయోగ్ లెక్కలు చూపారని తెలిపారు. కానీ నీతిఆయోగ్‌కు చెప్పిన భూములు కొనలేదు.. వసతుల కల్పనకు డబ్బులూ వెచ్చించలేదన్నారు. ఇదంతా చూస్తుంటే వైకాపా ఎమ్మెల్యేల దోపిడీ కోసం జగనన్న కాలనీలు తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది తప్ప పేదవాడికి ఇల్లు కట్టించే ఇద్దామనే చిత్తుశుద్ధి కనిపించడం లేదన్నారు. పేదల ఇళ్ల పేరుతో ఇలా దోచుకోవడానికి సిగ్గుగా అనిపించట్లేదా? అని ప్రశ్నించారు. లబ్దిదారులంతా భద్రంగా ఉండేలా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి అప్పగించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో చిలకలూరిపేటలో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన 4,500 ఇళ్లను ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. ఇళ్లను అప్పగించక పోవడంతో అద్దెలు, వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు.

**జగనన్న కాలనీల పేరుతో దోచుకున్న వైసీపీ : తోట రాజా రమేశ్**

జగనన్న కాలనీల్లో పెద్దఎత్తున కుంభకోణం జరిగిందని జనసేన నేత తోట రాజా రమేశ్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా నాయకులు జగనన్న కాలనీల పేరుతో దోచుకున్నారని ఆరోపించారు. ఇళ్ల స్థలాల భూసేకరణ కోసం రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వానికి రూ.40 లక్షలకు విక్రయించి మంత్రి రజిని పెద్దఎత్తున దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. జగనన్న కాలనీల్లో ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా అడవిలా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ టీడీపీ–జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అస్తవ్యస్తమైన రోడ్లు.. ప్రజలకు తప్పని పాట్లు..

**- గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు,**

**- జనసేన సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు**



**గన్నవరం (చైతన్యరథం):** రాష్ట్ర తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి పిలుపుమేరకు అధ్వాన స్థితిలో ఉన్న రోడ్లపై "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" అనే నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం గన్నవరం నియోజవర్గం, బాపులుపాడు మండలం నేషనల్ హైవే నుంచి వేలేరు వెళ్లే ఆర్అండ్‌బి రహదారిలో గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు, గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమల శెట్టిరమేష్‌బాబుల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రోడ్లన్నీ నరక కూపాలుగా మారిపోయాయని రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకునే దుస్థితి దాపరించిందని అన్నారు. ఆఖరికి గాయాల పాలైన వారి మూలంగా వైద్యులకు పని పెరిగిందని ఎద్దేవా చేశారు. గత రెండు సంవత్సరాల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం రూ.1200 కోట్ల రోడ్ సేస్ ల రూపంలో ప్రజల నుంచి వసూలు చేసి ఆ నిధులను దారి మళ్లించి రోడ్ల మరమ్మత్తులపై కనీసం దృష్టి పెట్టకపోవడం వల్ల ఈ దారుణమైన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో పీ.ఎం.జి.ఎస్.వై,ఎన్. ఆర్.ఇ.జి.ఎస్,ఆర్ అండ్ బి మరియు వివిధ బ్యాంకు నిధులతో 27,000 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం జరిగిందని, జగన్ రెడ్డి హయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేయలేదని, తెలుగుదేశం పార్టీ హయంలో తెచ్చిన పనులన్నీటిని కక్షపూరితంగా జగన్ రెడ్డి నిలిపివేసి కొత్త పనులు కొనసాగించకపోవడంతో రోడ్లకు ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆర్ అండ్ బి, జిల్లా పరిషత్ రోడ్లలో గజానికో గుంత.. అడుక్కో అడ్డం.. ఇది జగన్ రెడ్డి పాలనలో రోడ్ల పరిస్థితిని ఈ మధ్యన ప్రముఖ తెలుగు దినపత్రికల్లో 13 జిల్లాల్లో 280 కిలోమీటర్లు పరిశీలించగా మొత్తం 7,010 గుంతలు ఉన్నాయని, సగటున కిలోమీటర్ కు 24 గుంతలు ఏర్పడ్డాయని ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు.

### గంతలు విప్పు గుంతలు చూడు.?

## గుంతలాంధ్రప్రదేశ్ కు దారేది.?



**అన్నమయ్యజిల్లా (చైతన్యరథం):** పీలేరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల వారు పెట్టినపేరు "గుంతల ఆంధ్రప్రదేశ్" కానీ కళ్ళకు గంతలు కట్టుకున్న వైసీపీ పాలకులకు రోడ్లపై గుంతలు కనిపించడంలేదా అంటూ, గుంతలాంధ్రప్రదేశ్ కు దారేది అంటూ? తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, జనసేన ఇంఛార్జ్ దినేష్ తమ కార్యకర్తలతో కలిసి కళ్ళు మూసుకు పోయిన వైసీపీ ప్రభుత్వానికి కళ్లు తెరపించాలని పీలేరు పట్టణం తిరుపతి రోడ్డుమార్గం నడిబొడ్డున వ్యవసాయసొసైటీ కార్యాలయంలో ఎదురుగా రోడ్లో గుంతలు చూపిస్తూ నిరసన తెలియజేశారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితి దయనీయంగా మారిందని ఏ రోడ్డుచూసినా ఏ మున్నది గర్వకారణం, విపక్షాలు ఎన్ని నిరసనలు, దీక్షలు చేపట్టినా వైసీపీ ప్రభుత్వ తీరులో చలనం రాక పోవడం, గుంతలకు తట్టెడు మన్ను వెయ్యక పోవడం దారుణమని అన్నారు.

### వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు

## ఈ గుంతల్లోనే పాతిపెడతారు



**- గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్**

**గుంటూరు (చైతన్యరథం):** 2024లో జరిగే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు గుంతల్లోనే పాతిపెడతారని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. శనివారం రాష్ట్ర టీడీపీ – జనసేనపార్టీల ఆదేశానుసారం గుంటూరు తూర్పు నియోజకవర్గం నందివెలుగు రోడ్డులో జనసేన తూర్పు నియోజకవర్గం కమిటీ సమన్వయ ఇన్‌ఛార్జ్ నేరెళ్ల సురేష్ తో కలిసి గుంతుల రోడ్లపై బైఠాయించి వినూత్నరీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ%--%జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్బంగా నసీర్ మాట్లాడుతూ... నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఏ ఒక్క రోడ్డును కూడా మరమ్మత్తు చేయకుండా పూర్తిగా ఆర్ అండ్ బి రోడ్లన్నీ ధ్వంసం చేశారని అన్నారు. ప్రజల నుంచి ముక్కు పిండి వసులు చేస్తున్న పన్నులు ఏమైయాయి? అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు అయినా ఇప్పటి వరకు గుంటూరు %--% నందివెలుగు రోడ్డును ఏమాత్రం పట్టించుకోలేదని, కారణంగా రోడ్డు అంతా గుంతులుగా మారిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ అధికారులు సైతం రోడ్ల అభివృద్ధిని కనీసం పట్టించుకోవడం లేదన్నారు. నందివెలుగు బ్రిడ్జ్ నిర్మాణ పనులు టీడీపీ హయాంలో 70 శాతం పూర్తి చేసినా మిగిలిన 30 శాతం పనులు మాత్రం ఇంత వరకు చేపట్టకపోవడం దుర్మార్గమన్నారు. నగరంలోని నుంచి నందివెలుగు, పొన్నూరు, మంగళగిరి ప్రాంతాలకు వెళ్లే రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు.

జనసేన నాయకులు నేరెళ్ల సురేష్ మాట్లాడుతూ... గుంటూరు తూర్పు నియోజకవర్గ్ం ఏ ప్రాంతంలో చూసిన రోడ్లు అధ్వనంగా మారాయని, స్థానిక ఎమ్మెల్యేకు వ్యాపారాలు, డబ్బు సంపాదనపై ధ్యాస ప్రజల బాగోగులపై లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యల్లవుల అశోక్, కొత్తూరు వెంకట్, శ్రీను నాయక్, వేములకొండ శ్రీనివాస్ రావు, పఠాన్ జమీర్, అన్వర్, పద్మావతి, రెహమున్నిసా, జెస్వంత్, ఉస్మాన్, గోళ్ళ ప్రభాకర్, మహంకాలి నరసింహ రావు, కిరణ్, రాజా, సలీమ్, కొండలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో అధ్వానంగా ఉన్న

# రోడ్ల దుస్థితిపై టీడీపీ జనసేన ఆధ్వర్యంలో ఆందోళన

- గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' పేరుతో ఉమ్మడి కార్యక్రమం
- రహదారులపై చిన్న చిన్న గోతులు కూడా పూడ్చలేని దుస్థితిలో ప్రభుత్వం
- చంద్రబాబు నాయుడు వస్తేనే రోడ్లు బాగు
- రోడ్లు, ప్రజా సమస్యలు పట్టని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి



**మంగళగిరి( చైతన్యరథం):** కనీసం రహదారుల్లో చిన్న చిన్న గోతులను కూడా పూడ్చలేని దుస్థితిలో ఈ చేతకాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. రహదారుల దుస్థితిపై మంగళగిరి పట్టణంలో టీడీపీ, జనసేన సంయుక్తంగా 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' పేరుతో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తెనాలి ఫ్లైఓవర్ దగ్గర కృష్ణ వాటర్ పంపింగ్ హౌస్ ఎదుట మంగళగిరి-తెనాలి ప్రధాన రహదారిపై ఉన్న గుంతల వద్ద బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. గుంతల వద్ద బోర్డు పెట్టి వినూత్నంగా నిరసన తెలిపారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ సైకో రాజ్యంలో రోడ్లు నాశనం అంటూ నినాదించారు. పలు వాహనదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ... మంగళగిరి-తెనాలి రోడ్డుపై ప్రయాణమంటేనే ప్రజలు వణికిపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో రహదారులపై ఉన్న గోతులు చెరువులను తలపిస్తున్నా ఈ ప్రభుత్వానికి ఏమీ పట్టడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం కనీసం రహదారులను నిర్మించలేని దిక్కుమాలిన పరిస్థితిలో ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో 25 వేల కి.మీ. సిమెంటు రోడ్లు వేసినట్టు తెలిపారు. టీడీపీ, జనసేన కలిసి వచ్చే ఎన్నికల్లో సైకో జగన్‌ను గద్దెదింపుతామన్నారు. దాచుకోవడం దోచుకోవడం తప్ప ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మంగళగిరి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న కొండలను, ఇసుక క్వారీలను మొత్తం ఆర్కే దోచేశాడని విమర్శించారు. అక్రమంగా క్వారీలను దోచుకునే ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ప్రజలకు అవసరమైన రోడ్లు కనిపించలేదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పట్టని ఎమ్మెల్యే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్ర బిందువుగా ఉన్న మంగళగిరిలోనే రోడ్లు మరింత అధ్వానంగా ఉన్నాయన్నారు. జగనన్న రోడ్లు నరకానికి రహదారులుగా ఉన్నాయని విమర్శించారు. టీడీపీ, జనసేన, పార్టీల నాయకులు పలుమార్లు రోడ్ల దుస్థితిపై నిరసన చేసిన ప్రభుత్వంతో పాటు అధికారుల్లో చలనం లేకపోయిందన్నారు. ఎప్పుడు అభివృద్ధి సంక్షేమం, సమపాళ్లలో ఉండాలని పేర్కొన్నారు. రోడ్ల నిర్వహణ సరిగ్గా లేక పాడై పోవడంతో అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లన్నీ అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోయాయని ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపడం ఖాయమని హెచ్చరించారు.

గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో నాశనం చేశారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలు గుంతల రాజ్యం చూడాల్సిన పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. మంగళగిరి-తెనాలి రోడ్డులో మోకాలు లోతున గుంతలు ఏర్పడిన ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేసి సంవత్సరానికి రెండు సార్లు ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు బిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచేసి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మట్టి మాఫీయా, బినామీ కాంట్రాక్టర్లతో వందల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని, మంగళగిరిలో ఆర్కేకు పోటీ చేసే అర్హత లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కురంగి శ్రీనివాస్, మహబూబ్ సుభాని, దాసరి రమణ, షేక్ బాబు, జనసేన నేతలు నారదాసు ప్రసాద్ , నాగరాజు శ్రీధర్, అడపా మాణిక్యాలరావు, దాసరి వెంకటేశ్వరావు, నక్కల వంశి, టీడీపీ, జనసేన నేతలు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.

## బీటెక్ రవి అరెస్టు విషయంలో

# పోలీసుల తీరు అభ్యంతరకరం



- సొంత జిల్లా టీడీపీ నేతలకే జగన్ రెడ్డి భయపడే పరిస్థితి
- 10నెలల క్రితం జరిగిన చిన్న విషయాన్ని నేడు తెరమీదకు తీసుకురావడం జగన్‌లోని భయానికి నిలువెత్తు నిదర్శనం: బీదన రవిచంద్ర యాదవ్

**కడప (చైతన్యరథం):** కడప సెంట్రల్ జైల్‌లో ఉన్న పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బీటెక్ రవిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, మల్లెల లింగారెడ్డి, హరి ప్రసాద్, లక్ష్మీ రెడ్డి, పేరయ్య తదితరులు శనివారం పరామర్శించారు. అనంతరం బీద రవిచంద్ర యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ... జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక టీడీపీ నేతల్ని, ఇతర విపక్షనేతల్ని, ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తిచూపే వారిపై ఏ కేసులు నమోదు చేస్తున్నారో, ఏ కారణంపై అరెస్ట్ చేస్తున్నారో తెలియడం లేదన్నారు. కోర్టులో హాజరుపరిచే వరకు ఏ కారణం చేత అరెస్ట్ చేశారో కూడా చెప్పలేని దుస్థితిలో పోలీస్ శాఖ ఉంది. పులివెందుల టీడీపీ ఇన్ ఛార్జ్ బీటెక్ రవి (రవీంద్రనాథ్ రెడ్డి) అరెస్టే అందుకు నిదర్శనమని అన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించే ముందు అంటే దాదాపు 10 నెలల కిందట టీడీపీ యువనేత లోకేశ్ కడప విమానాశ్రయానికి వచ్చారని, నాడు బీటెక్ రవి ఆయనకు స్వాగతం పలికారని అన్నారు. అప్పుడెప్పుడో లోకేశ్‌కు బీటెక్ రవి స్వాగతం పలికాడని తప్పుడు కేసుల బనాయించి పోలీసులు ఇప్పుడు అరెస్ట్ చేయడం వైసీపీ ప్రభుత్వ కుట్రలో భాగమేనన్నారు. పది నెలలుగా బీటెక్ రవి అందుబాటులో లేడని, కడప మేజిస్ట్రేట్ ఎదుట ఆ జిల్లా పోలీసులు నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పడం బాధాకరమన్నారు. పది రోజుల క్రితం కూడా ఆయన జిల్లా ఎస్పీని కలిశారని, సంబంధిత సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. రవిపై తొలుత బెయిలబుల్ సెక్షన్ 353 నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కౌశల్, ఇతర అధికారులు చూపించారు. ఇప్పుడు నాన్ బెయిలబుల్ సెక్షన్ ను తెరపైకి తెచ్చారని అన్నారు. ఎవరి ప్రోద్బలంతో కానిస్టేబుల్ బీటెక్ రవి (రవీంద్రనాథ్ రెడ్డి) పై కేసు పెట్టారో, ఎవరి ఒత్తిడి తో బెయిలబుల్ కేసు నాన్ బెయిలబుల్ కేసుగా మారిందో త్వరలోనే అందరికి తెలుస్తుందన్నారు. బీటెక్ రవిని పోలీసులు కిడ్నాప్ చేసిన విషయం మీడియా బయటపెట్టేవరకు పోలీస్ శాఖ నోరు విప్పలేదన్నారు. సకాలంలో స్పందించిన మీడియా మిత్రులకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నామని, బీటెక్ రవి మాదిరిగానే ప్రొద్దుటూరు టీడీపీ ఇన్ ఛార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డిని కూడా అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. కిడ్నాప్‌కు గురయ్యామో, అరెస్ట్ అయ్యామో తెలియని దుస్థితి వైసీపీ పాలన లో దాపురించిందని, టీడీపీనేత ప్రవీణ్ కుమార్ రెడ్డి పోలీసుల సమక్షంలోనే ఉంటే ఎక్కడో జరిగిన ఘటన కు ఆయన ను బాధ్యుడిని చేసి అరెస్ట్ చేయడం పోలీస్ శాఖ పనితీరుకి నిదర్శనమన్నారు.

అక్రమ అరెస్ట్‌లపై కడప జిల్లా ఎస్పీ సమాధానం చెప్పాలని బీద రవిచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ సమక్షంలో ఘర్షణ జరిగితే దానికి ప్రవీణ్ కుమార్ రెడ్డిను ఎలా బాధ్యుడ్ని చేస్తారు? అధికారపార్టీ కోసం పోలీసులు ఏక పక్షంగా వ్యవహరించడం దుర్మార్గం.175 స్థానాలలో గెలిచేది తామేనని ప్రగల్భాలు పలుకుతున్న ముఖ్యమంత్రి సొంతజిల్లా టీడీపీ నేతలకు ఎందుకు భయపడుతున్నాడు? తప్పుడు కేసులు నమోదు,అక్రమ అరెస్టులకు ఎందుకు పాల్పడుతున్నాడు? అని ప్రశ్నించారు.

## యర్రగొండపాలెంలో టీడీపీ నాయకుల నిరసన



- ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు యర్రగొండపాలెంలోని త్రిపురాంతకం రోడ్డు నందు ఉన్న గుంతల రోడ్డు వద్ద టిడిపి నాయకులు ప్లకార్డులు చేతపట్టి నిరసన తెలిపారు. నియోజక వర్గంలో రోడ్లు అన్ని గుంతలమయం అయ్యాయని, గోతుల లో వాహనాలు పడి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి వస్తుందన్నారు. యర్రగొండపాలెం - త్రిపురాంతకం డబుల్ రోడ్డు వేస్తానని మంత్రి సురేష్ హామీ ఇచ్చి మర్చిపోయారని గుర్తుచేశారు. టీడీపీ నాయకులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం గుంతల రాజ్యం గోతుల రాజ్యం అంటూ ప్లకార్థులతో నినా దాలు చేశారు. జగన్ ప్రభుత్వంలో రోడ్లన్నీ గుంతలమ యమేనని, 'బాహుబలిలో కుంతల రాజ్యం చూశాం. సైకో జగన్ పాలనలో రాష్ట్రమంతా గుంతల రాజ్యమైందని'తెలిపారు. యర్రగొండపాలెం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాహుబలి సినిమా లో కుంతల రాజ్యం .. ఆంధ్రా గుంతల రాష్ట్రం

- పాడైపోయిన రోడ్డును నిర్మిచాలని తాళ్ళపాలం నుండి ద్రాక్షారామ వరకు పాదయాత్ర చేసి నిరసన తెలియజేసిన తెలుగుదేశం - జనసేన పార్టీ



**రామచంద్రపురం (చైతన్యరథం):** తెలుగుదేశం- జనసేన పార్టీల ఉమ్మడిసారథ్యంలో గుంతల ఆంధ్రాకు దారేది కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గంలో వెల్ల వంతెన నుండి ద్రాక్షారామ వెళ్లే రోడ్డుపై, తాళ్ళపొలం వద్ద నుండి ద్రాక్షారామ వరకు సుమారు 4 కిలోమీటర్లు దూరం నడచి పాద యాత్ర రామచంద్రపురం టీడీపీ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్ ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ సెల్ఫీ తీసుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ... ప్రపంచమంతా రోడ్ల మీద దూసుకెలుతుంటే మన ఆంధ్రాలో మాత్రం ప్రజలు రోడ్ల మీద అడుగు తీసి అడుగు వెయ్యాలన్న, వాహనం తీయాలన్నా, వాహనంలో ప్రయాణం చేయాలన్న నరకం చూస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో కొత్త రోడ్లు వేయకపోగా గుంతలు పడిన రోడ్లకు కనీసం మరమత్తులు కూడా చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఈ గుంతల రోడ్లపై అసలే కాలం చెల్లిన బస్సులను నడుపుతున్న ఆర్టీసీకి ఈ గుంతల రోడ్ల వలన మరింత నష్టం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు బాహుబలి సినిమాలో కుంతల రాజ్యం విన్నారు, ఇప్పుడు ఈ వైసీపీ ప్రభుత్వంలో గుంతల రాజ్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు.

# ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తున్న ఏపీ సీఐడీ

- ముఖ్యమంత్రి వద్ద స్వామి భక్తి కోసం ప్రజల ఆస్తులు అటాచ్ చేస్తామని ప్రకటన
- సీఐడీ ప్రకటనతో భయభ్రాంతులకు గురౌతున్న ప్రజలు
- నాడు దొంగలకు భయపడి నగదు, బంగారం విలువైన వస్తువులు భూమిలో దాచుకున్న పూర్వీకులు
- నేడు జగన్ పాలనలో తిరిగి అదే పరిస్థితులు కల్పించారంటూ తెలుగుయువత వినూత్న నిరసన

**గుంటూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులతో పాటు సామాన్య ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, సిఐడి చీఫ్ సంజయ్ కుమార్ తాను ఒక పబ్లిక్ సర్వెంట్ అనే విషయాన్ని మర్చిపోయి... ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వద్ద స్వామి భక్తి కోసం ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను పూర్తిగా హరించి వేస్తూ... ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోస్టులు పెడితే సామాన్య ప్రజల ఆస్తుల సైతం అటాచ్ చేస్తామని సిఐడి చీఫ్ సంజయ్ కుమార్ నేరుగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐడీ అధికారి సంజయ్ కుమార్ వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ప్రజల ఆస్తులు కాపాడుకొవాలంటూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పూర్వం మన పెద్దలు విలువైన బంగారం, డబ్బు, ఆస్తి పత్రాలు, రాగి, ఇత్తడి వంటి వాటిని ట్రంకు పెట్టెలో పెట్టి భూమిలో దాచేవారని దీంతో దొంగల భయం లేకుండా ఆనాడు మన పూర్వీకులు తమ ఆస్తుల్ని కాపాడుకునేవారని అన్నారు. నేడు జగన్ ప్రభుత్వంలో మరోసారి పాతరోజులు తిరిగి వచ్చాయని, పూర్వం మాదిరిగానే ప్రజల తమ విలువైన బంగారం, డబ్బు, ఆస్తి పత్రాలు, రాగి, ఇత్తడి వంటి వాటిని భూమిలో గుంటుల తీసి దాచుకునే దిక్కుమాలిన పరిస్థితి కల్పించారని అన్నారు. సీఐడీ అధికారుల తీరును ఎండగడుతూ ట్రంకు పెట్టెను భూమిలో పూడ్చిపెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. తెలుగుయువత నేతలు చేపట్టిన ఈ వినూత్న నిరసనకు స్థానిక ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. తెలుగుయువత నాయకుల సంఘీభావం తెలుపుతూ ప్రజలు వారి ఆస్తి పత్రాలు, ఇత్తడి, బంగారం, నగదు, రాగీ వస్తువులు తీసుకొచ్చి భూమిలో భద్రంగా దాచిపెట్టాలని కోరారు. దీంతో సాటే రాష్ట్రం నుంచి వైసీపీ ప్రభుత్వం తరిమేసిన జాకీ పరిశ్రమకు గుర్తుగా చిరిగిన జాకీ లోదుస్తులు, గోచి గుడ్డలను ట్రంకు పెట్టెలో ఉంచారు. ఈ నిరసనకు తెలుపుతూ నగరానికి చెందిన ఒక పెద్దాయన తన ఆస్తిపత్రాలు తీసుకొచ్చి భద్రపరచమి అడగటం విశేషం.

ప్రస్తుతం తన వద్ద అసలు పత్రాలు లేవని, కేవలం జిరాక్స్‌లు మాత్రమే ఉన్నాయని... అసలు పత్రాలు ప్రభుత్వం వద్దే ఉన్నాయని అన్నారు. ఇంతలో మరొకరువచ్చి రెండు ఖరీదు అయిన మద్యం సీసాలను ఇవ్వగా ఇదేంటి అని యువనేతలు అడగగా... ప్రభుత్వం సొంత మద్యంతో పాటు విదేశీ మద్యం పైన కూడా రేట్లు అమాంతం పెంచారని అందుకే దాచుకుంటున్నానని సదరు వ్యక్తి బదులిచ్చారు. నగర ప్రజలు ఇచ్చిన ఆస్తి పత్రాలు, వస్తువులు, బంగారం, నగదు, రాగి, ఇత్తడి వంటి వాటిని భూమిలో పూడ్చిపెట్టారు. అనంతరం తెలుగుయువత గుంటూరు జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... గతకొంత కాలంగా సిఐడి విభాగం ప్రవర్తిస్తున్న తీరు సమాజంలో ఎన్నో అపోహలు భయాందోళనకు గురిచేస్తున్నదన్నారు. సిఐడి చీఫ్ సంజయ్ కుమార్ అధికారపక్షం కళ్లల్లో ఆనందం కోసం పనిచేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వద్ద స్వామి భక్తి కోసం భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తూ పౌరలును భయభ్రాంతులకు గురిచేసే విధంగా పని చేయరాదని భవిష్యత్తులో పదవీవిరమణ అనంతరం తరువాతి తరాల వారి ముందు తలదించుకుని అంతర్మధనం చెందాల్సి వస్తుందన్నారు. సిఐడి మనసాక్షికి అనుగుణంగా విధినిర్వహణలో కర్తవ్యాన్ని శ్రద్ధాశక్తులతో అంతఃకరణ శుద్ధితో పని చెయ్యలేగాని అధికార పార్టీకి కొమ్ము కాసేవిధంగా ప్రభ్యుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే ఆస్తులు అటాచ్మెంట్ చేస్తామనడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు ,జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్ .జిల్లా అధికార ప్రతినిధి షేక్ షుకూర్,కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు ,కార్యదర్సులు ఈదర త్రినాద్, మాచవరపు దాసు, టిడిపి నాయకులు కొల్లి నాగుల్ ,తెలుగుయువత నాయకులు బుల్లా కుమార్ బాబు, చిక్కాల శివరామ కృష్ణ, సంపత్, ఉపేంద్ర తథితరులు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.





# వైకాపా ఓటమే ఉమ్మడి అజెండా...



- టీడీపీ, జనసేన తోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు...
- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

**మండపేట (చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో వైకాపాను ఓడించి రాష్ట్రంలో తెదేపా, జనసేన పార్టీలు అధికారంలోకి రావడమే ఉమ్మడి ఆజెండా కావాలని, ఆ దిశగా రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని శాసన సభ్యులు శ్రీ వేగుళ్ళ జోగేశ్వరరావు గారు ఇరు పార్టీల నేతలకు పిలుపునిచ్చారు. మండపేట పట్టణంలో 4,5,6 వార్డులలో “బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ” కార్యక్రమంలో శనివారం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ చంద్రు శ్రీవర ప్రకాష్, పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు మరియు టిడిపి శ్రేణులతో కలసి క్లస్టర్ 4లో యూనిట్ 14 లో ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఓటరు జాబితాలో అనేక అవకతవకలున్నాయని, వాటన్నింటినీ ఇరు పార్టీల నాయకులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలో సుపరిపాలన తీసుకురావాలంటే ఇరు పార్టీల శ్రేణులు కలిసి పనిచేయాలన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. మద్యం, మహిళలపై దాడులు. రౌడీయిజాలు తప్ప అభివృద్ధి శూన్యమని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు తెదేపాతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమిని ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది..? నిరసన కార్యక్రమం

- నియోజకవర్గ ఇంచార్జి తెనాలి శ్రావణ్‌కుమార్

**తాడికొండ (చైతన్యరథం):** గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది? పేరిట తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు తెదేపా – జనసేన సంయుక్తంగా తుళ్ళూరు మండలంలోని పెదపరిమి – నెక్కల్లు గ్రామాల మధ్య గుంతల రోడ్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, తాడికొండ నియోజకవర్గం ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెదేపా పార్టీ మైనారిటీ అధ్యక్షులు గని, స్టేట్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ నూర్, తుళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు దనేకుల సుబ్బారావు, తాడికొండ మండల పార్టీ అధ్యక్షులు ప్రసన్నకుమార్ మేడికొండూరు పార్టీ అధ్యక్షులు రమేష్, నూతలపాటి రామారావు, పూర్ణ ,కర్నాటి శ్రీనివాస్ బండ్ల సూరిబాబు తదితర నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అస్తవ్యస్తంగా ఉన్న ఏపీ రోడ్ల పరిస్థితి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో రహదారుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. శనివారము సాయంత్రం ఆయన టీడీపీ – జనసేనలు కలిసి గుమ్మఘట్ట మండలంలో గుంతల మయంగ ఉన్న కలుగోడు – రంగచేడు రహదారికి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలనలో గుంతల మయమైన రోడ్డు నిర్వహణకు గానీ, మరమ్మతులకు గానీ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేని దయనీయ స్థితిలో జగన్ ప్రభుత్వం ఉందన్నారు. తెలుగుదేశం పాలన కాలంలో పంచాయితీ రాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో సి.సి రోడ్లకు రూ.134 కోట్లు ఖర్చు చేశామన్నారు. అలాగే ఆర్.అండ్.బి రహదారులకు కూడా రూ.225 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం రహదారుల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తే, వైసిపి కనీసం రోడ్లకు ప్యాచ్ వర్క్ కూడా చేయలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని, రాయదుర్గంలో కాపు రామచంద్రారెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించడానికి సిద్దంగా ఉన్నారని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.



## బీసీలను అణగదొక్కుతున్న

# జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని పాతాళంలోకి తొక్కిపెడదాం

**- బాపట్లలో బీసీలకు ప్రభుత్వం నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం.. రౌండ్ టేబుల్ సమావేశంలో నేతల ధ్వజం**




**రేపల్లె (చైతన్యరథం):** గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. ఇప్పుడు మరో ఛాన్స్, నమ్మకం, సామాజిక యాత్రల పేరుతో మరోమారు దగా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బీసీలకు ప్రభుత్వం నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం రౌండ్ టేబుల్' సమావేశంలో నేతలు ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన, ప్రజాభిప్రాయాన్ని నమ్ముకుంటే.. జగన్ రెడ్డి కుట్రలు కుతంత్రాలను నమ్ముకున్నాడని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, బీసీ సెల్ పార్లమెంటు అధ్యక్షులు జనార్ధన్, సాధికార సమితి జోనల్ కోఆర్డినేటర్ రమాదేవి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రంలో 140 కులాలు, 50% జనాభాతో ఆంధ్ర రాష్ట్రానికి వెన్నుముకగా నిలిచిన జనం మన బీసీ సోదరులు. మన బీసీ సోదరుల మాట ప్రభుత్వాన్ని స్థాపించగలదు, తేడా వస్తే కుల్చగలదు. బీసీల మాట ఒక శిలాశాసనం. ఎన్నికలు అనగానే ప్రతి రాజకీయ పార్టీకు గుర్తొచ్చే జనం మన బీసీ సోదరులు. మనల్ని వాడుకొని మన ఓట్లతో గెలిచారు గాని, బీసీ సోదరులకు జరిగిన న్యాయం ఏంటి అని ప్రశ్నించారు.

**రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ..** 50 శాతం జనాభా ఉన్న,అసెంబ్లీలో మన స్థానం ఏంటి?రాజకీయంగా మన స్థానం ఏంటి? ప్రజా పరిపాలనలో మన భాగం ఏంటి? గత ఎన్నికల్లో ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టి ప్రభుత్వాన్ని స్థాపించింది. కానీ బీసీలకు చేసిన న్యాయం ఏంటి?న్యాయం మాట దేవుడికి ఏరుగు. అసలు ఈ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు అంతా ఇంతా కాదు. 30కి పైగా సంక్షేమ పథకాలు మనకు అందకుండా చేస్తుంది ఈ రాక్షస ప్రభుత్వం అన్నారు.

**బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, పచ్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు మాట్లాడుతూ..** బీసీ పక్షపాతిని నేను చెప్పుకుంటూ తిరిగేయి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థానిక సంస్థల్లో 10% రిజర్వేషన్ ఎత్తేశారు. 16,800 పదవులు మన బీసీ సోదరులకు దూరం చేశారు. బీసీ కార్పొరేషన్ నిధులు ఏమైనట్టు? సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్లు తినేశారు. ఇలాంటి దుర్మార్గుడు.. ఇప్పుడు ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు.

బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ.. దామాషా పద్ధతిలో చూసుకుంటే 50 శాతం ఉన్న బీసీలకు అసెంబ్లీలో ఏ స్థానం కల్పించాలి? కానీ ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేసిందా? ఒక కులమే మొత్తం రాజ్యాధికారాన్ని అందుకున్నారు. మరి మన బీసీల పరిస్థితి ఏంటి?

**జనసేన పార్టీ కోఆర్డినేటర్ శ్రీ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ...** బీసీల ఓట్లే ముద్దు, బీసీలు వద్దు అనే ఒంటిపోకడితనంతో వ్యవహరించింది ఈ వైఎస్ఆర్సిపి పార్టీ. ఇప్పుడు మళ్లీ సామాజిక బస్సు యాత్రతో మరోసారి బీసీలను మబ్బి పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 2019 ఎన్నికల్లో మోసపోయిన, ఈసారి మాత్రం వైఎస్ఆర్సిపి వెన్ను విరిచి, గద్దె దించాల్సిన సమయం వచ్చిందని చెప్పి తెలుపుకుంటున్నాను.

**చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.ఎం.కొండయ్య మాట్లాడుతూ..** బీసీ ఓట్ల కోసం ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మళ్ళీ ఇంకో కొత్త నాటకానికి తెరలేపింది. ఓబీసీ కుల జన గణన చేస్తామని మళ్లీ బీసీలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుంది. ఓబీసీ కుల జన గణన వెంటనే చేసి జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి. ఇవన్నీ కేవలం టిడిపి మరియు జనసేన సమన్వయ ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పి నేను మనస్పూర్తిగా నమ్ముతున్నాను. కాబట్టి, మన బీసీ సోదరులందరూ మరొక్కసారి ఆలోచించాలి.ఎవరు మనతో నిజంగా ఉన్నారు, ఎవరు మనతో ఉన్నట్టు నటిస్తున్నారు అని. మన టిడిపి మరియు జనసేన ప్రభుత్వం వస్తే బీసీలకు సరైన స్థానం గౌరవం లభిస్తుంది అని చెప్పి మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

**టీడీపీ సీనియర్ నేత, గౌడ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తాతా జయప్రకాశ్ మాట్లాడుతూ..** గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.100 కకోట్లకు పైగా నిధులిచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. జగన్ రెడ్డి కార్పొరేషన్ నిర్వీర్యం చేసి, సాధికారతను నాశనం చేశాడు. రోడ్డెక్కాల్సిన పరిస్థితి కల్పించాడు. లిక్కర్ పాలసీ, లిక్కర్ వ్యాపారం చేస్తూ గౌడ వర్గీయులను దగా చేస్తున్నాడని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు తన్నీరు సింగరకొండ, జైభీం పార్టీ నాయకులు బీసీ నాయకులు ఎన్.వి.రమణారావు, పద్మశాలి సంఘం నాయకులు దివి రాంబాబు, యాదవ సంఘం నాయకులు డా.బి.హనుమాన్, గౌడ సంఘం నాయకులు కర్పూరపు రామారావు, దేవాంగ సంఘం నాయకులు నాసిక వీరభదరయ్య, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు కరేటి నరసింహారావు, రజక సంఘం నాయకులు అంగలకుదురు సత్యన్నారాయణ, సగర సంఘం నాయకులు జలపాలనాటి దుర్గాప్రసాద్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కోడూరి బ్రహ్మన్న, గాండ్ల సంఘం నాయకులు బచ్చుల శ్రీనివాస్, మత్స్యకార సంఘం నాయకులు పంతన్న మురళీధరరావు, వడ్డెర సంఘం నాయకులు వెంకట్రావు సహా పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గుంతలమయమైన ఏపీ రోడ్లు...దారెక్కడ..?

**- నెలవల సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్**



**సూళ్లూరుపేట (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యాచరణలో భాగంగా గుంతల ఆంధ్రప్రదేశ్ దారి ఎక్కడ..? అనే కార్యక్రమాన్ని నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నాయుడుపేట మండలం పెరికల్పాటు కండ్రిగ దగ్గర గుంతలు మయమైన రోడ్డుపై జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ..ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి గా జగన్మోహన్ రెడ్డికి 10 లక్షల కోట్లు అప్పు చేసిన జ్ఞానం ఉంది గాని ఈ రాష్ట్రంలో రోడ్లను మాత్రం బాగు చేసేటువంటి శక్తి లేదా అని అడిగారు. ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఎంతో దీనంగా ఉందని ఈ రోడ్లపై ప్రయాణం చేసే ప్రయాణికులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని గమ్యస్థానాలు చేరుకోనే పరిస్థితి ఉందని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల ఆరు నెలల కాలంలో ఏ రాష్ట్రంలో రోడ్లు ఎంత అధ్వానంగా ఉన్నాయో ఇక్కడ జరుగుతున్నటువంటి యాక్సిడెంట్లు వల్ల ఎంతమంది ప్రాణాలు కోల్పోతున్నారో.. ఈ ముఖ్యమంత్రికి కళ్ళు కనబడడం లేదా అన్నారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, దొరవారిసత్రం మండల టీడీపీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, రాష్ట్ర మహిళా కార్యదర్శి నాయుడుపేట మండలం ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షురాలు తుపాకుల కన్నెమ్మ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల రాజేంద్ర, దొరవారిసత్రం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య( రవి )తిరుపతి పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు చెంబెటి సుజాత గుంట మడుగు సుగుణమ్మ నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు పసల భవాని నాయుడుపేట మండల మహిళా అధ్యక్షురాలు నాశన సంపూర్ణమ్మ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను బాబు, నాయుడుపేట పట్టణ 14వ వార్డు అధ్యక్షులు పట్టణ కార్యదర్శి 49వ వార్డు ఇంచార్జ్ వాకిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిళ్లకుర్రు గ్రామాన్ని

# గుంతలూరుగా మార్చిన వైసీపీ ప్రభుత్వం

**- నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి బండారు సత్యానందరావు**

**కొత్తపేట (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వ నాలుగున్నర యేళ్ల పాలనలో బిళ్లకుర్రు గ్రామాన్ని గుంతలూరుగా మార్చారని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ప్రజలకు వైసీపీ ప్రభుత్వ దుర్మార్గపు పాలనను వివరిస్తూ కార్యక్రమం చేయడం జరిగింది. ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చాకా బిళ్లకుర్రు గ్రామంలో అభివృద్ధి కరువైందని అన్నారు. రోడ్లు అద్వానంగా తయారయ్యాయని గ్రామస్తుల రాకపోకలకు అవస్థలు పడుతున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అధికారంలోకి రాగానే బిళ్లకుర్రు గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వం యొక్క బాధ్యతని అవి కల్పించడంలో ఈవైసీపీ ప్రభుత్వం విఫలమైందని సత్యానందరావు ఆరోపించారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా వున్న ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని, అలాంటి భరోసా కల్పించే మనప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతో వుందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తావున్నా నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాలని అలాగే కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీని గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.



## వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా..

# నేడు ఢిల్లీలో డ్రై డే..

**- నేడు మద్యం అమ్మకాలు నిషేదం - ఎక్సైజ్ శాఖ కమిషనర్ కిషన్‌మోహన్ ఆదేశాలు**

**ఢిల్లీ:** అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా నేడు వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భారత్‌-ఆస్ట్రేలియా మధ్య జరగబోయే తుది మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఈ రోజు దిల్లీలో మద్యం అమ్మకాలను నిషేధిస్తూ డ్రై డే పాటించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ కమిషనర్ కిషన్‌మోహన్ ఆదేశాలు జారీ చేశారు. అయితే, దిల్లీ ప్రభుత్వం మ్యాచ్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకోలేదట. ఈ రోజు రాజధాని నగరంలో ఛట్ పూజ నిర్వహించనున్నారు. సూర్యదేవుణ్ని కొలిచేందుకు ఎంతో భక్తి శ్రద్ధలతో చట్‌పూజ చేస్తారు.

ఉపవాస దీక్షలు చేపట్టి... సూర్యుడికి ప్రత్యేకమైన నైవేద్యం సమర్పిస్తారు. ఈ నేపథ్యంలోనే మద్యం అమ్మకాలను ఒక రోజంతా నిలిపివేస్తున్నట్లు అక్కడి ప్రభుత్వం తెలిపింది. కేవలం ఛట్‌పూజ సందర్భంగా మాత్రమే కాకుండా జాతీయ పర్వదినాలు, పండగల సందర్భంగా దేశ రాజధానిలో మద్యం అమ్మకాలను నిలిపివేస్తున్నారు. దిల్లీలో ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న దాదాపు (81 మద్యం దుకాణాలను మార్చి8



(హోలీ), అక్టోబర్ (గాంధీ జయంతి), అక్టోబర్ 24 (దసరా), నవంబర్ 12 (దీపావళి) పర్వదినాల్లో మూసివేశారు.

## ఆరుగురు ఐఏఎస్ అధికారుల బదిలీ




**ఐసిఎఫ్(చెన్నై):** రాష్ట్రంలో ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రధాన కార్యదర్శి శివదాస్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర నివాసాభివృద్ధి బోర్డు జాయింట్ ఎండి ప్రతాప్ ప్రత్యేక ప్రణాళిక కార్యాచరణ డిప్యూటీ కార్యదర్శిగా, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ ప్రత్యేక కార్యదర్శి జయకాంతన్ మద్యనిషేధ అమలు ఎక్సైజ్ శాఖల కమిషనర్‌గా, ఆ పదవిలో ఉన్న రత్నం గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. వీరితో పాటు మరో ముగ్గురు ఐఏఎస్ అధికారులు ఇతర శాఖలకు బదిలీ అయ్యారు.

## ఆర్బీఐ మాజీ గవర్నర్ కన్నుమూత



**న్యూఢిల్లీ:** ఆర్బీఐ మాజీ గవర్నర్ ఎస్ వెంకటరమణన్ కన్నుమూశారు. ఆయన వయసు 92 ఏళ్ళు.అనారోగ్యం కారణంగా ఆయన శనివారం ఉదయం ప్రాణాలు విడిచినట్లు కుటుంబీకులు వెల్లడించారు. ఆర్బీఐ 18వ గవర్నర్‌గా వెంకటరమణన్ బాధ్యతలు నిర్వర్తించారు. 1990 నుంచి 92 వరకు ఆయన ఆ పోస్టులో ఉన్నారు. కేంద్ర ఆర్థిక శాఖలో ఆయన 1985 నుంచి 1989 వరకు ఆర్థిక కార్యదర్శిగా కూడా చేశారు. ఆయనకు గిరిజా, సుధా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

### ఇండియన్ క్రికెట్ టీమ్‌ని సైతం విడిచిపెట్టడం లేదు..

## బీజేపీపై నిప్పులు చెరిగిన మమతా బెనర్జీ





బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇండియన్ క్రికెట్ టీమ్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థలను కాషాయ రంగులోకి మార్చడానికి ప్రయత్నిస్తోందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం ఆరోపించారు. సెంట్రల్ కోల్‌కతాలోని పోస్టా బజార్‌లో ఒక పూజా కార్యక్రమంలో బెనర్జీ మాట్లాడుతూ.. క్రికెట్ జట్టు ప్రాక్టీస్ జెర్సీలలో మాత్రమే కాకుండా మెట్రో స్టేషన్ల పెయింటింగ్‌లో కూడా బీజేపీ కాషాయ రంగును ప్రవేశపెట్టిందని మండిపడ్డారు. భారత ఆటగాళ్ల ప్రదర్శన చూసి తాము గర్విస్తున్నామని, ప్రపంచ కప్‌లో వాళ్లు ఛాంపియన్‌లుగా నిలుస్తారని నమ్ముతున్నామని అన్నారు. కానీ.. బీజేపీ అక్కడ కూడా కాషాయ రంగుల్ని తీసుకొచ్చిందని మండిపడ్డారు. మన టీమిండియా ఆటగాళ్లు ఇప్పుడు కాషాయ రంగులో ఉన్న జెర్సీల్లో ప్రాక్టీస్ చేస్తున్నారని.. అలాగే మెట్రో స్టేషన్‌లకు కాషాయ రంగు పూశారని.. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని నిప్పులు చెరిగారు.

# ఈ యాపిల్ ధర తెలిస్తే షాకే..!

యాపిల్స్... ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిలో ప్రోటీన్స్ అధికంగా ఉంటాయి. అందుకే రోజుకో యాపిల్ అయినా తినాలని.. వీటిని తినడం వల్ల డాక్టర్ అవసరమే ఉండదని చెబుతుంటారు. ఈ పండ్లు విటమిన్లు, ఫైబర్, ఇతర పోషకాలకు గనులు. పండుగానే కాకుండా వీటిని సలాడ్స్‌లో, డెజర్ట్‌గానూ తినొచ్చు. అయితే, మనం ఇప్పటి వరకూ రెడ్ యాపిల్స్, గ్రీన్ యాపిల్స్‌ను మాత్రమే చూశాం.. తిన్నాం. కానీ బ్లాక్ యాపిల్స్ కూడా ఉంటాయని తెలుసా..? పోనీ ఎప్పుడైనా చూశారా..? లేదు కదా.! ఈ బ్లాక్ యాపిల్.. యాపిల్ జాతుల్లోనే ఈ పండుకు చాలా ప్రత్యేకత ఉంది. బ్లాక్ రంగులో ఉండే యాపిల్స్ చాలా ఖరీదైనవి.. వీటిలో ఎన్నో పోషకాలు ఉంటాయి.





అలాగే ఎన్నో రకాల రోగాలను కూడా నయం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి కేవలం చైనా, టిబెట్‌లోని పర్వత ప్రాంతాల్లో మాత్రమే పండుతాయి. వీటిని 'బ్లాక్ డైమండ్ యాపిల్స్' అని కూడా పిలుస్తారు. పైన నల్లగా ఉన్నా.. లోపల మాత్రం సాధారణ యాపిల్ పండులానే తెల్లగా ఉంటుంది. ఈ పండును చూడగానే తినేయాలనిపించేలా నిగనిగలాడుతూ ఉంటుంది. ఇక దీని ఖరీదు విషయానికి వస్తే ఒక్కో పండు రూ.500 వరకూ ఉంటుంది. ఈ యాపిల్‌కు మరో ప్రత్యేకత కూడా ఉందండోయ్.. సాధారణంగా యాపిల్ చెట్టు రెండు మూడేళ్లలోనే కాపు మొదలు పెడతాయి. అయితే, బ్లాక్ యాపిల్ తొలి పంట చేతికందడానికే కనీసం 8 ఏళ్ల సమయం పడుతుందట. ఇంతటి ప్రత్యేకతలు కలిగిన ఈ బ్లాక్ డైమండ్ యాపిల్స్‌కు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# గవర్నర్‌ను దీటుగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం!

**- అసెంబ్లీ ప్రత్యేక సమావేశం.. 'ఆ' పది బిల్లులకు మళ్లీ ఆమోదం**

**చెన్నై :** సుదీర్ఘకాలం బిల్లుల్ని పెండింగ్‌లో పెడుతూ పరిపాలనకు ఆటంకం కల్పిస్తున్న గవర్నర్‌ను దీటుగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. గవర్నర్ తిప్పి పంపిన పది విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ముసాయిదా చట్ట సవరణ బిల్లుల్ని మళ్లీ అసెంబ్లీలో ఆమోదించి, రెండోమారు గవర్నర్‌కు పంపాలని నిర్ణయించింది. తద్వారా ఆమోదించడం మినహా మరో గత్యంతరం లేని స్థితిలోకి గవర్నర్‌ను నెట్టేందుకు పావులు కదుపుతోంది. రాష్ట్రంలోని పది విశ్వ విద్యాలయాల చట్టాలకు సవరణ చేస్తూ గత ఏడాది రాష్ట్రప్రభుత్వం ముసాయిదా బిల్లుల్ని అసెంబ్లీలో ఆమోదించి, గవర్నర్‌కు పంపించిన విషయం తెలిసిందే. యూనివర్సిటీలపై గవర్నర్ అధికారాలకు కత్తెర వేస్తూ రూపొందించిన ఆ బిల్లులు గురువారం వరకు రాజ్‌భవన్‌లోనే పెండింగ్‌లో ఉన్నాయి. ఆ బిల్లులు ఆమోదం పొందితే వర్సిటీలపై గవర్నర్‌కు అధికారం పోయినట్టే. తద్వారా వర్సిటీల పాలనా వ్యవహారం, నియామకాలు, నిర్ణయాలతో గవర్నర్‌కు ఏమాత్రం సంబంధం లేకుండా పోతుంది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న గవర్నర్ ఆ బిల్లుల్ని పెండింగ్‌లో పెట్టేశారు. అయితే ఇటీవల పంజాబ్, తమిళనాడు గవర్నర్ల తీరును తీవ్రంగా తూర్పారబట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. కీలకమైన ఈ వ్యవహారంపై త్వరలోనే విచారణ చేపడతామని స్పష్టం చేసింది. రాజ్యాంగ పరి రక్షకులుగా ఉన్న గవర్నర్లు బిల్లుల్ని పెండింగ్‌లో వుంచడం ఏమిటని ప్రశ్నిస్తూ... రాజ్యాంగం ప్రకారం బిల్లుల్ని ఒకసారి వెనక్కి పంపడం, లేదా రాష్ట్రపతి సమీక్షకు పంపడం మినహా మరో మార్గం లేదని తేల్చిచెప్పింది. దీనిపై ఈనెల 20వ తేదీన మళ్లీ సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో గవర్నర్.. రాజ్‌భవన్‌లో బుట్టదాఖలై ఉన్న బిల్లుల్ని దుమ్ముదులిపి, వాటిని ప్రభుత్వానికి తిప్పి పంపించారు. దీనిని సీరియస్‌గా పరిగణించిన రాష్ట్రప్రభుత్వం... ఆయా బిల్లుల్ని మళ్లీ అసెంబ్లీలో ఆమోదించి రెండోమారు గవర్నర్‌కు పంపించాలని నిర్ణయించింది. అదే జరిగితే ఆయా బిల్లుల్ని ఆమోదించడం మినహా గవర్నర్‌కు మరో మార్గం లేని పరిస్థితి కల్పించింది. ఇందులో భాగంగా అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరచాలని ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్ణయించారు. సీనియర్ మంత్రులతో మంతనాలు జరిపిన ఆయన.. రాజ్యాంగ నిపుణుల సూచనల మేరకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 10 గంటలకు అసెంబ్లీ సమావేశం జరగనుంది. ముందుగా ఈ బిల్లుల్ని ముఖ్యమంత్రి సభామోదం కోసం ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు అన్ని పార్టీల నేతలు ప్రసంగించనున్నారు. అనంతరం బిల్లుల ఆమోదంపై మూజువాణీ ఓటింగ్ నిర్వహించనున్నారు. సభలో డీఎంకే కూటమికి సంపూర్ణ మెజారిటీ ఉన్నందున ఆయా బిల్లులు ఆమోదం పొందడం లాంఛనమే. ఇదిలా వుండగా అధికార డీఎంకేతో పాటు దాని మిత్రపక్షాలైన కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, డీపీఐ, ఎండీఎంకే, ఐయూఎంఎల్, ఎంఎంకే వంటి పార్టీలు సహజంగానే సమావేశానికి హాజరుకానున్నాయి. అయితే ప్రతిపక్ష అన్నాడీఎంకే, బీజేపీ, పీఎంకేలు ఈ సమావేశాలకు హాజరవుతాయా లేదా అన్నది చర్చనీయాంశమైంది. కానీ ఈ సమావేశాలకు హాజరు కావాలని అన్నాడీఎంకే, బీజేపీ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సమావేశాల్లో పాల్గొనేందుకు మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిస్వామి శుక్రవారం సాయంత్రం సేలం నుంచి ప్రత్యేకంగా చెన్నై వచ్చారు. శనివారం ఉదయం 9 గంటలకు అసెంబ్లీలోని ప్రతిపక్షనేత హాలులో ఆయన తమ పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. అనంతరం సమావేశాలకు హాజరవుతారని అన్నాడీఎంకే వర్గాలు తెలిపాయి. బిల్లుల ఆమోదం తరువాత లాంఛనాలు పూర్తి చేసి, శనివారం సాయంత్రమే గవర్నర్‌కు పంపించినట్లు అసెంబ్లీ అధికారులు తెలిపారు.



# దక్షిణ గాజా నుంచి పారిపోండి.. ఇజ్రాయెల్ తాజా హెచ్చరిక



హమాస్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ హెచ్చరిక చేసింది. దక్షిణ గాజాలో నివసిస్తున్న ప్రజలను వెంటనే మీ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఆదేశించింది. అక్కడి నుంచి వీలైనంత త్వరగా పశ్చిమ గాజాకు వెళ్లాలని సూచించింది. దక్షిణ గాజాపైనా ముమ్మర దాడులకు సిద్ధమైన ఐడీఎఫ్.. పౌరులు తరలిపోవాలని ఆదేశాలిచ్చింది. ఇప్పటికే దక్షిణ గాజాలోని కొన్ని ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడి చేసింది. "ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించాం. ఇది అంత సులభం కాదని మాకు తెలుసు. అయితే, ఎదురుకాల్పుల్లో పౌరులు చిక్కుకోకూడదని మేం భావిస్తున్నాం" అని ఓ ఇజ్రాయెల్ అధికారి వెల్లడించారు. దక్షిణ గాజా నగరమైన ఖాన్ యూనిస్‌లో 4లక్షల వరకు జనాభా ఉంటారు. దీనికి తోడు.. ఇటీవల ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ విరుచుకుపడటం వల్ల అనేక మంది దక్షిణ ప్రాంతానికి వలస వచ్చారు. ఇప్పుడు వీరందరినీ పశ్చిమ ప్రాంతానికి తరలి వెళ్లాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు చేసింది. అక్కడైతే మానవతా సాయం పొందేందుకు సులువుగా ఉంటుందని పేర్కొంది. దీంతో మళ్లీ వలసబాట పట్టక తప్పేలా లేదని పాలస్తీనీయులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

### పెద్ద ఎత్తున ఆయుధాలను గుర్తించింది

శనివారం తెల్లవారుజామున ఖాన్ యూనిస్ నగరంలోని ఓ ప్రాంతంపై ఇజ్రాయెల్ బాంబు దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 26 మంది మరణించినట్లు పాలస్తీనా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందులో అత్యధికులు చిన్నారులేనని పేర్కొన్నాయి. మరోవైపు, ఉత్తర గాజాలో అణువణువు తనిఖీలు చేస్తున్న ఐడీఎఫ్ దళాలు.. హమాస్ స్థావరాలను బట్టబయలు చేస్తున్నాయి. తాజాగా ఓ కిండర్‌గార్డెన్, ఎలిమెంటరీ స్కూల్‌లో ఇజ్రాయెల్ బలగాలు పెద్ద ఎత్తున ఆయుధాలను గుర్తించాయి. మోర్టార్ షెల్స్, రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్లు, ఇతర మారణాయుధాలను హమాస్ ఈ స్కూళ్లలో భద్రపర్చినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. అందుకు సంబంధించిన వీడియోలను విడుదల చేసింది. ఇజ్రాయెల్ దాడులు వల్ల గాజా పట్టీలో ఇంధన కొరత ఏర్పాడింది. దీంతో కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం



పడింది. బయటి ప్రపంచంతో గాజాకు సంబంధాలు తెగిపోయాయి. ఇంధన కొరత వల్ల ఇంటర్నెట్, ఫోన్ నెట్‌వర్క్‌లను మూసివేసినట్లు ప్రధాన పాలస్తీనా టెలికాం ప్రొవైడర్ తెలిపింది. కమ్యూనికేషన్ వ్యవస్థను పునరుద్ధరించాలంటే ఇంధనం అవసరమని.. అందుకు అంతర్జాతీయ సంస్థలు ఇజ్రాయెల్‌ను ఒప్పించాలని కోరింది. ఈ యుద్ధం వల్ల గాజాలో ఆహారం దొరక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 11 వేల మందికి పైగా తమ ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. మరోవైపు హమాస్ దాడుల్లో 12 వందల మంది తమ పౌరులు మరణించారని ఇజ్రాయెల్ ప్రకటించింది.

## గాయపడిన పిల్లలతో అబుధాబి చేరిన తొలి విమానం





యూఏఈ: యూఏఈ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు గాజా నుంచి తొలి బ్యాచ్ పాలస్తీనా 15 మంది చిన్నారులను శనివారం ఉదయం అబుధాబి చేరుకున్నారు. ఎమర్జెన్సీ టీమ్లు, అంబులెన్సు ద్వారా చిన్నారులను అబుదాబి అంతర్జాతీయ విమానాశ్రయం టార్మాక్ నుంచి ఆస్పత్రులకు తరలించారు. ఇందులో భాగంగా 1,000 మంది పాలస్తీనా పిల్లలు యూఏఈ చేరుకున్నారు. తొలి బ్యాచ్ కింద 15 మంది పిల్లలతో కూడిన మొదటి సమూహాన్ని అందుకుంటుంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజా తీవ్రంగా నష్టపోయింది. వేల సంఖ్యలో భవనాలు నేలమట్టం అయ్యాయి. మానవతా ప్రయత్నాలలో భాగంగా యూఏఈ చిన్నారులకు వైద్య చికత్సలను అందించేందుకు ముందుకొచ్చింది.

## అమెరికాలో కాల్పులు.. ఇద్దరు మృతి



అమెరికాలోని న్యూహాంప్‌షైర్ రాష్ట్రంలో కాల్పుల కలకలం రేగింది. కాంకర్డ్ నగరంలోని సైకియాట్రిక్ ఫెసిలిటీ 'న్యూహాంప్‌షైర్ హాస్పిటల్' వద్ద గుర్తుతెలియని ఓ వ్యక్తి కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. హాస్పిటల్ వద్ద ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ దాడికి పాల్పడ్డ దుండగుడిని హతమార్చామని వివరించారు. కాల్పుల సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకొని హాస్పిటల్ లాబీలో దాక్కున్న షూటర్‌ని కాల్చి చంపారని పోలీసుల అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితి సాధారణంగా ఉందని, ఎలాంటి ఆందోళనలేదని పోలీసులు వివరించారు. కాగా పోలీసుల చేతుల్లో హతమైన వ్యక్తి ఎవరనేది ఇప్పటివరకు గుర్తించలేదని, అతడికి సంబంధించిన వివరాల కోసం ఆరా తీస్తున్నట్టు వివరించారు. కాగా న్యూ హాంప్‌షైర్ హాస్పిటల్ మానసిక వైద్యశాల అని తెలిపారు. ఈ హాస్పిటల్‌కు వచ్చేవారు మెటల్ డిటెక్టర్ల గుండా వెళ్లాల్సి ఉంటుందని, ఒక పోలీసు అధికారి విధిలో ఉంటారని తెలిపారు.

## పాకిస్తాన్‌లో రోడ్డు ప్రమాదం

### - ఐదుగురి మృతి

పాకిస్థాన్‌లోని వాయువ్య ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు, ఒక మహిళ సహా ఐదుగురు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. లక్కీ మార్వాట్ జిల్లాలో ఈ ప్రమాదం సంభవించింది, ప్రధాన రహదారిపై పికప్ మోటార్‌బైక్‌ను ఢీకొట్టింది, జిల్లా పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా, వారి మృతదేహాలను గుర్తించిన అనంతరం బంధువులకు అప్పగించారు. జిల్లాలో పౌల్ట్రీ రవాణా చేస్తున్న పికప్ డ్రైవర్‌కు ప్రమాదంలో గాయాలు కాగా, సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## దుబాయ్‌లో బస్సు సర్వీసులు నిలిపివేత



దుబాయ్‌లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా, దుబాయ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ శుక్రవారం కొన్ని ఇంటర్‌సిటీ బస్సు సర్వీసుల నిర్వహణను నిలిపివేసింది. శుక్రవారం కురిసిన వర్షానికి దేశంలోని కొన్ని ప్రాంతాలలో రాకపోకలు నిలిచిపోయాయి. వర్షపు నీరు అనేక రహదారులపై నిండిపోయింది. దుబాయ్‌లో ధమని షేక్ జాయెద్ రోడ్డు కూడా ప్రభావితమైంది. షార్జాకు వెళ్లే వారు కూడా షేక్ మహ్మద్ బిన్ జాయెద్ రోడ్లో వరదలు ముంచెత్తడంతో అప్రమత్తమయ్యారు.

## యుద్ధనికి విరామం అవసరం

### - బహ్రాయిన్ క్రౌన్ ప్రిన్స్ -



ఇజ్రాయెల్ తదుపరి ప్రతీకార చర్యలను బహ్రెయిన్ క్రౌన్ ప్రిన్స్ సల్మాన్ బిన్ హమద్ అల్ ఖలీఫా శుక్రవారం ఖండించారు. తన వెబ్‌సైట్‌లో విడుదల చేసిన ప్రకటన ప్రకారం, బందీలను విడుదల చేయడం 'శత్రుత్వానికి విరామం ఇవ్వడానికి ముందస్తు అవసరం' అని ఆయన నొక్కి చెప్పారు. మనామా డైలాగ్ యొక్క 19వ ఎడిషన్‌లో తన ప్రసంగంలో, సల్మాన్ బిన్ హమద్ అల్ ఖలీఫా 'హింస చక్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి' అవసరమైన షరతులను నిర్దేశించారు, ఇది అమాయకులు, పోరాట యోధుల విడుదల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. గాజా ప్రజలకు మానవతా సహాయం అందేలా అంతర్జాతీయ చట్టాలను పూర్తిగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాలస్తీనియన్ల హక్కులను పొందుపరిచే రెండు-రాష్ట్రాల పరిష్కారం ద్వారా మాత్రమే శాశ్వత శాంతి సురక్షితమని ఆయన కోరారు.

## బంగ్లాదేశ్‌లో మిధిలీ తుపాను ధాటికి 8మంది మృతి





దక్షిణాసియా దేశాన్ని భారీ వర్షాలు, బలమైన గాలులతో అతలాకుతలం చేసిన మిధిలీ తుఫాను ప్రభావంతో బంగ్లాదేశ్‌లో ఏనిమిది మంది మరణించారు. తుఫాను శుక్రవారం మధ్యాహ్నం తీరప్రాంత బంగ్లాదేశ్ జిల్లాల్లో విధ్వంసం సృష్టించింది. మరణించిన వారిలో, శుక్రవారం తెల్లవారుజామున రాజధాని ఢాకాకు ఆగ్నేయంగా 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాక్స్ బజార్ జిల్లాలో భారీ వర్షాల మధ్య వారి మట్టి ఇంటి గోడ కూలిపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించినట్లు స్థానిక అధికారిక వర్గాలు తెలిపాయి.

భారీ వర్షం కారణంగా బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్‌లో మట్టి గోడ కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల్లో ఫకీర్ మహ్మద్ భార్య అన్వారా బేగం (50), అతని కుమారుడు షాహిదుల్ మోస్తఫా (20), కుమార్తె నిలుఫా యాస్మిన్ (15), సాదియా బేగం (11) ఉన్నారు. అలాగే, చిట్టగాంగ్‌లోని శాండ్‌విప్‌లో తుఫాను సమయంలో చెట్టు కొమ్మ విరిగిపడి అబ్దుల్ వహాబ్ అనే వ్యక్తి మరణించాడు. అదే జిల్లాలోని మిర్రాయ్‌లో చెట్టు కొమ్మ తగిలి చిద్రతుల్ ముంతహా అనే చిన్నారి మృతి చెందింది. తంగైల్ జిల్లా బసైల్ ఉపజిల్లాలో చెట్టు కొమ్మ విరిగిపడి రజాక్ మియా (40) అనే వ్యక్తి మృతి చెందాడు. దక్షిణ జిల్లా షరియత్‌పూర్‌లో కూడా ఒక మరణం నమోదైంది.

ఆగ్నేయ ఛటోగ్రామ్, సెంట్రల్ టాంగైల్ జిల్లాల నుండి చెట్ల సంబంధిత సంఘటనల కారణంగా మరో మూడు మరణాలు నమోదయ్యాయి. తుఫాను కారణంగా కోస్తా జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి, అక్కడ వేలాది మంది ప్రజలను తుఫాను షెల్టర్లకు తరలించారు. శుక్రవారం బంగ్లాదేశ్‌లోని తీరప్రాంతాల్లో భీకర గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తుఫాను ఊహించిన దాని కంటే వేగంగా ల్యాండ్‌ఫాల్ చేయడంతో, మత్స్యకారులు సురక్షిత ఆశ్రయాలకు తిరిగి రావడానికి తగినంత సమయాన్ని అనుమతించకపోవడంతో, దేశంలోని నైరుతిలో ప్రపంచంలోని అతిపెద్ద మడ అడవులలో ఒకటైన సుందర్‌బన్స్‌లో 300 మంది మత్స్యకారులు ఆశ్రయం పొందవలసి వచ్చింది. "300 మంది మత్స్యకారులను తీసుకువెళుతున్న మొత్తం 25 ట్రాలర్లు ఇంటికి తిరిగి రాలేదు" అని బార్గునా జిల్లా ఫిషింగ్ ట్రాలర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోలం మోస్టోఫా చౌదరి శనివారం స్థానిక ఆంగ్ల వార్తాపత్రికలో పేర్కొన్నారు.

# 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది'

## పేరుతో టీడీపీ-జనసేన సంయుక్త నిరసన..

- ఈ నెల 18, 19న రోడ్ల దుస్థితిని ఫొటోలు, వీడియోలు తీయండి.
- తీసిన ఫొటోలను #GunthalaRajyamAP, #WhyAPHatesJagan హ్యాష్ ట్యాగ్ తో మీ సోషల్ మీడియాలో పోస్టు చేయండి..
- సైకో సర్కారు మొద్దునిద్ర వదిలించాలి..

